6-9Pg1exHMNWJQE.qxd:6-9Pg1exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 219 పేజీలు: 12 వెల: 6.50


**భారత్‌లో ఉండి వ్యాఖ్యలు వద్దు: బంగ్లా సారథి**

**క్రేజీవాల్ బెయిల్ పిటీషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు**

5లో

# దెబ్బతిన్న రోడ్లు, వంతెనలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

## 5వ రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు

## బుడమేరుకు గండ్ల పనులపై అధికారులతో చర్చలు

## నష్టపోయిన వ్యాపారులకు రూ.25లక్షల రుణం: సీఎం



గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు వంతెనలు, ఇతరత్రాలను యుద్దప్రతిపాదికన మరమ్మత్తులు జరిపిస్తామని, బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. వరదలకు ముంపుకు గురయ్యే ప్రాంతాలకు భారీగా నిధులు కేటాయించి, భవిష్యత్తులో ఇటువంటి పరిస్దితులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం వరుసగా అయిదువ రోజు సీఎం చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఎనికేపాడు మీదుగా పొలాల్లోకి వెళ్లి బుడమేరు ముంపు ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. కీసరపల్లి ప్రాంతాల్లో వంతెన మీద నుంచి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఫంటు మీద ఏలూరు కాలువ దాటి బుడమేరు ముంపును పరిశీలించిన సీఎం, బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారులతో చర్చించిన సీఎం. దెబ్బతిన్న పంటల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్న సీఎం. అక్కడి నుండి మరో ప్రాంతానికి పరిశీలనకు వెళ్లిన సీఎం. వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలావరకు వాహనాలు దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ ఉంది. మరికొన్ని వాహనాలకు ఇన్సూరెన్స్ లేదు. వీటిని విశ్లేషించి రెండు కేటగిరీలుగా విభజించాం. ఇందులో మొదటిది పది రోజుల్లో ఇన్సూరెన్స్ ఇప్పించడం. దీన్నో ప్రధాన బాధ్యతగా పెట్టుకున్నాం. రెండోది ఎవరైతే వ్యాపారాలు చేస్తున్నారో బ్యాంకు రుణాలు తెచ్చుకున్నవారు గానీ, వారు సొంతంగా డబ్బులు పెట్టుకున్న వారుగానీ చాలావరకు నష్టపోయారు. పల్లపు ప్రాంతాల్లో ఉన్న షాపులు బాగా పోయాయి. వాటిలో ఉన్న ప్రోడక్ట్‌లను పూర్తిగా నష్టపోయే పరిస్థితికి వచ్చారు. వారం దరికీ ఆసరా కల్పించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రుణాల తిరిగి చెల్లింపులో వడ్డి రాయితో ప్రిన్సిపల్ అమౌంట్‌లో కొంత తగ్గింపు, ఇన్‌స్టాల్‌మెంట్స్ పెంపు తదితరాలపై ఆలోచిస్తున్నాం. ఓ వ్యక్తి రూ.25 లక్షలు పెట్టి వ్యాపారం పెడితే రూ.25 లక్షల సరుకు పోయుంటే రూ.25 లక్షలకు వడ్డీ కడుతూ మళ్లీ వ్యాపారం చేయడానికి పెట్టుబడి పెట్టాలి. ఇది చాలా భారమవుతుంది. అలాంటి వారికి ఎలా సహాయం చేయాలనే దానిపై సూచిస్తున్నాం. ఇళ్లల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక స్టవ్వో, ఏసీనో, ఫ్రిజ్ ఇలా వివిధ వస్తువులు పోయాయి. బట్టలు, ఫర్నిచర్ వంటివీ పాడయ్యాయి. ఇలాంటి దానికి ఏం చేయాలో ఆలోచిస్తున్నాం. మొదటగా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించాం. రుణాల రీషెడ్యూల్ లేదా రుణ భారం >>2

# దాతలకు ధన్యవాదాలు: సీఎం

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** వరద భాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులతో కూడిన కిట్‌తో పాటు రాయితీపై కూరగాయలను అందిస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మరో పర్యాయం ఈ విషయం వెల్లడించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడాను. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ఆహ్వానించాను, ఈ విషయంలో కేంద్రం నుండి సానుకూల స్పందన రావడంతో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. పడవలన్నీ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే. కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రైవేటు పడవలేవైనా ఉంటే, మేమే డబ్బిస్తాం. ఎవరి నుండి పైసా తీసుకోవద్దు, ఎక్కడైనా డబ్బు తీసుకుంటే కేసు పెట్టి, అరెస్ట్ చేయిస్తాం. పెద్ద ఎత్తునట్రాక్టర్లను అందుబాటులో ఉంచాం. బయటకొచ్చి నిత్యావసరాల కొనుగోలుకు వీటిని వాడుకోవచ్చు. సినిమా నటులు, పారిశ్రామికవేత్తలు ఆర్థికసాయం చేస్తున్నారు. ఉద్యోగులు కూడ ముందుకొచ్చారు. వారికి అభినందనలు, సిఎస్ సహా 32 మంది ఐఎఎస్‌లు, ఉద్యోగులు బురదలో దిగి పనిచేస్తున్నారు. అదీ మానిబద్దత. విజయవాడలోని 172 సచివాలయాలకు సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమించామన్నారు. ఇప్పటి దాకా 9.09 లక్షల ఆహార ప్యాకెట్లు పంచాం. బుధవారం 6 లక్షల ఆహార ప్యాకెట్లు, 8.50 లక్షల నీళ్ళ బాటిళ్ళు, 3 లక్షల లీటర్ల పాలు, 5 లక్షల బిస్కట్ ప్యాకెట్లను అందించాం. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. 182 ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటిని అందిస్తున్నాం. స్నానాలకు కుళాయిల ద్వారా నీరిస్తున్నాం. వరద నీరు బయటకు పోయిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్దరిస్తున్నాం. 62 వైద్యశిబిరాలను ఏర్పాటు చేశాం. గర్భిణుల ఫోన్‌నెంబర్లు, లోకేషన్ >>2

## టిడిపి కార్యాలయంపై దాడి కేసు..

# వైఎస్సార్సీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్



లేళ్ల అప్పిరెడ్డి



నందిగం సురేష్

## మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు రెండు వారాల రిమాండ్

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యుడు లేళ్ళ అప్పిరెడ్డిని మంగళగిరి పోలీసులు అరెస్ట్ చేసారు. ఇదేకేసులో ఇప్పటికే మాజీ ఎంపీ నందిగం సురేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు దేవినేని అవినాష్, తలశిల రఘురామ్ తదితరుల కోసం గుంటూరు, పల్నాడు జిల్లాలతో కలిపి 12 బృందాలను ఏర్పాటు చేసారు. వీరందరికి నిన్న హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది, అంతేకాకుండా నిందితులు సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు వెళ్ళేంత వరకు అరెస్ట్ చేయవద్దంటూ వారి న్యాయవాదులు చేసిన అభ్యర్దనను హైకోర్టు తోసిపుచ్చింది. ఇక ఇప్పటికే అరెస్టయిన మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు గురువారం మంగళగిరి కోర్టులో హాజర పర్చారు. దీం తో సురేష్‌కు రెండు వారాల రిమాండ్ విదిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసారు. ఆయనను గుంటూరు జైలుకు తరలించే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఈ కేసులో నందిగం సురేష్ న్యాయవాది న్యాయస్దానంలో బెయిల్ పిటిషన్‌కు దాఖలు చేసారు. ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న పలువురు వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు పరారీలో ఉన్నారు.

**అజ్ఞాతంలో మాజీ మంత్రి జోగి రమేష్,దేవినేని అవినాష్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్, వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు దేవినేని అవినాష్, >>2

## తీవ్రంగా నష్టపోయాం..

# పెద్దమనస్సుతో ఆదుకోండి

## కేంద్రమంత్రి చౌహాన్‌కు మంత్రి నారా లోకేష్ విన్నపం



గురువారం కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ వరద నష్టం వివరాలు తెలియజేస్తున్న మంత్రి లోకేష్

**మంగళగిరి,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త :** చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కృష్ణానదికి వరద రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణానది వరద నష్టం వివరాలను మంత్రి లోకేష్ కేంద్రమంత్రికి నివేదిస్తూ తీవ్రంగా నష్టపోయిన తమ ప్రజలు తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు పెద్దమనస్సుతో సాయం అందించాలని కోరారు. వరద సమయంలో ముఖ్యమంత్రి అప్రమత్తతతో వ్యవహరించి ప్రాణనష్టాన్ని నివారించగలిగారని తెలిపారు. వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి లోకేష్ గురువారం మధ్యాహ్నం స్వాగతం పలికారు.

తర్వాత ఏరియల్ సర్వేద్వారా >>2



ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

# ఆదిమూలంపై లైంగిక వేధింపుల ఆరోపణలు

## సస్పెండ్ చేసిన టిడిపి

### కుట్రలో భాగమంటున్న ఎమ్మెల్యే

**సత్యవేడు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పలుమార్లు లైంగికంగా వేధించి తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడంటూ ఓ మహిళ విడుదల చేసిన సంచలన వీడియో ఆయనపార్టీ నుండి సస్పెండ్‌కు దారి >>2

# ముమ్మరంగా సహాయక చర్యలు

## పైప్‌లైన్ నీటిని తాగొద్దు, సింగ్‌నగర్ నుండి ఉచిత బస్సులు: మునిసిపల్ కమిషనర్



విజయవాడలో రోడ్డుపై నుంచి మురికి, చెత్త తొలగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ప్రజలను భయబ్రాంతులకు గురిచేసూమళ్ళీ వర్షం మొదలైంది. బుధవారం అర్ధరాత్రి దాటిన నుంచి గురువారం ఉదయం వరకు వర్షం కురుస్తునే ఉంది. దీంతో సహాయక చర్యలకు ఇబ్బందులు కలిగినా తరువాత జల్లుగా మారడంతో ఆ పనులు కొనసాగాయి. అయితే నగరంలో పలు ప్రాంతాలు ఇప్పుడిప్పుడే వరద పరిస్దితులనుంచి బయటపడుతున్నాయి. ఈ దశలో వాన మళ్ళీ కురుస్తుండటంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. మధ్యాహ్నం నుంచి వర్షం పోయి ఎండ పొడ రావడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే బుడమేరు వరద ముంపుతో విజయవాడ లోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. బుడమేరు వరద ముంపు మెల్లగా తొలగిపోతుండటంతో ఇప్పటికప్పుడే సహాయక చర్యలు ఊపందుకున్నాయి. జక్కంపూడి వైఎస్సార్ కాలనీ, అంబాపురం, సింగ్‌నగర్‌లో ఇంకా వరద నీరు నిల్చి ఉంది. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. అయితే వర్షం కురుస్తున్నప్పటికీ వరద భాధితులకు సహాయ కార్యక్రమాల్లో ఎటువంటి ఆటంకాలు ఉండకూడదని, వారికి అవసరమైన ఆహారం, తాగునీరు పంపిణీ చేయాలని సిఎం చంద్రబాబు అధికారులన ఆదేశించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ. ఏపీలోని పలు జిల్లాలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. ముఖ్యంగా ఏపీ లోని విజయవాడ, తెలంగాణలోని ఖమ్మం భారీ వర్షాలు, వరదలతో అత్యంత భయంకరమైనపరిస్థితులను రెండు రాష్ట్రాలు చవి చూసాయి. ఖమ్మం ప్రాంతం నుంచే పాలేరు, మున్నేరు మీదుగా వరద నీరు భారీగా విజయవాడ ప్రకాశం బ్యారేజీకి చేరిందివరద ప్రాంతాల్లో ఎటు చూసిన చెత్తమయంగా మారింది. కాలనీలో టన్నుల కొద్దీ పేరుకుపోయిన చెత్త వాటర్ బాటిల్స్ కవర్లో ప్లాస్టిక్ బ్యాగులు, చెట్ల కొమ్మలు కాలువలో ఇరుక్కుపోయాఇ. దీంతో వరద నీరు ఎటు వెళ్ళలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల ఆయా కాలనీలో రెండు అడుగుల మేర ఇప్పటికీ వరద నీరు చేరి ఉండటానికి ప్రధానకారణం ఇదే అని చెప్తున్నారు కాలనీవాసులు. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పదివేల మందికి పైగా కూడ మున్సిపల్ కార్మికులతో కాలువల్లో పూడిక తీత, చెత్తచెదారాలను తొలగించే ప్రక్రియ ప్రారంభించినప్పటికీ అది పూర్తిస్థాయిలో సాగితే కానీ ఈ వరద నీరుపోదని చెప్తున్నారు. నగరంలోని పలు కాలనీలు వరద ముంపు నుండి బయటకు వస్తున్నాయి. అగ్నిమాపక, పారిశుధ్య సిబ్బంది పలు చోట్ల బురదను తొలగిస్తున్నారు. వివిధప్రాంతాల నుండి >>2



దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లకు

# వారంలో మరమ్మతులు పూర్తి

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లుకు మరమ్మత్తులు చేస్తున్నారు. నిపుణుల పర్యవేక్షణలో పనులు సాగుతున్నాయి. బ్యారేజీ 67,68,69గేట్లువద్ద పడవఢీకొని కౌంటర్ వెయిట్ దెబ్బతింది. ఇంజినీరింగ్ నిపుణుడు, ఎపి జలవనరుల >>2

# సిఎం చంద్రబాబుకు తృటిలో తప్పిన ప్రమాదం

**విజయవాడ, సెప్టెంబరు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ఆయనకు తృటిలో పెనుప్రమాదం తప్పింది, వరదను పరిశీలించేందుకు రైలు వంతెన పైకి సీఎం చంద్రబాబు వెళ్ళారు. బ్రిడ్జిపై నడిచి బుడ >>2

## రఘునాధపాలెంలో భారీ ఎన్‌కౌంటర్

# ఆరుగురు మావోయిస్టుల మృతి

## ఇద్దరు కానిస్టేబుల్స్‌కు తీవ్ర గాయాలు

## ఎన్‌కౌంటర్‌కు మంత్రులే బాధ్యత వహించాలి : ఆజాద్



మావోయిస్టులనుంచి స్వాధీనం చేసుకున్న మందుగుండు సామాగ్రి

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఏజన్సీలో సుదీర్ఘకాలం తర్వాత మావోయిస్టులు మళ్లీ తమ ఉనికిని చాటుకునేందుకు చేసిన ప్రయత్నం వికటించింది. మావోయిస్టుల సంచారంపై పక్కా సమాచారం అందుకున్న పోలీస్‌శాఖ భారీ ఎన్‌కౌంటర్‌కు తెరలేపింది. గురువారం తెల్లవారుజామున పినపాక ఏజెన్సీ లోని రఘునాధపాలెం గ్రామసమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోలు మరణించారు. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మావోల కోసం కూబింగ్ నిర్వహిస్తూ పినపాక, గుండాల అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న గ్రేహ్యాండ్స్ బలగాలకు మావోయిస్టు కమిటీ సభ్యులు తారసపడ్డారు. పోలీసులను గుర్తించిన మావోలు కాల్పులు ప్రారంభించడంతో పోలీసులు ఎదురు కాల్పులు నిర్వహించారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన కమిటీ సభ్యులు, దళనాయకులు ఆరుగురు మృతిచెందగా ఇరువురు గ్రేహ్యా ఒడ్స్ కానిస్టేబుల్స్ తీవ్రంగా గాయపడ్డారు. కాల్పులు ఆగిన >>2

6-9pg2exHMNWJQE.qxd:6-9pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1





ఏరియల్ సర్వేలో కేంద్రమంత్రి చౌహాన్ వరదల వలన జరిగిన నష్టాన్ని వివరిస్తున్న మంత్రి నారా లోకేష్

# యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు

>> తగ్గించడం ఇలా ఏం చేయగలుగుతామో సీరియస్‌గా ఎక్సరసైజ్ చేస్తున్నాం. రేపట్నుంచి చర్చల్లో చాంబర్ ఆఫ్ కామర్స్ వంటి అసోసియేషన్లను కూడాభాగస్వాములను చేస్తాం. ఆహారం రోజులో మూడుసార్లుఇస్తున్నాం. ఈ రోజు రేటింగ్ కూడా బాగా వచ్చింది. గరిష్టంగా 82 శాతం , కనిష్టంగా 72 శాతం వచ్చింది. మొత్తంమీద అధికారులందరూ ప్రతికూల ప్రాంతాల్లో స్ట్రగుల్ అవుతున్నారు. నీరు బాగా ఉండే ప్రాంతంలో అక్కడి స్టాఫ్ కూడా నిర్వీర్యం అయిపోయింది. సచివాలయాలు కూడా పనిచేయలేని పరిస్థితులున్నాయి. ఇలాంటి పరిస్థితులున్నప్పటికీ పెద్ద ఎత్తున అందరూ బాగా పనిచేస్తున్నారు. వారిని అభినందిసు న్నాను. ప్రజలను కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా వారి నుంచి కూడా సరైన విధంగా ఫీడ్ బ్యాక్ వస్తోంది. అన్ని సచివాలయాల్లో వచ్చే సమాచారాన్ని తీసుకుని ముందుకెళ్తున్నాం. నిత్యావసర సరుకులు ఇస్తే మేము వంట చేసుకుంటామనే ఫీడ్ బ్యాక్ కొందరి దగ్గరి నుంచి వస్తోంది. దీన్ని కూడా పరిశీలిస్తాం. ఎక్కడైతే నీళ్లు లేవో రేపు ఒక ప్యాకేజీ ఇస్తున్నాం. 25 కిలోల బియ్యం, కేజీ పప్పు, లీటర్ పామాయిల్, బంగాళా దుంపలు రెండు కిలోలు, చక్కెర కిలో ప్రతి ఒక్క ఇంటికీ ఇస్తాం. బీపీఎల్, ఏపీఎల్ అనే తేడా లేకుండా అందరికీ ఇస్తాం. భోజనం పాలు నీరు ఇస్తాం. రేపు సాయంత్రం నాటి పరిస్థితులును బట్టి ఆహా రం సరఫరా పరిమాణంలో మార్పులు చేస్తాం. ఈరోజు ఫైర్ ఇంజిన్లు బాగా పని చేస్తున్నాయి. ఒక్కో ఇంజిన్ రోజుకు 250 ఇళ్లు క్లీన్ చేయగలుగుతాయి, రోజుకు మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా చూస్తాం. రేపు సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తాం. పెద్దఎత్తున చెత్తాచెదారం తొలగింపునకు వాహనాలు పెట్టాం. బుడమేరకు మూడు గండ్లు పడితే వాటిలో రెండు ఇప్పటికే పూడ్చాం. ఉదయం నుంచి మంత్రులు నారాలోకేశ్ రామానాయుడు అక్కడే ఉన్నారు. మిగిలిన గండిని ఈ రోజు రాత్రికిగానీ రేపు ఉదయానికి గానీ పూడ్చే పని పూర్తిచేస్తాం. ప్రజల నుంచి కూడా మాకు చాలా మద్దతు వస్తోంది. ఇది శుభ పరిణామం, సీఎం రిలీఫ్ కు విరాళాలు ఇవ్వమని మేము విజ్ఞప్తి చేశాం. ఉన్న పళంగా 2969 మంది స్పందించి విరాళాలు ఇచ్చారు. రోజులో 99 లక్షలు 25 వేలు 212 రూపాయలు విరాళంగా అందింది. వీరిలో వెయ్యిలోపు విరాళాలు అందించినవారు 1528 మంది కాగా వీరు రూ.328161 ఇచ్చారు. 1001-10000 వరకు 1169 మంది విరాళాలు అందించారు. వీరిద్వారా రూ. 28,09,822 అందింది. ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు మానవతా దృక్పథంతో స్పందించి నందుకు మీకు కృతజ్ఞతలు ఇదే స్ఫూర్తి అందరికీ రావాల్సి న అవసరముంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనిచూస్తే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి వచ్చారు.

# వారంలో మరమ్మతులు పూర్తి

>> సలహాదారు కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్థ సిబ్బంది పనులు చేపట్టింది. ఇటీవల ప్రకాశం బ్యారేజీకి చేరిన వరద ఉధృతికి నాలుగు పడవలు వచ్చి అడ్డుతగిలాయి. దానిలో ఒకటి కౌంటర్ వెయిట్‌ను ఢీకొనడంతో విరిగిపోయింది. 67,68,69 గేట్లుకు రెండు బోట్లు అడ్డుగా ఉండటంతో ఆ గేట్లు నుంచి దిగువకు నీటి ప్రవాహం సక్రమంగా లేదు. బ్యారేజీలో ఇరుక్కున్న పడవలను బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్థ సిబ్బంది తొలిగిస్తోంది. తొలుత 67,69 గేట్లు మూసి ఆ తరువాత పడవలను తొలిగించనున్నారు. వారం రోజుల్లో బ్యారేజీ గేట్ల ఏర్పాటు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బ్యారేజీకి ఏర్పడిన చిన్న.చిన్న అడ్డంకులను విజయవంతంగా పూర్తి చేస్తామని ఏపీ జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు స్పష్టం చేసారు. పడవలు చేరడం వలన ఆనకట్ట కౌంటర్ వెయిట్ దెబ్బతిందని, ప్రణాళికయుతంగా దానికి మరమ్మత్తులు చేస్తామని ,బ్యారేజీ ఎటువంటి ప్రమాదం లేదని ఇప్పటికే ఆయన తెలిపారు.

# లైంగిక వేధింపులు ఆరోపణలు

>> తీసింది. ఏకంగా టిడిపి మహిళ ఆరోప ణలతో చేసిన వీడియో అధినేత ,ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపడంతో ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన అధిష్టానం కొన్నిగంట ల్లోనే చర్యలకు ఉపక్రమించింది. పార్టీ నుండి ప్రస్తుతానికి సస్పెండ్ చేశారు. పార్టీని నమ్ముకుని కొన్నేళ్ళుగా క్రియాశీలకంగా ఉంటున్న ,మహిళా అధ్యక్షురాలైన తనను ఎమ్మెల్యే హోదాలో ఆదిమూలం తనను వేధించాడని, తన కోరిక తీర్చాలంటూ బెదిరించాడంటూ లేఖలో తెలి పింది. ఎమ్మెల్యే తనకు ఫోన్ చేసిన వాట్సప్ స్క్రీన్‌షాట్లను కూడా ఆమె బయటపెట్టింది. ఆయనగతంలో వైసిపిలో ఉన్నప్పుడు తనకు వ్యతిరేకంగా పనిచేశానని కక్ష గట్టి ఇప్పుడు ఆయన టీడిపిలోకి వచ్చాక తనపై అసభ్యంగా ప్రవర్తిస్తూన్నాడని లేఖలో వెల్లడించింది. అర్ధరాత్రులు కూడా ఫోన్‌చేసి మానసికంగా వేధించేవాడని వాడని భాదితురాలు వాపో యింది. దీనిపై తనభర్త తనను నిలదీయగా విషయం మొత్తం చెప్పానని తన భర్త ఆదేశాల మేరకు రాసలీలల వీడియోలను రికార్డు చేసినట్లు లేఖలో పేర్కొంది. అయితే బాధిత మహిళ ఆరో పణలపై ఆదిమూలం పార్టీనుండి సస్పెండ్ అయ్యాడు. మరోవైపు ఈఘటనపై భాదిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**స్పందించిన ఎమ్మెల్యే ఆదిమూలం:** తాను 24గంటలూ ప్రజాసేవకుడినని, ఆమె పార్టీలో ఒక మహిళ అద్యక్షురాలుమాత్రమేనని, ఎన్నికల సమయంలో తనతోబాటు ప్రచారంలో పాల్గొం దన్నారు. ఇప్పుడు కావాలనే కుట్రపూరితంగా కొందరు టీడీపి నాయకులే తనపై ఆరోపణలు చేశారని ఆయన స్పందించారు. ఆమెను తాను ఎక్కడా వేధించలేదని, ఆమెను ఓ సోదరిలాగే భావించానని వెల్లడించాడు. ఆమెకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆవీడియో మార్ఫింగ్ చేసినట్టు కనబడుతోందని తెలిపారు. తానేంటో తన నియోజకవర్గ ప్రజలకు తెలుసునని చెప్పారు. తాను తప్పుచేస్తే ఆ భగవంతుడు శిక్షిస్తాడని చెప్పడం కొసమెరుపు.

# బెదిరించి ఎమ్మెల్యే అత్యాచారం

## సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బాధితురాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ఆదిమూలం బెదిరింపులతో జూలై 6న తిరుపతిలోని భీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు వెళ్ళానని తెలిపింది. రూమ్‌నెంబర్ 109లో సాయంత్రం 4గంటలకు ఆదిమూలం తనపై అఘాయిత్యం చేశాడని, మళ్ళీ 17న మరోమారు అదేహోటల్ రూమ్ నెంబర్ 105లో మధ్యాహ్నం 3గంటలకు అఘాయిత్యం చేశాడని తెలిపింది. తనకు ఇష్టం లేకపోయినా నిత్యం తనను కలవాలని లేకుంటే నీకుటుంబం లేకుంటా చేస్తానని బెదిరించేవాడని తెలిపింది.

**పెన్‌కెమెరాతో రికార్డు చేసి..** ఎమ్మెల్యే ఆదిమూలం కు బుద్ధి చెప్పేందుకు తనభర్త సూచనల ప్రకారం..ఎమ్మెల్యే పిలవడంతో ఆగస్టు 10న భీమాస్ ప్యారడైజ్ హోటల్‌కు పెన్ కెమెరాతో వెళ్ళానని బాధితురాలు చెప్పింది. రూమ్ నెంబర్ 105లో మధ్యాహ్నం తనపై జరిగిన అఘాయిత్యాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం కామక్రీడను పెన్ కెమెరాలో రికార్డు చేసి భర్తకు అప్పగించినట్లు వివరించింది. ఈవీడియోను తాజాగా బయటపెట్టానని, మీడియా సమక్షంలో చంద్రబాబుకు పంపిస్తున్నాని చెప్పింది.

# పెద్దమనస్సుతో ఆదుకోండి

>> మెంట్ ఏరియాలను కేంద్రమంత్రి పరిశీ లించారు. అక్కడ నుంచి వరద ప్రభావిత ప్రాం తాలైన జక్కంపూడి మిల్స్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్య మంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌వద్ద ల్యాండ్ అయి, అక్కడ నుంచి రోడ్డు మార్గవలో వరద వల్ల దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజి గేట్లను పరి శీలించారు. గేట్ల మరమ్మత్తుల పనుల వివరాలను లోకేష్ కేంద్రమంత్రికి వివరించారు. తర్వాత జక ్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్, అంబా పురం, విజయవాడలోని వరద ప్రభావిత ప్రాం తాలను కేంద్ర మంత్రి చౌహాన్, మంత్రి లోకేష్‌తో కలసి ఎన్డీఆర్ఎఫ్ బోటుపై తిరుగుతూ పరిశీ లించారు. కేంద్రమంత్రి స్పందిస్తూ వరద కార ణంగా జరిగిన నష్టాన్ని త్వరితగతిన భర్తీ చేసేందుకు సాయం అందిస్తామని చెప్పారు. వరద బాధిత ప్రజలను సాధారణ స్థితికి తెచ్చేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి పర్యటనలో లోకేష్‌తో పాటు మరో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపి పురందేశ్వరీ, ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు చేరుకొని ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసు కున్నారు. దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లో వరద నష్టం వివరాలను కేంద్రమంత్రి కి ముఖ్యమంత్రి వివరించారు. తర్వాత వరదనష్టం పై సీనియర్ ఐఏఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి చౌహాన్‌కు సమీక్షించారు. జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి వివరించిన అధికారులు నష్టంపై నివేదికలు అందజేశారు.



గురువారం మధురానగర్ రైలు బ్రిడ్జిపై వరద ముంపు ప్రాంతాల్లో పర్యటనల్లో భాగంగా నడుస్తున్న సీఎం చంద్రబాబు

# సిఎం చంద్రబాబుకు తృటిలో తప్పిన ప్రమాదం

>> మేరు ఉధృతిని చంద్రబాబు పరిశీలించారు. రైలు వంతెనపై ఆయన నడుస్తుండగానే రైలు ఎదురుగా రావడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. చంద్రబాబుకు అతి సమీపంగ రైలు వెళ్ళినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. రైలు పట్టాలకు చంద్రబాబు ఓ పక్కకు నిలబడి వున్నారని, రైలు వేగంగా రావడాన్ని గమనించి భద్రతా సిబ్బంది ఆయనను పక్కకు లాగడంతో పెను ప్రమాదం తప్పింది, భద్రతా సిబ్బంది, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ముమ్మరంగా సహాయక చర్యలు

>> 113 ఫైరింజన్లు విజయవాడకు చేరుకున్నాయి. ఇప్పటికే 50 ఫైరింజన్ల ద్వారా సిబ్బంది ఇళ్ళలోని మట్టిని తొలగిస్తున్నారు. 54వ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులను మంత్రి సవిత పర్యవేక్షించారు. విజయవాడ లోని మొత్తం 32 డివిజన్లలో పలు ప్రాంతాలు ముంపుకు గురైనట్లు అధికారులు గుర్తించారు. పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని తాగొద్దని నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర సూచించారు. తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. విజయవాడ లోని 32 డివిజన్లతో పాట సమీప 5 గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ 200 రకాల మందులను అందుబాటులో ఉంచారు. వరద ప్రభావిత ప్రాంతం అజిత్ సింగ్‌నగర్‌లో ఆర్టీసి ఉచిత బస్సులను అందు బాటులో ఉంచారు. ఇక్కడి నుండి విజయవాడ లోని పలు ప్రాంతాలకు 6 బస్సులు వెళ్తున్నాయి. మరోవైపు బుడమేరు వద్ద గండ్లు పూడ్చే పనిలో జలవనరుల శాఖ నిమగ్నమైంది. వర్షంలోరు ఇక్కడ పనులు కొనసాగు తున్నాయి.

# బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

## కేంద్రమంత్రితో పరిస్థితులను సమీక్షించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** విజయవాడలో వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పరిశీలించారు. ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలించారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ , కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కేంద్ర మంత్రికి ఏరియల్ సర్వేలోనే వివరించారు. పంటలు, ఇళ్ళు, విద్యుత్తు సబ్‌స్టేషన్లు, రోడ్లు ఏ మేరకు నష్టపోయింది తెలిపారు. గతంలో ఎన్నడులేని రీతిలో విజయవాడలో ఈ ఉపద్రవం సంభవించిందన్నారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎదురైన విపత్కరపరిస్దితుల పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఇటువంటి పరిస్దితులను చూస్తుంటే హృదయ విదారకంగా ఉందన్నారు.

రాష్ట్రానికి తక్షణ వరద సాయాన్ని అందిస్తామని తెలిపారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచిరోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. అనంతరం జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్ళి పరిశీలించారు. విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి తిలకించారు. వరద సహాయక నిధులను రాష్ట్రానికి అధికారిక అంచనాలను అనుసరించి గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఎంపీ పురందేశ్వరీ ఎమ్మెల్యే సుజనాచౌదరి తదితరులు కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కేంద్రమంత్రి శివరా జ్‌సింగ్ చౌహాన్‌తో అనంతరం విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలుసుకు న్నారు. ఆయన రాష్ట్రంలో వరదల వలన కలి గిన నష్టాన్ని సీఎం చంద్రబాబు వివరిం చారు. రాష్ట్రానికి తక్షణ వరద సాయాన్ని అందించాలని కేంద్రమంత్రికి చంద్రబాబు విజ్ఞప్తి చేసారు.

# దాతలకు ధన్యవాదాలు: సిఎం

>> తీసుకొని, వారిని ఆస్పత్రికి పంపేలా చూస్తున్నాం. 45 డ్రోన్ల ద్వారా సేవలం దిస్తున్నాం. 2100 మంది పారిశుద్ధ్య సిబ్బం దిని నియమించాం. రోడ్ల వెంట చెత్త తొలగిం చేందుకు ప్రొక్లెయిన్లు, టిప్పర్లను సమకూర్చాం. పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించాం. వరదల్లో మరణిస్తే, మృతుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నాం. మృతదేహాలను మహాప్రస్థానం వాహనాల్లో తెచ్చి పోస్టుమార్టం పూర్తి చేసి, ఇంటికి తరలించాలని ఆదేశించాం. పశువుల మృతదేహాలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# వైఎస్సార్సీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

>> ఇతర నేతలు అజ్ఞాతం లోకి వెళ్ళారు. ఈ ఈ కేసులో ముందస్తు బెయిల్‌కు ఏపీ హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా వారు పై కోర్టు అప్పీల్‌కు వెళ్ళేందుకు వీలుగా అరెస్ట్ చేయ కుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ చేసిన అభ్య ర్ధనను హైకోర్టు నిరాకరించింది. నిందితులుగా ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డిని ఇప్పటికే పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ పరిస్థితుల్లో జోగి రమేష్ సహా ఇతర నిందితులు అజ్ఞాతం లోకి వెళ్ళిపోయారు. వారి కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. టీడీపీ కార్యాలయంపై కేసులో నిందితులుగా ఉన్న పలువురు వైకాంగ్రెస్ నేతలు నేరుగా ఏపీ హైకోర్టులో లొంగిపోయే అవకాశం ఉందంటున్నారు.

# ఆరుగురు మావోయిస్టుల మృతి

>> అనంతరం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించగా.. భారీ ఆయుధ సామాగ్రితో ఆలీవ్‌గ్రీన్ దుస్తులతో ఉన్న ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు కనుగొన్నారు. సంఘటనా స్థలంలో మావోలు వాడిన రెండు ఏకే 47, ఒక ఎస్ఎల్ఆర్, ఒక 303 రైఫిల్, ఒక పిస్టల్‌తో పాటు లైవ్ మాగ్జిన్, రెండు కిట్‌బ్యాగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో గాయపడ్డ గ్రేహ్యాండ్స్ సిబ్బందిని ప్రత్యేక అంబులెన్స్ ద్వారా భద్రాచలం ఏరియా ఆస్పత్రికి వైద్యచికిత్సల కోసం తరలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, గ్రేహ్యాండ్స్ ఓఎస్‌డీ రెహమాన్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ఎన్‌కౌంటర్ జరిగిన తీరును బలగాలను అడిగి తెలుసుకున్నారు. గ్రేహ్యాండ్స్ డీఐజీ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లుగా సమాచారం. అత్యంత విశ్వసనీయ వ్యక్తులు అందించిన సమాచారంతో పక్కా పథకంతో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు పథకం జరిగినట్లుగా తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల్లో భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ సభ్యుడు లచ్చన్న, ఆయన సతీమణి తులసీ అలియాస్ పూనెం లక్కీలతో పాటుగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన కోసీ, దుర్గేష్, గంగాల్‌లతో పాటు పాల్వంచ-మణుగూరు ఏరియా కమాండర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గారం గ్రామానికి చెందిన రాముతో పాటు మరో గుర్తుతెలియని వ్యక్తి ఉన్నట్లు మావోయిస్టు పార్టీ ధృవీకరించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికారికంగా ఆజాద్ పేరిట ఓ లేఖను కూడా విడుదల చేసింది.

**అధికార కాంగ్రెస్‌పార్టీ మంత్రులే ఎన్‌కౌంటర్‌కు బాధ్యత వహించాలి : ఆజాద్:** ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు పార్టీ నిర్మూలణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న పోటాపోటీ ఎన్‌కౌంటర్లలో మావోయిస్టు పార్టీకి చెందిన అనేకమంది పోరాటయోధులు తమ ప్రాణాలు త్యాగం చేస్తున్నారని, రాజ్యం కోసం, రాజ్యంతో పోరాడి వేలాదిమంది ఇప్పటికే అమరులయ్యారని, పార్టీని నిర్మూలించడం కోసం రెండు ప్రభుత్వాలు చేస్తున్న హత్యలను ప్రజలు గమనిస్తున్నారని, బూటకపు ఎన్‌కౌంటర్లకు, దాడులకు మావోయిస్టు పార్టీ భయపడదని, రఘునాధపాలెం ఎన్‌కౌంటర్లో జిల్లాకు చెందిన అధికారపార్టీ మంత్రులే ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. ఈ నెల 9న రఘునాథంపాలెం ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జిల్లా బంద్‌కు పిలుపునిచ్చానట్లు ఆజాద్ పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులు ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.

సుధీర్ఘకాలం తర్వాత భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ భారీ ఎన్‌కౌంటర్ ఏజెన్సీ ప్రాంతాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. రెండు దశాబ్దాల క్రితం మావోయిస్టుపార్టీకి ఉత్తర తెలంగాణలో పెట్టని కోటగా ఉన్న పినపాక ఏజెన్సీలో ఇటీవల కాలంలో ఆపార్టీ కార్యకలాపాలకు పూర్తిగా తెరపడిందని, ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో ఈ భారీ ఎన్‌కౌంటర్ స్థానికంగా సంచలం రేపింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 180965
2nd Prize Rs.7000/- 38750
[illegible]

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 552181
2nd Prize Rs.7000/- 66837
[illegible]

BULL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 885145
2nd Prize Rs.7000/- 42295
[illegible]

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 941299
2nd Prize Rs.7000/- 51592
[illegible]

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 643195
2nd Prize Rs.7000/- 85518
[illegible]

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 879531
2nd Prize Rs.7000/- 89045
[illegible]

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 528642
2nd Prize Rs.7000/- 57005
[illegible]

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 616927
2nd Prize Rs.7000/- 41397
[illegible]

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 738343
2nd Prize Rs.7000/- 78823
[illegible]

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 685362
2nd Prize Rs.7000/- 54149
[illegible]

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 742912
2nd Prize Rs.7000/- 75549
[illegible]

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 396310
2nd Prize Rs.7000/- 85715
[illegible]

## వారం - వర్జ్యం

తేది : 06-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
తదియ మ.3.01
హస్త ఉ.9.24,
వర్జ్యం సా.6.27-8.16,
దు.ఉ.8.31-9.21, 2) మ.12.39-1.29
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.4.50-5.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన అవరోధాలు, తొలగి ఊరటచెందుతారు. స్వల్ప ధనలాభం.

**వృషభం :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**మిథునం:** ముఖ్యమైన క్రయ విక్రయాలు నిదానంగా పూర్తిచేస్తారు. ప్రయాణాలలో పరిచయాలు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం:** దూర ప్రాంతాలనుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరటచెందుతారు. వస్తుసేకరణ.

**కన్య :** బంధువుల తాకిడి పెరుగును. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెరుగుతాయి. వివాహయత్నాలు సాగిస్తారు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** శ్రమాధికంతో ముఖ్యమనైన పనులు పూర్తిచేస్తారు. బాధ్యతలు నెరవేరుస్తారు.

**మకరం:** నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు.

**మీనం :** పరపతి పెరుగుతుంది. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఉల్లిపాయలు, బంగాళాదుంపలు పంపిణీకి ఏర్పాట్లు

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** పౌరసరఫరాల శాఖ మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసర సరకుల పంపిణీపై మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, మనోహర్, కేశవ్, నారాయణ విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమీక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సాయం నూరుశాతం అందించేలా చర్యలు తీసుకోవడంపై వారు కసరత్తు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో బాధితులకు బంగాళాదుంపలు, ఉల్లిపాయలు అందించడానికి ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ముంపు ప్రాంతాల్లో వరద ప్రభావానికి కొట్టుకొచ్చిన జంతు కళేబరాలను వెంటనే తొలగించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ప్రతీ వార్డులో పశుసంవర్ధక శాఖ అధికారులు బాధ్యత వహించాలని సూచించారు.

## వరదబాధితులకు రాపిడో విస్తృత సేవలు



**విజయవాడ, సెప్టెంబర్ 5, ప్రభాత'వార్త' :** వరదల్లో చిక్కుకుపోయిన బాధితులకు రాపిడోఉద్యోగులు, ప్రాణాలను కాపాడారు. వేలాదిమందిని రక్షించ డం ద్వారా సహాయ సామాగ్రిని పంపడం ద్వారా నివాసితులకు రాపిడో బృందాలు చేసిన కృషిని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అభినందించారు.



# శుక్రవారం నుండి నిత్యావసర వస్తువుల పంపిణీ

### - మంత్రులు నారాయణ, సవితలు వెల్లడి
### - 54వ డివిజన్‌లో పారిశుధ్య పనులు పర్యవేక్షించిన మంత్రులు
### - వించిపేట ఉర్దూ పాఠశాలను శుభ్రం చేసిన మంత్రులు

సచివాలయం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : శుక్రవారం నుంచి నిత్యావసర వస్తువులను పంపిణీ చేయనున్నట్లు మంత్రులు నారాయణ, సవిత వెల్లడించారు. గురువారం నగరంలోని 54వ డివిజన్ గాంధీబొమ్మ సెంటర్, వించిపేట, ఈఫెన్ వారి స్ట్రీట్‌లో పర్యటించారు. ముందుగా వించిపేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలను మంత్రులు సందర్శించారు. పాఠశాల శుభ్రం పనులను పర్యవేక్షించారు. అదే పాఠశాల్లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని కూడా పరిశీలించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్, ఈఫెన్‌వారి స్ట్రీట్‌లో చేపట్టి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు నారాయణ, సవిత మాట్లాడారు. విజయవాడలో 200ఏళ్ళలో ఎన్నడూ లేనంతగా కృష్ణానదికి వరదలొచ్చా యని మంత్రి నారాయణ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు రేయింబవళ్ళు కలెక్టరేట్ లో ఉంటూ వరద సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నా రన్నారు. ప్రస్తుతం 80శాతం ప్రాంతాల్లో వరద ముంపు నుంచి బయటపడ్డా యన్నారు. మరో 20శాతం ప్రాంతాల్లో నీరు ఇంకా ఉందని, రేపో మాపో ఆ ప్రాంతాలు కూడా ముంపు నుంచి బయటపడతా యన్నారు. బుధవారం ఒక్కరోజే వరద ప్రాంతాల్లో 26లక్షల వాటర్ బాటిళ్ళు, 10లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 8లక్షల పాల ప్యాకెట్లు సరఫరా చేశామన్నారు. అదేస్థాయిలో గురువారం కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి బియ్యం సహా పలు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేయనున్నట్లు నారాయణ తెలిపారు.

**- 10వేల మందితో పారిశుద్ధ్య పనులు : మంత్రి సవిత**

విజయవాడ ముంపు ప్రాంతాల్లో వరద తగ్గుముఖం పట్టడంతో, పారిశుద్ధ్యం మెరుగు కోసం ఇతర జిల్లాలకు చెందిన 10వేల మంది పారిశుధ్య కార్మికులను వినియోగిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇతర మున్సిపాలిటీలకు చెందిన కమీషనర్లకు కూడా డివిజన్ వారీగా బాధ్యతలు అప్పగించారన్నారు. రాత్రి పగలు తేడాలేకుండా ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు అందిస్తున్నామన్నారు. ప్రతి సచివాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జరిగిన విపత్తు నుంచి ప్రజలు కోలుకునేలా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. గాంధీబొమ్మ సెంటర్ రోడ్డు నిర్మాణానికి గత పాలనలో 5పర్యాయాలు శంకుస్థాపన చేసి పట్టించుకోవడం మానేశారని మండిపడ్డారు. వించిపేటలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణను మంత్రులు నారాయణ, సవిత ఫైర్ ఇంజన్ పైప్‌తో శుభ్రం చేశారు. అక్కడినుంచి గాంధీబొమ్మ సెంటర్, ఈఫెన్ వారి స్ట్రీట్ లో పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. ఈఫెన్ వారి స్ట్రీట్‌లో ఇళ్ళకు వెళ్ళి అక్కడి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత... అదే వీధిలో చీపురుతో శుభ్రం చేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తగ్గుముఖం పడుతున్న వరదలు

### - భారీగా ఆస్తి నష్టం - 24 మంది మృతి, దెబ్బతిన్న ఆర్‌అండ్‌బి.పంచాయతీరాజ్ రోడ్లు - ఉద్యానవన పంటలపై ప్రభావం



వరదలకు దెబ్బతిన్న బొప్పాయితోటలు

విజయవాడ, సెప్టెంబరు 5, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో కృష్ణానది వరద ప్రభావంతో పలు జిల్లాల్లో ఆస్తి నష్టం భారీగా జరిగింది. వరదలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో జరిగిన నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా ఉంది. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ అందించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో ఇంతవరకు 24 మంది మృతి చెందారు. 160 వరకు పశువులు, 60వేల దాకా కోళ్ళు మరణించాయి. 134 పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 10వేలకు పైగా పశువులకు వ్యాక్సిన్ అందించడం జరిగింది. అధిక వర్షాల కారణంగా మూడు వేలకుపైగా కిమీటర్ల పొడవున ఆర్ అండ్ బి రోడ్లు దెబ్బతిన్నవి, సుమారు 1.80లక్షల హెకార్డుల్లో వరి, తదితర పంటలు, సుమారు 16వేల హెకార్డుల్లో ఉద్యానవన పంటలు నీట మునిగాయి, భారీగా అరటి, బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. ఎన్టీఆర్, కృష్ణా గుంటూరు జిల్లా పలు గ్రామాల్లో రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. గుడివాడ, కంకిపాడు, గన్నవరం ప్రాంతాల్లో భారీ పంట నష్టం జరిగింది. వరద ముంపుకు రోడ్లు నీటమునిగాయివైరా కట్లేరు మునేటి భారీ వరద నీటికి జగ్గయ్య పేట నియోజక వర్గ పరిదిలోని దామలూరు కూడలి వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అ య్యాయి. రోడ్డుకి ఇరు వైపులా భారీ గండ్లు పడ్డాయి. దామలూరు కూడలి రెండు కిలో మీటర్ల మేరరహదారిలో నాలుగు చోట్ల వరదకు భారీగా గండ్లు పడగా మిగిలిన రోడ్డు సగానికి పైగా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ ప్రాంతంలో 10 నుండి 15 విద్యుత్ స్తంబాలు నేలకొరిగాయి. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలన చేస్తూ విద్యుత్తు పునరుద్దరణకు చర్యలు చేపట్టారు. నందిగామ మండలం దామలూరు కూడలి రహదారి మీదుగా వీరులపాడు మండలం తెలంగాణ రాష్ట్రం పలు గ్రామాలకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కూడలి సంగమం వద్ద సంగమేశ్వర స్వామి ఆలయంవద్ద తిరణాల దృష్టిలో పెట్టుకొని దామలూరు కూడలి కి వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని పలు గ్రామాల ప్రజలు పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రకాశం బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహం తగ్గింది. ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లాల్లో కృష్ణా నదికి ఇరువైపులా లంక గ్రామాలు జలదిగ్బంధంనుంచి బ యట పడ్డాయి, పలు గొర్రెలు, మేకలను సంరక్షించారు. గుంటూరు జిల్లా పరిధిలో 18 లంక గ్రామాలకు రాకపోకలు క్రమంగా ఆరంభమవుతున్నాయి, ఈ గ్రామాలకు.

విద్యుత్తు సరఫరాను పునరుద్దరిస్తున్నారు. పలు జిల్లా ఆకుకూరల తోటలు దెబ్బతిన్నాయి. లింగాల దగ్గర కాజ్‌వే పూర్తి దెబ్బతిని, వాహనాల రాకపోకలు నిలిచిన నేపథ్యంలో వాటిని పునరుద్దరిస్తున్నారు.



## చంద్రబాబుకు రూ.5లక్షల చెక్కును అందించిన ఐఏఎస్ అధికారుల భార్యల సంఘం

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం ఐఏఎస్ అధికారుల భార్యల సంఘం ముఖ్యమంత్రి సహాయ నిధికి 5 లక్షల రూపాయల చెక్కును విజయవాడ కలెక్టరేట్ వద్దరాష్ట్రక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షురాలు సిఎస్ సతీమణి రేష్మ ప్రసాద్ తో పాటు పద్మ వల్లి ప్రధా భాస్కర్ తదితరులు సిఎం ను కలిసి చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా 5 లక్షల రూపాయలను సిఎం సహాయ నిధికి అందించడం పట్ల రాష్ట్ర ప్రజలందరి తరపున ఆసంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా వరాహాస్వామి జయంతి




**తిరుమల, సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివరాహక్షేత్రం తిరుమలలోని భూవరాహ స్వామి ఆలయంలో గురువారం జయంతి వేడుకలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం కలశస్థాపన, కలశపూజ, పుణ్యాహావచనం చేపట్టారు. అనతంరం వేద మంత్రాల నడుమ మూలవర్లకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపుతో విశేషంగా అభిషేకం చేశారు. భక్తులకు నైవేద్యం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలేశుని 'లడ్డూ' లకు పలాస జీడిపప్పు - టిటిడి ప్రణాళికలు

**తిరుమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం మరింత రుచిగా, నాణ్యతగా తయారు చేయడానికి అవసరమైన జీడిపప్పు కూడా నాణ్యతతో ఉన్నది కొనుగోలు చేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రధానంగా పలాస ప్రాంత రైతులు పండించే జీడిపప్పును కొనుగోలుచేసేందుకు చూస్తోంది. ఈ మేరకు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి పలాస ప్రాంత రైతులు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తిరుమలేశుని లడ్డూప్రసాదాన్ని మరింత నాణ్యతగా, రుచిగా తయారు చేయడంలో కీలకమైన నాణ్యత నెయ్యిని కర్నాటక కెఎంఎఫ్ నందిని వినియోగిస్తున్న విషయం విదితమే. తిరుమలకు వస్తున్న భక్తులు తమవెంట లడ్డూలను తీసుకెళ్ళేందుకు సుముఖత చూపుతుంటారు. ఇలా నాణ్యత ఉన్న 50రూపాయలు లడ్డూలు కొనుగోలు చేస్తారు. ఈ లడ్డూ నాణ్యతగా తయారీలో నాణ్యత ఉన్న శనగపిండితో బాటు నెయ్యి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు వినియోగిస్తున్నారు. గతంలో ఇవన్నీ నాసిరకంగా వాడేవారని, ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి, టిడిపి ప్రభుత్వం భక్తులకు మెరుగైన సేవలు, స్వామివారి దర్శనం, లడ్డూ ప్రసాదాలు నాణ్యతతో కూడినవి ఉండాలని ఆదేశించింది. దీంతో టిటిడి అధికారులు తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి పలాస జీడిపప్పు కొనుగోలుకు సుముఖత చూపుతున్నారు.



తొలిసారిగా టిటిడి ఈ జీడిపప్పు సరఫరా చేయాలని కోరడం ఆనందంగా ఉందని పలాస వ్యాపారి కోరాడ సంతోష్ తెలిపారు. రోజుకు 3టన్నులు జీడిపప్పు సరషరాచేయడానికి ఒప్పందం కుదుర్చుకుని సిద్ధమవుతున్నారు. స్వామివారి లడ్డూల తయారీలో జీడిపప్పును కేరళ, కర్నాటక, తమిళనాడుకు చెందిన వందలాదిమంది వ్యాపారులు పోటీ పడినా పలాసకు చెందిన తాను గ్లోబల్ టెండర్‌ను దక్కించుకున్నానని తెలిపారు. 45 సంవత్సరాల తరువాత మళ్ళీ ఇప్పుడు పలాసకు అవకాశం రావడం దేవుని కృపేనని భావిస్తున్నారు. స్వామివారికి నివేదించే నైవేద్యప్రసాదాల తయారీలోనూ జీడిపప్పు దబ్బ వినియోగిస్తారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం



**తిరుమల, సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంద ని ఐఏఎస్ అధికారిణి రోహిణి సింధూరి సం తృప్తి వ్యక్తం చేశారు. గురువారం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు.

## అంతామంచి జరగాలని వేడుకున్నాం

### - ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రాఖీబిర్లా



**తిరుమల, సెప్టెంబర్05 ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రజలు ,ఢిల్లీవాసులు సుఖసంతో షాలతో వుండాలని, అంతామంచి జర గాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించినట్లు ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రాఖీబిర్లా తెలిపారు. ప్రజలకు సేవ చేసుకునే శక్తిని ఇవ్వమని స్వామివారి ఆశీస్సులందుకున్నట్లు చెప్పారు. గురువారం వేకువజామున కుటుంబంతో కలసి ఆమె శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ అధికారలు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బుడమేరు గండి వద్ద నారా లోకేశ్ చంద్రబాబుతో కలిసి పనుల సమీక్ష

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో వరదలకు కారణమైన బుడమేరు కాలువ గండి పడిన చోటును మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. అక్కడ విపరీతంగా బురద ఉన్నప్పటికి గండి పడిన తీరును పరిశీలించారు. ప్రస్తుతం ఆ గండిని పూడ్చే పనులు జరుగుతున్నాయని లోకేశ్ తెలిపారు. ప్రస్తుతం ఆ పనుల పరిశీలనకు ముఖ్యమంత్రి ఆదేశాలతో వచ్చినట్లు వివరించారు. అనంతరం ఆయన పనులు జరుగుతున్న తీరు సీఎం చంద్రబాబుకు వివరించారు. పనులు వేగవం తంగా జరగాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రస్తుతం వర్షం తిరిగిపడుతున్న తగిన సాంకేతిక చర్యలు తీసుకుని గండిని పూడ్చేయాలని కోరారు. సీఎం చంద్రబాబుసైతం బుడమేరు గండిపూడిక పనులను పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మున్సిపల్ పైప్‌లైను ద్వారా వచ్చే నీరును వాడటానికి మాత్రమే ఉపయోగించండి :

### మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త** వరద ప్రభావిత ప్రాంతాల్లో విజయవాడ నగర పాలక సంస్థ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తున్న నీరును కేవలం వాడుటకు మాత్రమే ఉప యోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర ప్రజలను కోరారు. కబేళా, ఊర్మిళానగర్, ఐరన్‌యార్డ్, నైజాం గేట్, పాత రాజరాజేశ్వరీ పేట, కంసాలిపేట, కొత్త రాజరా జేశ్వరీ పేట, నందమూరినగర్, ఇంద్రన ాయక్ నగర్, సింగ్‌నగర్, రాజీవ్‌నగర్, కండ్రిక, ఎంఎస్బీ బోస్ నగర్ పరిసర ప్రాంత ప్రజలందరూ పైప్‌లైన్ ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ సరఫరా చేసే నీటిని కేవలం వాడటానికి మాత్రమే విని యోగించాలని, ఈ నీటిని త్రాగడానికి విని యోగించవద్దని విన్నవించారు.

# టిటిడి సొంతంగా 'నెయ్యి'తయారీ ఎప్పుడో?

### - అటకెక్కిన దేశవాళి ఆవునేతి ప్రణాళికలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి భోజన ప్రియుడుగా భక్తులు పిలుచుకునే స్వామికి మూడు పూటలా నైవేద్యాల తయారీకోసం దేశవాళీ ఆవుల నుండి నెయ్యి తయారు చేయాలనే ప్రతిపాదనలు అమలుచేస్తే బావుంటుందని భక్తులు కోరుతున్నారు. ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించి భక్తులను కటాక్షిస్తున్నారని ప్రగాఢ విశ్వాసం. ఆదప మొక్కులవాడు అనాథరక్షకుడు తిరుమలేశుని ఆలయంలో రోజువారీగా తయారుచేసే అన్నప్రసాదాలు, పలు రకాల పిండివంటలు, ముఖ్యంగా లడ్డూప్రసాదాలు, వడలు తయా రీకి పూర్తిగా ఆవునెయ్యిని వినియోగిస్తు న్నారు. ఈ ప్రసాదాలన్నిటినీ మూడుపూటలా దేవునికి నివేదిస్తారు. ఇందుకు కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి ప్రణాళికలు గతంలో రూపొందించింది. తిరుపతిలోని ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యితయారీ ప్లాంట్‌కు గతంలో భూమిపూజ జరిగింది. అయితే పనులు మాత్రం ముందుకు కదలలేదు. దీంతో మళ్ళీ టిటిడి అధికారులు నాణ్యమైన లడ్డూల తయారీకి, నైవేద్యాల కోసం కర్నాటక బెంగుళూరుకు చెందిన కెఎంఎఫ్ నందిని నెయ్యిని వినియోగించాలని నిర్ణయించారు. ఆ దిశగా 350 టన్నుల నెయ్యి సర ఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చు కున్నారు. బుధవారం ఉదయం నాలుగుట్యాంకర్ల నెయ్యి తిరుమలకు చేరింది. తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యం 180.4మెట్రిక్ టన్నులు. నెయ్యినిల్వ 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవం తిరుమలేశునికి రోజూ నివేదించే ప్రసాదాల్లో కేవలం లడ్డూలు, వడలు మాత్రమే భక్తులకు తెలుసు. అయితే ప్రతిరోజూ వేకువజామున స్వామివారికి జరిగే సుప్రభాత సేవ నుంచి



అర్ధరాత్రి ఏకాంత సేవవరకు ఆయా సమయాల్లో నివేదించే అనేక రకాల అన్నప్రసాదాలు, పిండివంటలు అనేకం ఉన్నాయి. అర్చకులు పాలు, వెన్న మొదలుకుని నెయ్యిపొంగలి, చక్కెరపొంగలి, పులిహోర, బెల్లపు దోసలు, దోసలు , అప్పాలు, పోలీలు, ఇంకా వారాంతపుసేవల్లో రోజుకో రకం పిండి వంటకాలు తయారీచేసి స్వామివారికి నేవిదిస్తారు.

## పట్టణంలో ప్రబలుతున్న జ్వరాలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా బాసిలుతున్న శ్రీకాళహస్తి జ్వరాలతో తల్లడిల్లుతోంది. ఎక్కడ చూసినా వైరల్ ఫీవర్, టైఫాయిడ్, మలేరియాతో తల్లడిల్లుతున్నారు. డాక్టర్ వద్దకు వెళ్ళి రెండు రోజుల నుంచి జ్వరమంటే వెంటనే బ్లడ్ టెస్ట్ అంటున్నారు. ల్యాబ్ నిర్వాహాకులు అన్ని జ్వరాలకు సంబంధించి వైద్యపరీక్షలు జరుపుతున్నారు. మరోవైపు పుణ్యక్షేత్రంలోని స్వర్ణముఖి మురికి కూపంగా మారి వ్యాధులకు నిలయంగా మారింది. శ్రీకాళహస్తిలో పాదంమోపితే మోక్షం శివయ్యకు ఎరుక, జ్వరంమాత్రం తథ్యమన్న విమర్శలు బాహాటం. ఇటు స్థానిక ప్రజలు అటు భక్తజన యాత్రికులు ఇక్కడి అధ్వాన పరిస్థితులను చూసి జడుసుకుంటున్నారు. సామాన్యుని కుటుంబం వేలాది రూపాయలు వైద్య ఖర్చులకు అప్పులు చేస్తున్నారంటే ఇక్కడి పరిస్థితి ఎంత దారుణంగా మారిందో చెప్పకచెబుతుంది. ఓ వైపు అటు ప్రైవేటు ఆస్పత్రులు, ఇటు ప్రభుత్వ ఆస్పత్రులు జ్వరాల రోగులతో కిటకిటలాడుతున్నాయి. మునిసిపల్ పారిశుధ్య విభాగం కొత్త పారిశుధ్య ఇన్స్పెక్టర్ల కోసం ఎదురు చూస్తుంది. ఇక ఏరియా ఆస్పత్రిలో ప్రతిరోజు జ్వరం బారినపడి రోగులు పలువురు చికిత్సకు తరలిరావడంతో కిటకిటలాడుతోంది. పట్టణంలో ఉన్న 35వార్డుల్లోనూ కార్మికుల్ని నియమించి పారిశుధ్య ప నులు చేపడుతున్నారు.. ముఖ్యంగా 9వ వార్డు దక్షిణకైలాస్‌నగర్‌ను పరిశీలిస్తే ఇక్కడ ఏమాత్రం పారిశుద్యం అధ్వాన్నంగా ఉండేది. నేడు ఆ పరిస్థితి లేదు. ఇక్కడ పారిశుధ్యప్రత్యేక డ్రైవ్ అన్నట్లు మారింది.. దీనికి తోడు గత రెండు, మూడు రోజుల అడపా దడపా కురుస్తున్న వర్షాలతో దోమలు వ్యాప్తిచెందుతున్నాయి. అయితే పురపాలక అధికారులు మాత్రం ప్లాస్టిక్ నిషేధంపై చూపిస్తున్న శ్రద్ద ప్రజారోగ్యంపై చూపించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన ఏ వైరసో తెలియని జ్వరాలతో జనం తల్లడిల్లుతున్నారు. మరో వైపు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు ఫాగింగ్ చేస్తున్నారు.. గతంలో శ్రీకాళహస్తి పట్టణంలో డెంగ్యూ జ్వరాలు విజృంభించి ప్రాజెక్టు వీధి, పానగల్‌లో ఇద్దరు చిన్నారులు డెంగ్యూతో మృత్యువాతపడ్డారు. అదే విధంగా రూరల్ ప్రాంతాల్లో కూడా మరో ముగ్గురు చిన్నారులు మృత్యువుపాలైనారు.

ప్రస్తుతం మళ్ళీ శ్రీకాళహస్తిలో ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ముందుజాగ్రత్త తప్పదుమరి. శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో అధ్వానపారిశుధ్యం నెలకొంది. కారణం గత పాలకులు పంచాయతీలను నిర్వీర్యం చేసారు. దాంతో గ్రామాల్లో సర్పంచ్‌లు దిష్టిబొమ్మల్లా మారారు. కనీసం నీటి ట్యాంకులు క్లోరినేషన్‌కు ఽకూడా కాసుల్లేదు. అధికారులు పరుగులు తీస్తూ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహిస్తుంటే జనాల్లో జవాబుదారి తనం కొరవడింది.

# ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర బృందం పర్యటన



విపత్తుల నియంత్రణ అధికారుల నుంచి సమాచారం తెలుసుకుంటున్నకేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని బృందం

**విజయవాడ సెప్టెంబరు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావిత జిల్లాల్లో పర్యటించనున్న కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని బృందం. భారీ వర్షాలు , వరదల కార ణంగా రాష్ట్రంలో సంభ వించిన నష్టాన్ని అంచనా వేయనున్న కేంద్ర బృందం, నేరుగా నష్టాన్ని పరిశీలించ డంతో పాటు వరద బాధితులతో మాట్లాడి పరిస్థి తులను అడిగి తెలుసు కోనున్న కేంద్ర బృందం, ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న కేంద్ర బృందం భారీ వర్షాలు వరదల వల్ల సంభవించిన పరిస్థితులను కేంద్ర బృందానికి వివరిస్తున్న అధికారులు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కేంద్ర బృందం. ప్రకాశం బ్యారేజీ దెబ్బతిన్న గేట్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం పరిస్థితులను వివరిస్తున్న అధికారులు.. ఈ బృందం దాదాపు బుడమేరు ముంపు ప్రాంతాల్లో పర్యటించింది. ప్రకృతి విపత్తు నియంత్రణ అధికారుల నుంచి వివరాలు తీసుకుంది. కలెక్టర్‌లో అధికారులతో సమీక్షించింది. ఈ బృందం సీఎం చంద్రబాబును కలుసుకునే అవసరం ఉందంటున్నారు. వరద ముంపు కారణంగా భారీ నష్టమే జరిగిందని కేంద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లో oద్ర హోం శాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ జిందాల్ నేతృత్వంలోని బృందం పలు ప్రాంతాల్లో బోటులోను పర్యటించారు.

6-9Pg6exHMNWJQE.qxd:6-9Pg6exHMNWJQE.qxd 1/1/02 6:29 AM Page 1



# విపత్కర సమయంలో యువకునిలా శ్రమిస్తున్న చంద్రబాబు : త్రిదండి చినజీయర్ స్వామి



కృష్ణవేణికి సారే వదులుతున్న జీయర్‌స్వామి

**విజయవాడ.సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్కర సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వయస్సును లెక్కించకుండా ఓ యువకుడిలా కష్టపడుతూ ప్రజలకు అండగా నిలుస్తారని త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి పేర్కొన్నారు. విజయవాడను పూర్వ స్థితికి తెచ్చేందుకు శ్రమిస్తున్నారన్నారు. విశాఖలో గతంలో హుద్‌హుద్ తుఫాను వచ్చినపుడు అక్కడే ఉండి విశాఖకు పూర్వ స్థితిని తీసుకొచ్చారని తెలిపారు. అదే విధంగా విజయవాడను యథాస్థితికి తీసుకురావాలని ఆకాంక్షించారు. 3,4 రోజులుగా ఆయన అర్థరాత్రి కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఓపికగా పర్యటిస్తూ సేవా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. వాటిని నిర్విఘ్నంగా కొనసాగించేందుకు ఆయనకు భగవంతుడు ఆరోగ్యాన్ని,శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

కృష్ణానదీ ప్రవాహానికి అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించి భద్రాచలం తరహాలో గట్లనుపటిష్టం చేయాలని చినజీయర్‌స్వామి సూచించారు. ఉగ్రరూపం విడనాడాలని ఆకాంక్షిస్తూ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలో ఆయన బుధవారం అహోబిల జీయర్‌స్వామితో కలిసి కృష్ణమ్మకు చీర,సారె సమర్పించారు.

# అంతరిక్ష కేంద్రంలో ఘనంగా టీచర్స్‌డే వేడుకలు




అంతరిక్ష కేంద్రంలో గురుపూజోత్సవంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు, అధికారులు, టీచర్లు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో గురువారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి శాస్త్రవేత్తలు పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి తమిళనాడు సైన్స్ అండ్ టెక్నాలజి సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఐకె లెనిన్ తమిళ్ కోవన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో స్పేస్ సెంట్రల్ స్కూలు ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ ఉపాధ్యాయ, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హామీద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం స్పేస్ సెంట్రల్ స్కూలు, జడ్పీ హైస్కూలు టీచర్లు, విద్యార్థులు, షార్ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి పార్థసారథి

## అంటురోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు

**విజయవాడ(కృష్ణలంక),సెప్టెంబరు 5,ప్రభాతవార్త** వరద భాధితులకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని,పునరావాస కేంద్రాలు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వృద్ధులు,గర్భిణీ స్త్రీలకు మూడు పూటల ఆహారం,అవసరమైన మందులను అందిస్తు న్నామని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. గురువారం ఆయన కృష్ణలంక లోని 21,22 డివిజన్‌లలో విస్తృతంగా పర్యటించారు. భాధితులకు అందుతున్న సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల్లో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించారు. వైద్య శిబిరాల ద్వారా 67 రకల మందులు ప్రజలకు అందుబాటులో ఉంచామని, ఒక డాక్టర్,2 సూపర్‌వైజర్,ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారన్నారు. శిబిరంలో అందుతున్న సేవల పట్ల అక్కడ ఉన్న భాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. 21వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య పనులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల గురించి అధి కారులకు పలు సూచనలు చేశారు. వరదలకు మరణించిన భాధితుల కుటుంబాలకు పరామర్శ వరదలకు మరణించిన కృష్ణలంక, భ్రమరాంబ పురానికి చెందిన పి.చంద్రశేఖర్ బుడమేరు వాగులో కొట్టుకుపోయి చనిపోగా అతని కుటుంబ సభ్యులను ఆయన పరా మర్శించారు. రణదీవెనగర్ కట్ట వద్ద వరద భాధితులకు ఆహారం మంచి నీరు,పాలను పంపిణీ చేశారు. మంత్రి వెంట చింతలపూడి మాజీ శాసనసభ్యులు గంటా మురళి పాల్గొన్నారు.

# ముంబై నటి జెత్వానీ కేసులో కీలక పరిణామం

## సేకరించిన ఆధారాలను భద్రపర్చాలంటూ హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త** ముంబయి నటి కాదంబరి జత్వానీ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గతంలో సేకరించిన ఆధారాలను వచ్చే విచారణ వరకు భధ్రపర్చాలంటూ పోలీసులకు కీలక ఆదేశాలిచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలో కలకలం రేపిన ముంబాయి నటి కాదంబరి జత్వానీ కేసులో వైసిపి నేత విద్యాసాగర్‌పై కాదంబరి చేస్తున్న ఆరోపణలు,దానిపై మీడియాలో జరుగుతున్న చర్చలను అడ్డుకోవాలని కోరుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో దాఖలైన పిటీషన్‌పై విచారణ జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఈ కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది. ఈ కేసులో కాదంబరి చేస్తున్న ఆరోపణలపై మీడియాలో జరుగుతున్న చర్చలను అడ్డుకునేందుకు మాత్రం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఏ విధమైన ఆదేశాలివ్వలేదని సమాచారం. వైసిపి నేత కుక్కల విద్యాసాగర్ తనపై ఇబ్రహీంపట్నం పిఎస్‌లో తప్పుడు కేసు పెట్టి వేధించారంటూ కాదంబరి జత్వానీ చేసిన ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం సిఐడి విచారణకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం పిఎస్‌లో పెట్టిన కేసు సరైనదా కాదా తేల్చేందుకు విజయవాడ పోలీసు కమీషనర్ ఒక టీంను ఏర్పాటు చేశారు. దీంతో ఇబ్రహీంపట్నం పిఎస్‌లో దాఖలైన కేసులో నిజానిజాలు నిర్ధారింపేందుకు ఏసిపి స్రవంతీరాయ్ బృందం విచారణ జరుపుతోంది. ఈ క్రమంలో దీనికి సమాంతరంగా మరో విచారణకు ప్రభుత్వం ఆదేశించకుండా అడ్డుకోవాలని విద్యాసాగర్ హైకోర్టును ఆశ్రయించినట్లు తెలియవచ్చింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు తొలుత కాదంబరీ జత్వానీ కేసులో గతంలో సేకరించిన ఆధారాలను వచ్చే విచారణ వరకూ భధ్రపర్చాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబరు 11న జరిగే తదుపరి విచారణలో వీటి ఆధారంగా మరో దర్యాప్తు అవసరమా లేదా అనేది హైకోర్టు తేలుస్తుంది. ఒక వేళ హైకోర్టు ఇబ్రహీంపట్నం పిఎస్‌లో ఉన్న కేసు విచారణకు సమాంతరంగా మరో విచారణ ప్రభుత్వం చేసుకోవచ్చని నిర్ణయిస్తే ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించే అవకాశాలున్నాయని పలువురు సీనియర్ న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.

# కొండచరియలు పడకుండా రిటైనింగ్ వాల్

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 5, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి ఇంద్రకీలాద్రిపై వున్న ఘాట్‌రోడ్డుపై ఇటీవల వానల వల్ల కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ పాండురంగారావుతో కలిసి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఘాట్‌రోడ్డుపై కొండచరియలు విరిగిపడినా ఇబ్బంది లేకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి త్వరలో ప్లాన్‌ను రూపొందిస్తామని కళాశాల డీన్ ఇఓకు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ, కళాశాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. విజయవాడ నగరంలో ముంచెత్తిన వరదల వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు అందించే ఆహార పొట్లాల నాణ్యతను ఇఓ కెఎస్ రామారావు బుధవారం తనిఖీ చేశారు. నాణ్యతలో రాజీ పడకూడదంటూ ఆదేశాలిచ్చారు. దుర్గమ్మను గురువారం కేంద్ర రక్షణ వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) సంజీవ్ కుమార్ జిందాల్, మరియు వారి బృందం దర్శించుకున్నారు. వారికి దర్శనం చేసుకున్న అనంతరం దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

# బ్రహ్మోత్సవాల్లో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

## - సమీక్షా సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్



సమీక్షా సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్, పక్కన ఎస్పీ, ఆలయ ఈఓ గురుప్రసాద్‌లు.

**కాణిపాకం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల విజయవంతంకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కాణిపాకం దేవస్థానంలో ఈనెల 7 నుండి జరుగనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, ఆలయ అధికారులతో కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, ఆలయ ఈఓ పెట్టెం గురుప్రసాద్‌లతో కలసి గురువారం స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాణిపాకం ఆలయంలో ఈనెల 7 నుండి 21 రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి పెద్దఎత్తున తరలివస్తారని తెలిపారు. ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వుండాలంటే అన్ని శాఖల అధికారులు చిత్తశుద్దితో సక్రమంగా సేవలందించాలని సూచించారు. అలాగే దేవస్థానం అధికారులు, సిబ్బంది కూడా బాధ్యతతో పనిచేయాలని ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతంకు చేపట్టాల్సిన ఏర్పాట్లుపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. ఈమేరకు బ్రహ్మోత్సవ ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ పనులను శుక్రవారం సాయంత్రం లోగా పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం వద్ద కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి సంభందింత ఫోన్ నెంబర్ల వివరాలను ఆలయ పరిసరాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఇదిలా వుండగా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులకు త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని డీపీఓ లక్ష్మిని ఆదేశించారు. అలాగే అత్యవసర సమయాల్లో భక్తులకు వైద్యసేవలందించడానికి వైద్యులను రాత్రింబవళ్ళు అందుబాటులో వుంచాలని, ముఖ్యంగా రెండు 108 వాహనాలను అందుబాటులో వుంచాలన్నారు. ఆలయానికి వచ్చే రహదారులను శుక్రవారం సాయంత్రం లోగా మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనుకోని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు స్పందించి మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపకశాఖ ద్వారా ఆలయ సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ప్రధానంగా పారిశుద్యం, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు, రెవెన్యూ,

పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ట్రాన్స్‌కో తదితర శాఖలు చేపట్టిన ఏర్పాట్లు గురించి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ భక్తుల పట్ల సిబ్బంది ప్రవర్తన సక్రమంగా వుండాలని, భక్తులతో నిర్లక్ష్యంగా వుండకుండా బాధ్యతాయుతంగా మెలిగి దేవస్థానంకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# దులీప్ ట్రోఫీ తొలి రోజు బౌలర్లదే హవా!

## - ఆశించిన స్థాయిలో సత్తా చాటని స్టార్ ఆటగాళ్లు - దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్



దులీప్ ట్రోఫీ మ్యాచ్‌ని వీక్షిస్తున్న మాంచోఫెర్రర్, అన్నే ఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న తదితరులు

**అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** దులీప్‌ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లోని తొలి మ్యాచ్‌లో తొలి రోజు బౌలర్లదే హవా నడిచింది. కొందరు స్టార్ ఆటగాళ్లు రెండంకెల స్కోర్ దాటలేకపోయారు. భారత జట్టు క్రీడాకారుడు అక్షర్ పటేల్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆల్ రౌండ్ ప్రతిభ చూపాడు. 86 పరుగులు చేయడమే కాకుండా 2 వికెట్లను తీసుకున్నారు. అనంతపురంలోని ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ ప్రధాన మైదనాంలో గురువారం దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఇండియా డి, ఇండియా సి జట్ల మధ్య నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ మైదానం మొదట్లో బౌలర్లకు అనుకూలిస్తుందని తెలుసుకున్న ఇండియా సీ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇండియా సి బౌలర్ల ధాటికి ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 48.3 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా సి జట్టు బౌలర్లు విజయ్‌కుమార్ వైశాక్3, అన్షుల్ కాంబోజ్2, హిమాన్షు చౌహాన్2, మనవ్ సుతార్, ప్రితిక్ షోకీన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డి జట్టులో శ్రేయస్ అయ్యర్ 16 బంతుల్లో ఒక బౌండరీ సాధించి కేవలం 9 పరుగులు మాత్రమే వైశాఖ్ భౌలింగ్‌లో వికెట్ క ఈపర్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు. దేవదత్ పడిక్కిల్ 0, రికీభుయి 13 పరుగులు మాత్రమే చేశారు. 7వ నెంబర్ ఆటగాడిగా బరిలో దిగిన అక్షర్ పటేల్ మొదట్లో నెమ్మదిగా ఆడుతూ.. ఆ తర్వాత మెరుగు ఇన్నింగ్స్ ఆడాడు. అవకాశం దొరికినప్పుడల్లా బంతిని భౌండరీ, సిక్సర్‌గా మలిచాడు. లాంగ్ ఆఫ్ మీదుగా కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది. 118 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 86 పరుగులు చేసిన అక్షర్, షోకీన్ భౌలింగ్‌లో అవుటయ్యాడు. అతనికి తోడుగా అర్షదీప్ సింగ్ 13 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ 9వ వికెట్‌కు 84 పరుగులు భాగస్వామ్యాన్ని నెలకొల్పడం విశేషం. ఇండియా సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఎదురీదుతోంది. ఆటముగిసే సమయానికి తమ తొలి ఇన్నింగ్స్ 33 ఓవర్లలో 4 వికెట్లు 91 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ 19 బంతులు ఎదుర్కొని భౌండరీతో కేవలం 5 పరుగులు చేశారు. ఐపిఎల్ స్టార్లు సాయిసుదర్శన్ 7, రజిత్ పటీదార్ 13, మరో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ జుయల్ 12 పరుగులు చేసి ఔట్ అయ్యారు. కాగా బాబా ఇంద్రజిత్ 15, అభిషేక్ పోరెల్ 32 క్రీజ్‌లో ఉన్నారు. ఇండియా డీ బౌలర్లలో హర్షిత్ రాణా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు దులీప్ ట్రోఫీలో పాల్గొంటున్నారని తెలుసుకున్న క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్‌కు తరలివచ్చారు. క్రికెట్ అభిమానులతో స్టేడియం కిక్కిరిసి పోయింది. మ్యాచ్ ఆద్యంతం ఈలలు, కేకలతో హోరెత్తింది. ఏసిఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మ్యాంచోఫెర్రర్, ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నెఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తదితరులు పర్యవేక్షించారు.

# వరద బాధితుల సహాయార్థం భారీగా విరాళాలు అందజేస్తున్న దాతలు

**విజయవాడ,సెప్టెంబరు 5,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడతో సహా వరదలతో నష్టపోయిన ఎన్టీఆర్,కృష్ణా,గుంటూరు,ఉమ్మడిగోదావరి జిల్లాల ప్రజలకు పలు స్వచ్ఛంధంగా అండగా నిలుస్తున్నారు. కొందరు విరాళాలను అందిస్తుంటే మరి కొందరు నేరుగా బాధితుల వద్దఉ వెళ్ళి వారి ఆహారం, మంచినీరు. పాలు, బట్టలు అందజేస్తు న్నారు. ప్రతి ఒక్కరు వితరణ మూర్తులే,ప్రతి గుండె ఆకలితో,ఇబ్బందుల్లో ఉన్న వారి పట్ల జాలి అల్లాడుతుందే!, అంతా బాధితులకు అండగా నిలుస్తున్నారు. వరద భాధితులకు భారత్ బయోటెక్ రూ.కోటి విరాళం, ఐఎంఏ రూ.25 లక్షలు,ఫౌల్ట్రీ ఫెడరేషన్ రూ.25 లక్షలు,వరదలతో అతలాకుతలమై విజయవాడ నగరం లోని భాధితులను ఆదుకోడానికి భారత్ బయోటెక్ రూ.కోటి విరాళాన్ని ప్రకటించింది. ఆ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ఖాతాకు జమ చేసినట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్ల,ఎండీ సుచిత్ర ఎల్ల బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. త్వరలోనే ఈ విపత్కర పరిస్థితులు తొలగిపోయి సాధారణ స్థితికి రావాలని కోరుకుటుంబున్నట్లు పేర్కొన్నారు. వరద భాధితులను ఆదుకోవడానికి తమ వంతుగా ఒక రోజు మూల వేతనాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఏపీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ కార్మిక పరిషత్ ప్రకటించింది. వరదల్లో చిక్కుకున్న ప్రజల సహాయార్థం రూ.25 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.జయచంద్రనాయుడు సిఎం చంద్రబాబుకు సంబంధిత చెక్కును అందచేశారు. ముఖ్యమంత్రి సూచన మేరకు రోగాలు ప్రబలకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడానికి ఐఎంఎ సిద్ధంగా ఉందన్నారు. ఏపీ ఫౌల్ట్రీ ఫారమ్ రైతులు వరద భాధితుల సహాయార్థం రూ.25 లక్షలు విరాళమిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో ఆ ఫెడరేషన్ అధ్యక్షుడు కె.సుబ్బారావు సిఎం చంద్రబాబుకు సంబంధిత చెక్కును అందచేశారు. ఎల్‌వీఆర్ అండ్ సన్స్,రీడింగ్ రూం క్లబ్ వారు రూ.25 లక్షల విరాళం ఇచ్చారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,ఆ క్లబ్ గౌరవాధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్,అధ్యక్షులు మైనేజి బ్రహ్మేశ్వరరావు,ఉపాధ్యక్షుడు వణుకూరి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి యాగంటి దుర్గారావు, శ్రీనివాసరావు, యేల్చూరి వెంకటేశ్వర్లు సిఎం చంద్రబాబుకు సంబంధిత చెక్కుందచేశారు. వరద భాధితుల సహాయార్థం పయనీర్ సంస్థ రూ.25 లక్షల సాయాన్ని ప్రకటించింది. సిఎం చంద్రబాబుకు ఆ సంస్థ చైర్మన్ చుక్కపల్లి రమేష్,ఎండీ చుక్కపల్లి రాజేష్ సంబంధిత చెక్కును అందచేశారు. నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ,దాని అనుబంధ సంస్థ తరపున రూ.25 లక్షలు విరాళం ప్రకటించారు. ఆ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,కార్యదర్శి జగర్లమూడి మురళీమోహన్,ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ,కోశాధికారి కృష్ణప్రసాద్ సంబంధిత చెక్కును సిఎం చంద్రబాబుకు అందచేశారు. సూక్ష్మ,చిన్న,మధ్య, తరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో విజయనగరం జిల్లా స్వయం సహాయక సంఘాల సమాఖ్య సభ్యులు వరద భాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశారు.

కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కార్యదర్శి కె.వెంకట సత్యవతి, పి.జనని,పి.సాయిప్రసాద్‌లు పాల్గొన్నారు. వరదలో చిక్కకన్న భాధితులను ఆదుకోవడానికి గుంటూరు క్లబ్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పాతూరి కిరణ్,కార్యదర్శి నల్లమోతు సాంబశివరావు రూ.10 లక్షల చెక్కును సిఎం చంద్రబాబుకు అందించారు.

# మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అనుచరులు అక్రమంగా 50 కోట్ల ఐరన్ ఓర్ తరలించారు

## - జిల్లా ఐరన్ ఓర్ అసోసియేషన్ ప్రతినిధులు ధ్వజం




విలేకరులతో మాట్లాడుతున్న స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు

**అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో** కర్ణాటక సరిహద్దుల్లో అనంతపురం జిల్లా రాయదుర్గం శాసనసభ నియోజకవర్గం డీ హీరేహాల్ మండలంలో ఐరన్ ఓర్ అక్రమ రవాణా, క్రషర్స్ నిర్వహణపై ఆరోపణలు బలంగా ఉన్నాయి. తాజాగా ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకోవడంతో చర్చ నీయాంశంగా మారింది. గత ప్రభుత్వంలో కాపు రామచంద్రారెడ్డి అండదండలతో కొందరు నేతలు ఐరన్ అక్రమంగా తరలించారని అప్పట్లో బలంగా ఆరోపణలు వచ్చాయి అప్పట్లో కాపు రామచంద్రారెడ్డిపై టిడిపి నేత కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ఆరోపణ సంబంధించిన విషయం తెలిసిందే, ప్రస్తుతం టిడిపిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఐరన్ అక్రమ రవాణా విషయం చర్చకు దారితీసింది. ఇటీవల డి హీరేహాల్ మండలంలో ఉన్న ఐరన్ ఓర్ నిలువలను అక్రమంగా తరలిస్తున్నారని, కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుందని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. ఐరన్ ఓర్ ఇలాగే అక్రమంగా తరలిస్తే పాలక ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందని, వెంటనే అరికట్టాలని తాజాగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆయన మద్దతు దారులు చేసిన ఫిరార్యదులు చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం ఐరన్ అక్రమ రవాణా చేసేది ఏ పార్టీ వారు, వారు ఎవరన్నది తెలియాల్సి ఉంది. పలానా వారి పేర్లు ప్రస్తావించకుండా కాపు రామచంద్రారెడ్డి చేసిన ఆరోపణలపై అనంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు, పలువురు క్రషర్స్ యజమానులు అనంతపురంలో గురువారం హోటల్‌లో విలేకరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాపు రామచంద్రారెడ్డి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డాడని, ప్రస్తుతం విచారణ చేస్తే అన్ని బహిర్గతం అవుతాయని కొత్త కథ అల్లుతున్నాడని వారి ఆరోపించారు.

రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తమపై దౌర్జన్యం చేసి సుమారు 50 కోట్ల రూపాయల విలువైన మెటీరియల్ తరలించారని అనంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు శ్రీమన్నారాయణ, వర ప్రసాద్, నమన్, సాయి బాలాజీ, మల్లికార్జున, విజయ్‌కుమార్ విమర్శించారు.

# అస్వస్థతతోనే వరద పరిస్థితులపై అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, సెప్టెంబరు5,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైరల్ ఫీవర్‌కు గురయ్యారు. ఆయన తీవ్ర జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఆయన కార్యాలయం ప్రకటించింది. తొలుత ఆయన గురువారం నాటి సమీక్షా కార్యక్రమాలను వాయిదా వేసుకోవాలని భావించినా అస్వస్థతతోనే తన నివాసంలో అధికారులతో వరదలు అనంతర పరిస్థితులు, పంచాయతీల పరిధిలో సేవలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలన్నారు. సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ,దోమల బెడత తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు. స్వచ్ఛమైన మంచినీటిని వారికి సరఫరా చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటూ నిరంతర పర్య వేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీల్లో సిబ్బంది విధిగా ఇంటింటికి వెళ్ళి పరిస్థితులు సమీక్షించాలన్నారు. వరద ప్రభా వితులకు నేరుగా సాయం అందించాలన్నారు. ప్రజా రోగ్యానికి భంగం కలుగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్యం మనకు ముఖ్యమన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు అందించే నిత్యావసర వస్తువులు కచ్చితంగా అందే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆయన ఆరా తీసారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్న అందరికి ఆయన అభినందనలు తెలిపారు. ఏపీ మంత్రివర్గంలో జనసేన నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్‌లను పవన్ కల్యాణ్ అభినందించారు. వరద ముంపు ప్రాంతాల్లోకి వెళ్ళి సహాయక చర్యలను అందిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# పాత ఆర్ఆర్‌పేటలో ఎంఆర్‌పిఎస్ భోజన వితరణ

**విజయవాడ, సెప్టెంబర్ 5, ప్రభాత'వార్త' :** వరదముంపుతో ఇబ్బందులు పడుతున్న ఆర్ఆర్‌పేట వాసులకు ఎంఆర్‌పిఎస్ భోజన వితరణ గురువారం చేసింది. ఏలూరు జిల్లా కురుల్లగూడెం మాదిగల సహకారంతో భోజనం తయారుచేసి విజయవాడ ఆర్ఆర్‌పేట లోపంపిణీ చేశారు. భోజనంతోపాటు బ్రెడ్, బిస్కెట్లు, వాటర్‌బాటిల్స్‌ను కూడా వరద బాధితులకు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషామాదిగ, ఆయన బృందం పంపినీ చేశారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగల శేఖర్‌మాదిగ, సీనియర్ నేత కొత్తపల్లి చంద్రమౌళి మాదిగ, కాటూరి జోగేశ్వరరావు మాదిగ, ఉంగుటూరు నియోజకవర్గ అధ్యక్షుడు కండెల్లి సీతా రామారాజు మాదిగ యువతో కలిసి ఆర్ఆర్‌పేటలో పంపిణీ చేశారు. ప్రకాష్‌నగర్‌లో వరదముంపు బారినపడి ఇబ్బందిపడుతున్న ఎంఆర్‌పిఎస్ నేత నూకపోగు యేసుమాదిగ, సురవరపు రాంబాబు మాదిగ ఉన్నారు.

6-9Pg5.qxd:6-9Pg5.qxd 1/1/02 6:10 AM Page 1



# ఆ మూడు దేశాలు మధ్యవర్తిత్వం నెరపగలవు

## రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, సెప్టెంబరు 5:** దాదాపు రెండున్నరేళ్లుగా ఎడతెరిపిలేని దాడులతో ఉక్రెయిన్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్న రష్యా తాజాగా శాంతి చర్చల ప్రస్తావన తెచ్చింది. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మాస్కో-కీవ్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే యుద్ధం మొదలైన తొలి వారంలోనే తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో కుదిరిన ప్రాథమిక ఒప్పందాన్ని ఉక్రెయిన్ అమల్లోకి తేలేదని ఆయన విమర్శించారు. ఆ ఒప్పందం ఆధారంగానే భవిష్యత్తులో శాంతి చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. వ్లాదివాస్తోక్‌లో జరుగుతున్న ఈస్ట్రన్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు సందర్భంగా పుతిన్ ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెల్లడించారు. తాము ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధంగానే ఉన్నమన్నారు. తాము ఎన్నడూ వాటిని తిరస్కరించలేదని గుర్తు చేశారు. అసంబద్ధ డిమాండ్ల ఆధారంగా వీటిని చేపట్టలేమని పుతిన్ చెప్పారు. 'ఇస్తాంబుల్‌లో జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడి ప్రతినిధుల బృందం ఒప్పందంపై సంతకం చేసింది. అంటే ఆ షరతులపై ఉక్రెయిన్ సంతృప్తిగానే ఉన్నట్లే లెక్క. అమెరికా, ఐరోపాల ఒత్తిడి కారణంగానే ఇది అమలులోకి రాలేదు. రష్యాను వ్యూహాత్మకంగా ఓడించాలని కొన్ని ఐరోపాల దేశాలు కలగంటున్నాయి' అని పుతిన్ వివరించారు. మరోవైపు క్రెమ్లిన్ పుతిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ శాంతి ప్రక్రియలో భారత్ కీలకమని పేర్కొన్నారు. ఆయన ఈస్ట్రన్ ఎకనామిక్ ఫోరం వద్ద ఓ పత్రిక ప్రతినిధి



తో మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ-పుతిన్ మధ్య నిర్మాణాత్మక, స్నేహ పూర్వక సంబంధాలున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధాన భాగస్వాములతో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఇక మోడీకి మాస్కో, కీవ్, వాషింగ్టన్‌తో సత్సంబంధాలు ఉన్నాయని, ఢిల్లీ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని శాంతికి బాటు వేయవచ్చన్నారు. మరోవైపు ఈ యుద్ధంలో తమ వైఖరిని కూడా క్రెమ్లిన్ తేల్చిచెప్పింది. ఉక్రెయిన్‌లో తన లక్ష్యాలు సాధించేంత వరకు రష్యా సైనిక చర్యను కొనసాగిస్తుందని పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికా, ఐరోపా దేశాలకు దౌత్య పరిష్కారంలో ఆసక్తి లేదని విమర్శించారు. విదేశీ సైనిక నిపుణులు ఉక్రెయిన్‌లో చేపట్టిన యుద్ధ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయని ఆరోపించారు.

అమెరికా ఎన్నికలపై పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్‌తో పోలిస్తే కమలాహారిస్‌ను అంచనా వేయడం తేలికని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ మంత్రివర్గంలో జరుగుతున్న మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవేవీ శాంతి చర్చలపై పెద్దగా ప్రభావం చూపించవని అభిప్రాయపడ్డారు.

## కొత్త నేరచట్టాల కింద తొలిశిక్ష..

# 48 రోజుల్లోనే ఇద్దరికి జీవితఖైదు



**పాట్నా, సెప్టెంబరు 5:** భారత న్యాయవ్యవస్థలో ఇటీవల నూతన అధ్యాయం మొదలైంది. ఈ యేదాడి జులై1 నుంచి భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంక్షిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ (బిఎస్ఎ) అమల్లోకి వచ్చాయి. కాగా.. ఈ కొత్త నేర చట్టాల కింద తాజాగా తొలి శిక్ష పడింది. ఓహత్య కేసుకు సంబంధించి బీహార్‌లో ఇద్దరికి న్యాయస్థానం జీవితఖైదు విధించింది. ఘటన జరిగిన 48రోజుల్లోనే వారిని దోషులుగా తేల్చి శిక్షఖరారు చేయడం గమనార్హం. బీహార్‌లోని శరణ్ జిల్లాలో జులై 17న మూక హత్యలు జరిగాయి. ధనాదిహ్ గ్రామానికి చెందిన తారకేశ్వర్‌సింగ్ కుటుంబంపై దుండగులు దాడి చేశారు. డాబాపై నిద్రిస్తున్న వారిని విచణారహితంగా పొడిచారు. ఈ ఘట నలో తారకేశ్వర్, ఆయన ఇద్దరు కుమా రైలు ప్రాణాలు కోల్పోగా భార్య తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే దాడికి పాల్పడిన సుధాన్షు కుమార్, అంకిత్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన 14 రోజుల్లోనే వీరిపై ఛార్జిషీటు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిపిన న్యాయ స్థానం వీరిద్దరినీ దోషులుగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. గురువారం వీరికి జీవిత ఖైదు విధిస్తూ సెషన్స్ కోర్టు శిక్ష ఖరారు చేసింది. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ కొత్త నేర చట్టాల కింద దేశంలో తొలి శిక్ష ఇదేనని తెలిపారు.

# భారత్‌లో ఉండి రాజకీయ వ్యాఖ్యలు వద్దు!

## షేక్ హసీనాపై బంగ్లా సారథి మహమ్మద్ యూనస్ ఆగ్రహం



**ఢాకా, సెప్టెంబరు 5:** భారత్‌లో కూర్చొన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్‌లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరు దేశాల సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. రాజధాని నగరం ఢాకాలో తన అధికారిక నివాసంలో యూనస్ మీడియాతో మాట్లాడారు. 'హసీనాను తిరిగి స్వదేశానికి పంపాలని బంగ్లాదేశ్ అడిగేవరకు ఆమె భారత్‌లోనే ఉండిపోతే.. మౌనంగా ఉండాలి. ఆమె అక్కడ ఉండి మాట్లాడటం ఇబ్బందిగా మారుతుంది. ఆమె మౌనంగా ఉంటే.. మేం దానిని మర్చిపోతాం. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ సూచనలు చేయడాన్ని ఎవరూ ఇష్టపడరు. దేశంలో దురాగతాల నుంచి ప్రజలకు న్యాయం అందించేందుకు తాత్కాలిక ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయం జరగాలంటే తిరిగి ఆమెను వెనక్కి తీసుకురావాలి. లేకపోతే బంగ్లాదేశ్ ప్రజలు శాంతించరు. ఆమె పాల్పడిన దురాగతాలను అందరి ముందు విచారించాల్సిందే' అని యూనస్ అన్నారు. అలాగే భారత్‌తో సంబంధాల గురించి మాట్లాడారు. తాము భారత్‌తో సత్సంబంధాలను కోరుకుంటున్నామన్నారు. అయితే, హసీనా నాయకత్వంతోనే బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఉంటుందనే ధోరణిని భారత్ విడనాడాలంటూ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కేవలం అవి రాజకీయ ప్రేరేపితమైనవేనని యూనస్ ఈ సందర్భంగా అన్నారు. మైనారిటీ హిందువులు గల ప్రభుత్వానికి అనుకూలంగా ఉండేవారని, అది కూలిపోవడంతో అవామీ లీగ్ (హసీనా పార్టీ) మద్దతుదారులుగా ఉన్నవారిపై కొన్నిచోట్ల దాడులు జరుగుతున్నాయని తెలిపారు. వీటిని మతపరమైన దాడులుగా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించారు.

భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న హసీనా.. కొన్ని రోజుల క్రితం బంగ్లా పరిణామాలపై తొలిసారి స్పందించారు. తనకు న్యాయం కావాలని డిమాండ్ చేశారు. 'ఇటీవల కాలంలో ఆందోళన పేరిట కొంతమంది విధ్వంసానికి దిగారు. హింసాత్మక దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ నెల 15న బంగబంధు భవన్ వద్ద మృతులకు నివాళులర్పించాలని దేశ ప్రజలకు పిలుపునిస్తున్నారు. అదేవిధంగా.. ఇటీవల హత్యలు, విధ్వంస చర్యలకు ప్పాలడిన వారిని గుర్తించి, తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నా' అని హసీనా పేర్కొన్నారు.

ఇదిలా ఉంటే.. షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌కు ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తం చేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయతం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## బిడ్డల మృతదేహాలతో 15 కి.మి నడిచిన తల్లిదండ్రులు

**ముంబయి, సెప్టెంబరు 5:** మహారాష్ట్రలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. సకాలంలో వైద్యం అందక ఒకేసారి ఇద్దరు బిడ్డల్ని కోల్పోవడంతో ఆ తల్లిదండ్రులు బాధతో విలవిల్లాడారు. అది చాలదన్నట్లు ఆసుపత్రి నుంచి వారి మృతదేహాలను ఇంటికి తీసుకెళ్లడానికి కనీస సౌకర్యం లేకపోవడం మరింత వేదనకు గురి చేసింది. కిలోమీటర్ల మేర భుజాలపై బిడ్డల మృతదేహాలను మోసుకెళుతున్న దృశ్యాలు ప్రతి ఒక్కరిని కలవరానికి గురిచేశాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలిలోని అహేరి తాలుకాకు చెందిన ఓ జంట తమ బిడ్డల మృతదేహాలన మోసుకెళుతున్న వీడియోను కాంగ్రెస్ నేత విజయ్ వాడెట్టివార్ ఎక్స్‌వేదికగా షేర్ చేశారు. 10యేళ్లు కూడా లేని ఇద్దరు అన్నదమ్ములు జ్వరం బారిన పడ్డారు. కానీ వారికి సకాలంలో చికిత్స అందలేదు. దాంతో ఆరోగ్యం క్షీణించింది. తర్వాత ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. చివరకు వారి మృతదేహాలను తరలించడానికి అంబులెన్స్ కూడా అందుబాటులో లేదు. చనిపోయిన పిల్లల్ని మోసుకుంటూ ఇంటికి చేరుకోవడానికి ఆ తల్లిదండ్రులు బురదనేలలో 15 కిలోమీటర్లు నడవాల్సి వచ్చింది. ఈ ఘటనతో గడ్చిరోలిలోని ఆరోగ్యవ్యవస్థ దుస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది అంటూ సంకీర్ణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రమంతా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందంటూ బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపి నేత ధర్మారావ్ బాబా ఆత్రమ్ ప్రకటనలు చేస్తు



న్నారని, కానీ వారు క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తే వాస్తవాలు వెల్లడవుతాయని మండిపడ్డారు. అయితే ఆ తల్లిదండ్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే విదర్భ ప్రాంతంలో ఈ వారంలో ఇలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో ఒక గర్భిణి ఇంటివద్ద మృతశిశువుకు జన్మనిచ్చింది. తర్వాత నొప్పులు తాళలేక ఆ తల్లి కూడా ప్రాణాలు వదిలింది. ఈ వరుస ఘటనలతో మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆ చిన్నారుల వయసు ఆరు, మూడు సంవత్సరాలని జమిల్‌గట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తెలిపారు. తీసుకొచ్చే దారిలోనే వారు మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం చేయాలని చెప్పినప్పటికీ వినకుండా ఆ మృతదేహాలను తీసుకుని వెళ్లిపోయారని చెప్పారు. తర్వాత వారిని వెనక్కి రప్పించి పోస్టుమార్టం నిర్వహించినట్లు వెల్లడించారు.



## సీఎం కేజ్రీవాల్ బెయిల్ పిటీషన్‌పై సుప్రీం తీర్పు రిజర్వు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 :** మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరింత కాలం జైల్లో ఉండనున్నారు. ఆయన బెయిల్ పిటిషన్‌తో పాటె తన అరెస్టును సవాల్ చేస్తు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టు గురువారం విచారణ జరిపింది. అందుకు సంబంధించిన తీర్పు రిజర్వ్ చేసింది. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఇంకా లభించలేదు. ఈ వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులో ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం సెప్టెంబర్ 10న తీర్పు వెలువరించనున్నట్లు వెల్లడించింది. సీఎం కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయన్‌తో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారించంది. అనంతరం ఈ కేసులో తీర్పును మంగళవారానికి ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బెయిల్‌తోపాటు తనను అరెస్టు చేయడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీం కోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్లపై విచారించిన సుప్రీం కోర్టు తన తీర్పును సెప్టెంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. ఈ ఏడాడి మార్చి 21న ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీల్యాండరింగ్ వ్యవహారంలో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. అనంతరం తీహాడ్ జైలుకు ఆయన్ని తరలించింది. జూన్ 26న ఆయన్ని సీబీఐ అరెస్టు చేసింది. ఈ క్రమంలో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో సుప్రీం కోర్టు సీఎం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ అప్పటికే ఆయన్ని సీబీఐ అరెస్టు చేయడంతో కేజ్రీవాల్ తీహాడ్ జైల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# నా కుమారుడే 'సీక్రెట్ వెపన్': ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబర్ 5:** మరికొద్ది నెలల్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు కమలాహారిస్, డొనాల్డ్ ట్రంప్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో జనరేషన్ జీ ఓటర్లు కీలక పాత్ర పోషించనున్నారు. దీంతో 41 మిలియన్ల మంది యువ ఓటర్లపై అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారించారు. సోషల్ ఇన్ఫ్లుయెన్సర్లతో వీరిని ఆకట్టుకునేందుకు కమలాహారిస్ ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనరేషన్ జీను ఆకట్టుకునేందుకు తన వద్ద ఓ సీక్రెట్ వెపన్ ఉందన్నాడు. మరి ఆయన చెప్పిన సీక్రెట్ వెపన్ ఎవరంటే స్వయానా ఆయన కుమారుడు బారన్ ట్రంప్! ఈ ఎన్నికల్లో తన 17 ఏళ్ల కుమారుడే



తనకు ట్రంప్ కార్డ్ అని అంటున్నారీ మాజీ అధ్యక్షుడు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సీక్రెట్ వెపన్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బారన్ ఓ మంచి కుర్రాడు. నా దృష్టిలో అతడు ఎప్పటికీ చిన్న పిల్లాడే. నా కుమారుడు ఓ మంచి అథ్లెట్. చాలా తెలివైన వ్యక్తి. ప్రజల దృష్టిని ఆకర్షించాడు. యువతను ఆకట్టుకోవడం ఎలాగో అతడికి బాగా తెలుసు. జనరేషన్ జీ ఓటర్ల విషయంలో మేం విజయం సాధించినట్లే అని ట్రంప్ చెప్పారు. ట్రంప్, మెలానియాల కుమారుడైన బారన్ కొంతకాలంగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటున్నాడు. ఆ మధ్య ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఇదిలా ఉండగా తాజాగా వెలువడుతున్న సర్వేల్లో ట్రంప్, హారిస్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. అయితే యువ ఓటర్లలో మాత్రం హారిస్ కంటే మాజీ అధ్యక్షుడు నాలుగు పాయింట్లు ముందంజలో ఉన్నారు. అటు ప్రచారంలోనూ ట్రంప్ ఈ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

# రాజస్థాన్‌లో మరో విద్యార్థి ఆత్మహత్య

## 13కు పెరిగిన కోటా ఆత్మహత్యలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** రాజస్థాన్‌లోని కోటలో విద్యార్థుల ఆత్మహత్యలపరంపర కొనసాగుతూనే ఉంది. తాజాగా 21 ఏళ్ల వైద్య ప్రవేశపరీక్షల కోసం వచ్చిన అభ్యర్థి తన అద్దెకున్న గదిలోనే బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కోటాలో ఈ తరహా కేసులు వరుసగా 13వ సంఘటన అని పోలీసులే చెపుతున్నారు. ఉత్తరప్రదేశ్ నివాసి అయిన ఈ విద్యార్థి మధురలోని బరసానా ప్రాంతానికి చెందినవాడు. పేరు పరశురామ్‌మని వారం రోజుల క్రితమే నీట్‌పరీక్షలో ప్రవేశంకోసం శిక్షణ పొందేందుకు రాజస్థాన్ వచ్చినట్లు తేలింది. అద్దెగది యజమాని అనూప్‌కుమార్ పోలీసులను రాత్రి 11.30 గంటలప్రాంతంలో అలర్ట్‌చేసాడని, పరశురామ్ కొన్ని గంటలనుంచి కనిపించడంలేదని తెలిపినట్లు ఎస్ఐ గోపాల్‌లాల్ బైర్వా తెలిపారు. ఈ విద్యార్థిని సాయంత్రంవేళ బట్టలు ఆరవేసుకుంటుండగా చూసానని తలుపుల వద్ద ఎలాంటి స్పందన లేకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తేలింది. పోలీసులు రంగప్రవేశం చేసి బాడీని స్వాధీనం చేసుకున్నారు. ఆధారాలకోసం ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. ఎంబిఎస్ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని ఉంచారు. యుపినుంచి ఆతడి కుటుంబసభ్యులు వచ్చినవెంటనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహం అప్పగిస్తామన్నారు. ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆతని ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాజస్థాన్‌లోని కోటలో కోచింగ్ కేంద్రాలకు హబ్‌గా మారింది. పోటీపరీక్షలు జెఇఇ, నీట్ వంటి ప్రవేశపరీక్షలకు కూడా ఇక్కడ శిక్షణ ఇస్తుంటారు. ఇప్పటివరకూ ఈ ఏడాదిలోనే 12 మంది ఆత్మహత్యలుచేసుకోగా ఈసంఘటనతో 13కు పెరిగింది. విద్యార్థుల మానసిక స్థితిపైనే తల్లితండ్రులుసైతం ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒత్తిడిని తగ్గించి ఆత్మహత్యలను కట్టడిచేసేందుకు పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం సానుకూల చర్యలు తీసుకుంటున్నా ఆత్మహత్యలు ఎక్కడా తగ్గడంలేదు.

# ఐసి 814 హైజాక్ వెనుక పాక్ ఐఎస్ఐ హస్తం

## మాజీ దౌత్యవేత్త వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఐసి 814 హైజాక్ వెనుకాల పూర్తిగా పాకిస్తాన్ హస్తం ఉందని మాజీ దౌత్యవేత్త గోపాలస్వామి పార్థసారధి పేర్కొన్నారు. తాజాగా ఈ విమానం హైజాక్‌పై నెట్‌ప్లిక్స్‌లో వెబ్‌సిరీస్ విడుదలైంది. దీనిలో చూపించిన పలు అంశాలపై వివాదం చెలరేగిన నేపథ్యంలో గోపాలస్వామి స్పందన ప్రాధాన్యం సంతరించుకొంది. ఐసి 814 హైజాక్ సమయంలోఆయన పాకిస్తాన్‌లో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తాజాగా ఇండియాటుడే పత్రికతో మాట్లాడుతూ నాడు పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఎలా స్పందించిందనే విషయాన్ని పార్థసారథి వెల్లడించారు. అది పూర్తిగా పాకిస్తాన్ పనే. దానిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఆ దేశ స్థులే. వారు విడుదల చేయించుకొన్నవారు అక్కడి పాకిస్థానీలనే. ఈ మొత్తం వ్యవహారంలో




పాకిస్థాన్ ద్వంద్వ వైఖరి అవలంభించినందని పార్థసారథి అభిప్రాయపడ్డారు. మొదట తాము ఖచ్చితంగా వ్యవహరిస్తామని పాక్ తెలిపిందని, కానీ ఆ తర్వాత మాట తప్పిందని పేర్కొన్నారు. హైజాక్ జరిగిన కొన్నాళ్ల తర్వాత నేను మా అధికారిని కాందహార్ పంపించాలని భావించాను. కానీ, పాక్ అప్పటికే అన్ని రకాల గేమ్స్ మొదలుపెట్టింది. వాస్తవానికి విమానం లాహోర్ వైపు వస్తుంటే అది ల్యాండ్ అయిందని తెలిసి అక్కడికి వెళ్లేందుకు నేను సిద్ధమయ్యాను.

నాకు హెలిక్టాప్ కూడా కేటాయిం చారు. అందులో నేను బయల్దేరి సగం దూరం అ య్యాక అప్పటికే విమానం టేకాఫ్ అయినట్లు తెలిపారు. హైజాకర్లతో ఐఎస్ఐకు అత్యంత సన్నిహిత సంబం ధాలున్నాయి. ఈ వ్యవహారం మొత్తంలో వారితో ఆసంస్థ అంట కాగింది అని పేర్కొ న్నారు. ఈ వెబ్‌సిరీస్‌లో ఐసి814 హైజాక్ వ్యవ హారంలో పాక్ నిఘా సంస్థకు క్లీన్‌చిట్ ఇచ్చా రన్న విమర్శలు తీవ్రస్థాయిలో వచ్చాయి. అంతే కాదు ఈ మొత్తం వ్యవహారాన్ని అఫ్ఘానిస్తాన్, అల్‌ఖైదా మెడకు చుట్టేయత్నం జరిగిందన్న వాదన ఉంది.

# విరాట్ కోహ్లీని అధిగమించిన బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ట్యాక్స్ పేమెంట్‌లో టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీని బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ అధిగమించారు. 2023,24 ఆర్థిక సంవత్సరానికి గాను విరాట్ కోహ్లీ రూ.66 కోట్లు ట్యాక్స్ కడితే షారుక్ ఏకంగా రూ.92 కోట్లు ట్యాక్స్ కట్టినట్లు ఫార్చ్యూన్ ఇండియా తెలిపింది. విజయ్ రూ.80 కోట్లు, సల్మాన్ ఖాన్ రూ.75 కోట్లు చెల్లించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. భారతీయ సెలబ్రిటీలందరిలో రూ.92 కోట్లతో షారుఖ్ అత్యధికంగా పన్ను చెల్లించినట్లు నివేదిక పేర్కొంది. ఆ తర్వాత స్థానంలో కోలీవుడ్ స్టార్



హీరో విజయ్, సల్మాన్ ఖాన్ బాలీవుడ్ బిగ్‌బి అమితాబ్ బచ్చన్ చెల్లించారు.

వారి తర్వాత రూ.66 కోట్లతో టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అయిదో స్థానంలో ఉన్నారు. ఆరులో అజయ్‌దేవ్‌గణ్, రూ.38కోట్ల పన్ను చెల్లించి ఎంఎస్ ధోనీ ఏడో స్థానంలో ఉన్నారు.

రణ్‌బీర్ కపూర్‌రూ.36 కోట్లు చెల్లించి ఎనిమిదో స్థానంలో ఉండగా హృతిక్‌రోషన్, సచిన్ టెండూల్కర్‌లు రూ. 28 కోట్లతో తర్వాత స్థానంలో నిలిచారు.

కపిల్ శర్మ రూ.26 కోట్లు, సౌరవ్ గంగూలీ రూ.23 కోట్లు, షాహిద్ కపూర్ రూ.14 కోట్లు, మోహన్‌లాల్ రూ.14 కోట్లు, అల్లు అర్జున్ రూ.14 కోట్లు, హార్దిక్ పాండ్యా రూ.13 కోట్లు, కియారా అద్వానీ రూ.12 కోట్లు, కత్రినా కైఫ్ రూ.11 కోట్లు, పంకజ్ త్రిపాఠిరూ.11 కోట్లు, అమిర్ ఖాన్ రూ.10 కోట్లు, రిషబ్ పంత్ రూ.10 కోట్లు చెల్లించారు.

# అంబులెన్స్‌లో రోగి భార్యపై లైంగిక దాడికి యత్నం!

**లక్నో, సెప్టెంబర్5 :** అంబులెన్స్ డ్రైవర్ ఓ పేషెంట్ భార్యను లైంగికంగా వేధించి.. ఆమె భర్త మరణానికి కారణమైన ఘటన యూపీలోని ఘాజీపూర్‌లో చోటు చేసుకొంది. అంబులెన్స్ డ్రైవరే పేషెంట్ భార్యతో అసభ్యకరంగా ప్రవర్తించి, ఆమె భర్తకు పెట్టిన ఆక్సిజన్‌ను తొలగించిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఘాజిపుర్‌లో చోటు చేసుకొంది. ఈఘటనలో పేషెంట్ ప్రాణాలు కోల్పోయాడు. సిద్ధార్థ్ నగర్ జిల్లాలకు చెందిన ఓ మహిళ ఆగస్టు 28న ఘాజిపుర్ ఆరావళి మార్గ్‌లో ఉన్న సిద్ధార్థ్ నగర్ జిల్లాకు చెందిన ఓ మహిళ ఆగస్టు28న ఘాజిపుర్‌లోని ఆరావళి మార్గ్‌లో ఉన్న ఒక ఆసుపత్రిలో భర్తను చేర్పించింది. అక్కడ ఖర్చు తట్టుకోలేక తన భర్తను ఇంటికి తీసుకెళతానని వైద్యులను అభ్యర్థించింది. దీంతో వారు ఆమెకు అంబులెన్స్ డ్రైవర్ నెంబర్ ఇచ్చారు. సదరు మహిళ అంబులెన్స్‌లో తన భర్తను,సోదరుడిని తీసుకుని సిద్ధార్థనగర్‌లోని ఇంటికి బయల్దేరింది. ప్రయాణం ప్రారంభించే ముందు ఆ డ్రైవర్ ఆమెను



తనతోపాటు ముందు సీట్లో కూర్చోవాలని అలా అయితే రాత్రివేళ పోలీసులు మధ్యలో ఆపారని చెప్పాడు. దీంతో ఆమె అలానే చేసింది. మార్గమధ్యంలో డ్రైవర్, అతడి సహాయకుడు ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించడం మొదలుపెట్టారు. దీనికి సదరు మహిళ అభ్యంతరం తెలిపింది. మరోవైపు వీరి ప్రవర్తనను గమనించిన భర్త,సోదరుడు కేకలు వేయడం మొదలుపెట్టారు. దీంతో చవానీ పోలీస్‌స్టేషన్ రోడ్డులో వారు అంబులెన్స్‌ను ఆపి ఆమె భర్తను రోడ్డు పక్కనే దించేసి. ఆక్సిజన్ తొలగించి వెళ్లిపో యారు. సదురు మహిళ వద్ద 10వేల నగదు, కొన్ని ఆభరణాలు లాక్కొని వెళ్లిపో యారు. దీంతో ఆమె సోదరుడు 112, 108 నెంబర్లకు ఫోన్ చేసి పరిస్థితి చెప్పడంతో తక్షణమే పోలీసులు స్పందించి అక్కడికి చేరుకున్నాడు. ఆమె భర్తను మరో ఆసుపత్రికి తరలించారు. కానీ, అక్కడ అతడి పరిస్థితి విషమించడంతో గోరఖ్‌పూర్ మెడికల్ కాలేజీకి తరలించారు. కానీ మార్గమధ్యలోనే అతడు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఏడీసీపీ జితేంద్ర దూబే మాట్లా డుతూ తాము కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టమని వెల్లడించారు.

# గాయాలతో ఏడుస్తూ.. హత్యకు గురయ్యే ముందు రేణాకాస్వామి ఫొటోలు వైరల్

**బెంగళూరు, సెప్టెంబరు 5:** కర్ణాటకలో సంచలనం సృష్టించిన సినీ నటుడు దర్శన్ తూగుదీప అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో కీలకమైన ఫొటోలు వైరల్‌గా మారాయి. హత్యకు గురికావడానికి ముందు దాడి జరిగిన సమయంలో వాటిని చిత్రీకరించినట్లు తెలుస్తోంది. అప్పటికే దర్శన్, అతడి అను చరులు అతడిని ఓ లారీ ఎదుట కూర్చోబెట్టి తీవ్రంగా కొట్టినట్లు అర్థమవుతోంది. రేణుకాస్వామి ఒంటిపై చొక్కా లేకుండా ఏడుస్తున్నట్లు కనిపిస్తోంది. మరో ఫొటోలో అతడు పడిపోయి ఉండగా అతడి చేతిపై తీవ్రమైన కోత గాయం ఉన్నట్లు కనిపిస్తోంది. కొన్ని పత్రికలకు ఈ ఫొటోలు అందడంతో అవి ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఫొటోలను అధికారులు ఛార్జిషీట్‌లో ప్రస్తావించారు. నిందితుల్లో ఒకరి సెల్‌ఫోన్ నుంచి ఈ చిత్రాలను దర్యాప్తు బృందం వెలికితీసినట్లు సమాచారం. వాస్తవానికి ప్రధాని నిందితుడికి వీటిని పంపడానికి కిరాయి గ్యాంగ్‌లోని వారే చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఫొటోలు తీసిన మర్నాడు రేణుకాస్వామి మృతదేహాన్ని సుమనహళి వద్ద వరదనీటి కాలువ సమీపంలో గుర్తించారు. అతడి అవయవాలకు కరెంట్ షాక్ ఇచ్చి చంపినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడయింది. దాదాపు 231



సాక్ష్యాలతో బెంగళూరు పోలీసులు న్యాయస్థానంలో 3,991 పుటల అభియోగపత్రాన్ని దాఖలు చేశారు. ఫోరెన్సిక్‌ప్రయోగశాల నివేదికతో పాటు డిఎన్ఎ, మరణోత్తర పరీక్షల నివేదిక, స్థల మహాజరు, నిపుణుల సహాయంతో మొబైల్ డేటా, బెంగళూరు, హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ప్రయోగశాలల నివేదిక, డిజిటల్ సాక్ష్యాలు అన్నింటితో సమగ్రంగా అభియోగ పత్రాన్ని సిద్ధం చేశారు. ఇక తామే హత్య చేశామని మొదట పోలీసులకు లొంగిపోయిన నిఖిల్ నాయక, కేశవమూర్తి, కార్తిక్‌లకు ఈ హత్యతో ఎటువంటి సంబంధంలేదని విచారణలో గుర్తించి వారిని పోలీసులు ముందే విడుదల చేశారు. ఇక ఇప్పటికే అదుపులోకి తీసుకున్న 17 మందిలో కొందరు నిందితుల దుస్తులపై రేణుకాస్వామి రక్తపు మరకలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇక హత్య సమయంలో దర్శన్ వాడిన దుస్తులు, బూట్లు, డబ్బు మొత్తం రికవరీ చేసినట్లు అధికారులు తెలిపారు.



## తెలుగుశక్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా గురువారం ముగ్గురు ఉపాధ్యాయులకు తెలుగుశక్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. 95సం.ల వయసులో కూడా విద్యాబోధన చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మ, నారీశక్తి అవార్డు గ్రహీత ప్రొఫెసర్ నేతుపతి ప్రసన్న, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత పిల్లా నిర్మలను ఘనంగా సత్కరించారు. తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని విద్యలు ఉన్నప్పటికీ గురువు లేనిదే ఏ విద్య కూడా పరిపూర్ణం కాదన్నారు. ప్రొఫెసర్ శాంతమ్మను సత్కరించడం ద్వారా మొత్తం ఉపాధ్యాయ లోకాన్ని సత్కరించానన్నారు. ఆమెకు త్వరితగతిన పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేయాల్సి ఉందన్నారు.

## ఏఐ డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను పరిచయం చేసిన సామ్‌సంగ్

ఆరిలోవ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

భారతదేశంలో తమ కొత్త బెస్పోక్ ఏఐ డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్ సిరీస్‌ను ఆవిష్కరించింది. బెస్పోక్ డిజైన్, స్మార్ట్ థింగ్స్ ఏఐ ఎనర్జీ మోడ్, స్మార్ట్ థింగ్స్ హోమ్ కేర్, స్మార్ట్ ఫార్వర్డ్, కన్వర్టిబుల్ 5-ఇన్ 1, ట్విన్ కూలింగ్ ప్లస్ యాక్టివ్ ఫ్రెష్ ఫిల్టర్ ప్లస్ వంటి అధునాతన ఏఐ ఫీచర్లతో, ఈ కొత్త శ్రేణి భారతీయ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. సామ్‌సంగ్ బెస్పోక్ ఏఐ డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్ సిరీస్ బ్లాక్ గ్లాస్, బ్లాక్ మ్యాట్, ల్యాక్ బ్లాక్, ఎలిగెంట్ ఐనాక్స్, రెఫైన్డ్ ఐనాక్స్ వంటి ఆకర్షణీయమైన గ్లాస్, స్టీల్ ఫినిష్‌లలో అందుబాటులో ఉంటుందన్నారు.



## వరద బాధితులకు సెంచరీ క్లబ్ చేయూత

ఆరిలోవ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

విజయవాడలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఈ పరిస్థితిలో అనేక కాలనీలలో ప్రజలు, చిన్నారులు, వృద్ధులు భోజన సౌకర్యం లేక అల్లాడిపోతున్నారని వార్తలు వెలువడుతున్న తరుణంలో తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలనే ఆలోచనతో ఐబిపి సెంచరీ క్లబ్ వారు రూ.10,00116 చెక్కును ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వరద సహాయనిధికి అందజేయాలని జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ కార్యాలయం వద్ద తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబుకు చెక్కును అందజేసి చేయూతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సెంచరీ క్లబ్ కార్యదర్శి శ్రీవాసిరెడ్డి శ్రీమంత్, ఉపాధ్యక్షులు ఎంవి. శర్మ, కోశాధికారి వైబి రమేష్ ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శంకర్‌ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ

మధురవాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



నాయుడుతోటలోని శంకర్‌ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం నేత్రదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్నియా విభాగాధిపతి డా.నస్రీన్ ఆధ్వర్యంలో డాక్టర్లు, ఉద్యోగులు, విద్యార్థులు, ఆసుపత్రి నుంచి వేపగుంట వరకు ఆసుపత్రి ర్యాలీ జరిగింది. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా నేత్రదానం ఆవశ్యకతపై ప్రజల్లో ఉన్న అపోహాలను తొలగించాలని ప్లె కార్డును ప్రదర్శించారు ఈ 15రోజులు ఆసుపత్రిలోని రోగులకు నేత్రదానంపై అవగాహన నిర్వహించారు. ఆసుపత్రి డిజియం కె బంగార్రాజు తెలిపారు. ఏసిపి (వెస్ట్) అన్నెపు నర్సింహమూర్తి, ధన్య వాదాలు తెలియజేశారు. డా.నస్రీన్, హెచ్ఒడి కార్నియా, కెవి వేణుగోపాల్ డిజియం, సీనియర్ ఉద్యోగులు డాక్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఏపీ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఏపీ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కొత్తగా ఏర్పాటయింది. అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మైలపల్లి లక్ష్మణరావు, కొత్త కార్యవర్గం బాధ్యతలు చేపట్టింది. ప్రధాన కార్యదర్శిగా సురపతి నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా గరికిన పరశురాముడు, వాసుపల్లి రాజు, బడే అప్పన్న, పుక్కళ్ళ ఈశ్వరరావు, తోట సత్యరాజులు, మట్టా రాజు, కారి ఆప్పారావు, కోనాడ చిన్న కార్యదర్శులుగా మేరుగు ధనరాజు, వాసుపల్లి ఎల్లారావు, మన్నం బాలజీ, రామారావు, మసేను, శ్రీను, గురుప్రసాద్, కోలా ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శులుగా అమరకోండ, రాము, బొడ్డు అప్పన్న, చెళ్లపల్లి సత్తిరాజులు, రాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా గణగళ్ళ రాజేష్, కోశాధికారిగా అర్జెళ్ళ చిన్ని సంయుక్త కోశాధికారులు గా బడే అనీల్ లండా ఉమాపతిలు బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్యక్షులు పిసి అప్పారావు ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, కోలా గురువులు, పేర్ల విజయ్‌చందర్ సమక్షంలో కొత్త కార్యవర్గం బాధ్యతలు చేపట్టింది. అనంతరం ఘనంగా సన్మానించారు.


### IndusInd Bank ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

నెం.1-10-72, 3వ అంతస్తు, అశోక జనార్ధన ఛాంబర్స్, బేగంపేట్, హైదరాబాద్-500 016, ఫోన్ : (040) 40916229

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టము)లోని సెక్షన్ 13(2) క్రింద ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ వారు ఒక నోటీసు జారీ చేసినట్లు గమనించగలరు. సదరు నోటీసును తిరుగు రశీదుతో కూడా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీ చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా పోస్టాఫీస్ ద్వారా మాకు తిరిగి వచ్చినవి. అందుకు ప్రత్యామ్నాయ సేవలుగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(8) & 13(13)తో చదవబడుతూ చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం నోటీసులోని విషయములను ప్రచురించినారు. రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, రావలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లయిమ్ చేసిన మొత్తము వంటి వివరములు ఈ క్రింద తెలియజేయబడినవి.

**రుణగ్రహీత పేరు మరియు చిరునామా: (1) గ్రంధి భాస్కరరావు తండ్రి గ్రంధి నీలాచలం,** నెం. 5-98, శ్రీకాకుళం రోడ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురుగా, సారధి గ్రామం, రాజం మండలం, జీఎంఆర్ నగర్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్- 532127. **(2) గ్రంధి మోహన్ రావు, తండ్రి గ్రంధి నీలాచలం,** ఇ.నం. 7-4- 143/1, రాధా కృష్ణ నగర్ కాలనీ, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-531001. **(3) ఎస్. రఘునాథ గుప్తా, తండ్రి ఎస్. అప్పలనరసింహులు లేట్,** ఇ.నెం. 8-2-16, చీపురుపల్లి రోడ్, రాజం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532127. **(4) మెస్సర్స్ ఆదర్శ్ గ్లోబల్ ట్రేడ్స్ & సర్వీసెస్ ప్రై.లి.,** ప్రతినిధిగా దాని మేనేజింగ్ డైరెక్టర్ గ్రంధి భాస్కరరావు నం. 8-2-293/కె/49, ప్లాట్ నెం. 9, 2వ అంతస్తు, కమలాపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073 **మరియు (4) మెస్సర్స్ ఆదర్శ్ గ్లోబల్ ట్రేడ్స్ & సర్వీసెస్ ప్రై.లి.,** ప్రతినిధిగా దాని మేనేజింగ్ డైరెక్టర్, గ్రంధి భాస్కరరావు, ఇ.నెం. 5-98, శ్రీకాకుళం రోడ్, సారధి రాజం, జీఎంఆర్ నగర్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532127. **(5) మెస్సర్స్ హీరో వైర్ టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రతినిధిగా దాని మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రఘునాథ గుప్తా, స్ట్రీట్ నెం. 1, ప్లాట్ నెం.18, సాగర్ సొసైటీ, రోడ్ నెం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 **మరియు (5) మెస్సర్స్ హీరో వైర్ టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రతినిధిగా దాని మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రఘునాధ గుప్తా, అంతకపల్లి గ్రామం, రాజం- 532 127, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ **మరియు (5) మెస్సర్స్ హీరో వైర్ టెక్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ప్రతినిధిగా మేనేజింగ్ డైరెక్టర్, ఎస్. రఘునాధ గుప్తా, ఇ.నం. 8-216, చీపురుపల్లి రోడ్, రాజం, జీఎంఆర్ నగర్, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ -532 127 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది: 31.07.2024** నాటికి మంజూరు నిబంధనల ప్రకారం **రూ. 1,91,26,760.43/- (రూపాయలు ఒక కోటి తొంభై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల ఏడు వందల అరవై మరియు పైసలు నలభై మూడు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఇతర ధరలు, చార్జీలు మరియు వ్యయములతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా బ్యాంక్‌కు తిరిగి చెల్లించమని కోరడమైనది. క్రింద తెలిపిన ఆస్తులను బ్యాంకు బకాయిలకు సంబంధించి సెక్యూర్ చేసినారు.

మంజూరు చేసిన సదుపాయముల వివరములు/ వివరణ

| క్ర.సం. | సదుపాయ స్వభావముతో రుణ ఖాతా నెం.లు | బకాయి (రూ.లక్షలలో) |
|---|---|---|
| 1. | అగ్రి ఓవర్ డ్రాఫ్ట్, లోన్ ఖాతా నెం. 618000009248 | 100.00 |
| 2. | అగ్రి టర్మ్ లోన్ ఖాతా నెం. 508003455952 | 200.00 |
| | మొత్తం | 300.00 |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరములు:** (తనఖా ఆస్తులు) భూమి నుండి వచ్చిన లేదా మరియు స్టాండింగ్ పంటలు/ చెట్లు మరియు దాని ఉత్పత్తులపై మొదటి మరియు ప్రత్యేకమైన ఛార్జ్.

**షెడ్యూల్ ఆస్తులు: ఆస్తి నెం.1: శ్రీ గ్రంధి భాస్కర్ రావు పేరున సేల్ సర్టిఫికెట్ నెం. 6013 ఆఫ్ 2016, తేది: 21.10.2016:** ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధురవాడ గ్రామంలోని సర్వే నెం. 361చే కవర్‌చేయబడి దానిపై పట్టా నెం. 720 గల ఆర్‌సి నెం. 24, తేది: 26.05.1972 ప్రకారం మధురవాడ పంచాయితీచే ఆమోదించబడి మరియు 800 చ.గ.లు లేదా 668.904 చ.మీ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం.లు 108, 109 మరియు 110 (266.66×3) గల ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 107, **పడమర:** ప్లాట్ నెం. 111, **దక్షిణం:** ప్లాట్ నెం.లు 101, 102 మరియు 103, **ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు నుండి పడమర: (40'×3) 120 అడుగులు లేదా 36.57 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం: 60 అడుగులు లేదా 18.28 మీటర్లు. దానిపై నిర్మించబడిన/నిర్మించబోయే భవనాలు మరియు కట్టడాలు మరియు దాని అనుబంధంగా ఉన్న ఫిట్టింగ్స్‌తో పాటు.

**ఆస్తి నెం.2: శ్రీ గ్రంధి భాస్కర్ రావు పేరున సేల్ సర్టిఫికెట్ నెం. 6014 ఆఫ్ 2016, తేది: 21.10.2016:** ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మధురవాడ గ్రామంలోని సర్వే నెం. 361చే కవర్‌చేయబడి దానిపై పట్టా నెం. 720 గల ఆర్‌సి నెం. 24, తేది: 26.05.1972 ప్రకారం మధురవాడ పంచాయితీచే ఆమోదించబడి మరియు 1066.64 చ.గ.లు లేదా 891.849 చ.మీ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం.లు 101, 102, 103 మరియు 104 (266.66×4) గల ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 105, **పడమర:** ప్లాట్ నెం. 100, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 107, 108, 109 మరియు 110. **కొలతలు:** తూర్పు నుండి పడమర: (40'×4) 160 అడుగులు లేదా 48.76 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం: 60 అడుగులు లేదా 18.28 మీటర్లు. దానిపై నిర్మించబడిన/నిర్మించబోయే భవనాలు మరియు కట్టడాలు మరియు దాని అనుబంధంగా ఉన్న ఫిట్టింగ్స్‌తో పాటు.

**ఆస్తి నెం.3: శ్రీ గ్రంధి భాస్కర్ రావు పేరున సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 415 ఆఫ్ 2017, తేది: 10.03.2017:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అమీర్‌పేట వద్ద గల మున్సిపల్ నెం. 7-1-205/2/1, 7-1-205/2/3 మరియు ఇ.నెం. 7-1-205/4 భాగము కలిగిన ఆవరణలో 60 గజాల భూమి అవిభాజ్యవాటాతో పాటు సెల్లార్‌లో 100 చ.అ.ల విస్తీర్ణము గల ఒక కార్ పార్కింగ్ స్థలముతో పాటు 2100 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) ప్లింత్ ఏరియా గల కె.వి.ఆర్. ఎన్‌క్లేవ్‌గా పిలువబడే భవనములోని 3వ అంతస్తులో ఎంసిహెచ్ నెం. 7-1-205/2/3/303 గల ఫ్లాట్ నెం. 303 యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము, **తూర్పు:** ఖాళీ ప్రదేశము, **పడమర:** ఫ్లాట్ నెం. 302.

| రుణము యొక్క వివరములు | రావలసిన అసలు | రావలసిన వడ్డీ కలిపి | మొత్తం (రూ. లలో) |
|---|---|---|---|
| ఓవర్ డ్రాఫ్ట్ | రూ. 99,92,794.00 | రూ.17,67,879.00 | రూ. 1,17,60,673.00 |
| టర్మ్ లోన్ | రూ. 57,67,619.99 | రూ. 15,98,467.44 | రూ. 73,66,087.43 |
| | | మొత్తం | రూ. 1,91,26,760.43 |

మొత్తం రావలసిన బకాయి తేది: 31.07.2024 నాటికి రూ. 1,91,26,760.43/- (రూపాయలు ఒక కోటి తొంభై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల ఏడు వందల అరవై మరియు పైసలు నలభై మూడు మాత్రమే) + డాక్యుమెంటు రేటు ప్రకారం తేది : 01.08.2024 నుండి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయములు అదనము.

తేది: 19.08.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్


## మీషో సీజనల్ ఉద్యోగ అవకాశాలు ప్రారంభం

ఆరిలోవ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

పండుగ సీజన్‌కు ముందు, భారతదేశంలోని ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో తన విక్రేత, లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లో 8.5 లక్షల కాలానుగుణ ఉద్యోగ అవకాశాలను ప్రారంభించనున్నట్లు ప్రకటించిందని సంస్థ మీద ప్రతినిధి తెలిపారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే కాలానుగుణ ఉద్యోగాలతో 70శాతం పెరుగుదలను సూచిస్తుందని ఈ సంవత్సరం, మీషో అమ్మకందారులు పండుగ సీజన్‌లో వారి అవసరాలలో భాగంగా 5లక్షల మంది సీజనల్ కార్మికులను నియమించుకున్నారన్నారు. సార్టింగ్, తయారీ, ప్యాకేజింగ్‌తో సహా వివిధ సామర్థ్యాలలో వారిని సన్నద్ధం చేయడానికి వారు చిన్న, సమగ్రమైన శిక్షణా సెషన్‌లు అందజేస్తున్నారన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఏపీ ఈపీ డీ సీ ఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2 పరిధిలో ఎన్ఎస్‌టిఎల్ సెక్షన్‌లో గల ఎన్ఏడిసబ్ స్టేషన్ 11కేవి ఫీడర్ విద్యుత్తు లైన్ల మరమ్మత్తుల దృష్ట్యా నిర్వాహణ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జోన్-2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఎన్ఎస్‌టిఎల్ సెక్షన్ పరిధిలోగల ఎన్ఏడి జంక్షన్ చుట్టూ ప్రక్కల గల సాకేత పురం, రెల్లి వీధి, వినోద్ నగర్ విమాననగర్, కాకాని నగర్, ఎన్ఏడికె నగర్, మసీద్ ప్రాంతం చర్చ్ ఏరియా వంటి శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

## ఉపాధి హామీ పథకం విఆర్‌పిలపై ఫిర్యాదుల పర్వం

7వ పేజీ తరువాయి..

కొడుతున్నారని లేఖ ద్వారా తెలియజేశారు. పాత వీఆర్‌పిలను తొలగించి కొత్త వాళ్లను నియమించేలా ఫిర్యాదు చేయడం జరిగింది. గ్రామంలోని మేజర్ పంచాయతీలో కూడా 350నుంచి 400మంది కూలీలు ఉండడం కష్టం మండలంలో చాలా పంచాయతీలలో 150 మించి ఉపాధి హామీ పథకం కూలీలు వుండడం లేదు ఇదంతా ఫిర్యాదులు అందినా విఆర్‌పిలు ధ్వజమెత్తుతున్నారు. నిజానిజాలను తెలుసుకోకుండా అధికారులు ప్రభుత్వ విచారణకు ఆదేశించడం తగదని విఆర్‌పిలు ఆందోళన చెందుతున్నారు. బాబు వస్తే జాబు వస్తుంది అనే ఆశించారు. కానీ బాబు వస్తే వున్నఉద్యోగాలు పోయే చందగా వుంది. ఉద్యోగులను తొలగించేందుకు ప్రభుత్వం పన్నిన కుట్రగా ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వమే కావాలని ఇలాంటి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇదిలా వుంటే న్యాయంగా పనిచేస్తున్న విఆర్‌పిలకు ఏ నాయకుల మద్దతు లభించకపోవడంతో తమని కాపాడాలని తాముసక్రమంగా విధులు నిర్వహిస్తున్నామని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధ్యాపకులను సత్కరిస్తూ మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు గాది శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గొప్ప మనస్సు వెనుక వారిని విశ్వసించే ఉపాధ్యాయుడు ఉంటాడు, గురుబ్రహ్మ గురువిష్ణు, గురుదేవో మహేశ్వర: గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీగురవేనమః అనే సుప్రసిద్ధ నినాదాన్ని ఆయన స్మరించుకుంటూ భారతదేశ రెండవ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని విజ్ఞానాన్ని అందించడమే కాకుండా సవాళ్లద్వారా మనల్ని ప్రోత్సహిస్తూ మన విజయాలను సంబరాలను చేసుకుంటూ మనలోని ఉత్తమమైన వాటిని సాధించేలా స్ఫూర్తిని ఇస్తారని అన్నారు. భవిష్యత్తును రూపొందించడంలో మన ఎదుగుదలను పెంపొందించడంలో కృషి చేసిన ఉపాధ్యాయలను గౌరవించడానికి ఒక ప్రత్యేకమైన రోజు ఒక అవకాశం అని ఆయన కోరారు. అధ్యాపకులను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. సాఫ్ట్‌వేర్ సంస్థ మేనేజర్ వరద రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల దినోత్సవం మా ఉపాధ్యాయుల అంకితభావం, మా విద్యకు అందించిన కృషికి వారిని గౌరవించడానికి, అభినందించడానికి ఒక ప్రత్యేక రోజు. ఉపాధ్యాయ దినోత్సవం విద్య ప్రాముఖ్యతను మన జీవితాలపై దాని సానుకూల ప్రభావాన్ని గుర్తుచేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో మా ఫ్యాకల్టీ మొత్తం పరిశ్రమలో అనుభవజ్ఞులని విద్యార్థులకు బోధించే సమయంలో మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న సాంకేతికతలపై దృష్టి సారిస్తారని ఆయనఅన్నారు. అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## రావణాపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీరు విడుదల

గొలుగొండ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

రావణపల్లి రిజర్వాయర్ నుంచి సాగుకోసం నీటిని విడుదల చేసిన నరీసపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మండలంలో ఉన్న రావణాపల్లి రిజర్వాయర్ నుంచి సుమారు 3వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు గురువారం నీటిని వదిలారు. రాజేష్ మాట్లాడుతూ ఈరిజర్వాయర్ కింద 3వలే ఎకరాలు సాగుతుందని పంట కాలువలకు కూడా కొంత మేరకు తన తండ్రి అయిన పాత్రుడు మంత్రిగా ఉన్నప్పుడు సిమెంట్ కాలువలుగా నిర్మాణం జరిగిందన్నారు. మరమ్మత్తుకు గురైన గేటు స్థానంలో త్వరలోనే కొత్త గేటును అమర్చేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇప్పటికే అధికారులను ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్లో నీటిమట్టం 3508అడుగులుగా ఉందని సాగుకు సరిపడే నీరు రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. 215వరకు నీటిని అధికారులు సాగుకు అందిస్తారని తెలియజేశారు. రావణా పల్లి రిజర్వాయర్ అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వం అదికారంలో ఉన్నప్పుడే జరుగుతూ వచ్చిందని గతంలో కోటి రూపాయలు వ్యాయామంతో పూడికతీత పనులు కూడా నిర్వహించారన్నారు. ఇటీవలే కుడి కాలువ మదు వద్ద ఏర్పడిన సొరంగాన్ని అత్యవసరంగా ముగించడం జరిగిందని అన్నారు. శాశ్వతంగా రిజర్వాయర్ గట్టు ప్రతిష్టతకు పూర్తిస్థాయి ప్రణాళికతో సపోర్ట్ వాళ్ళు నిర్మిస్తామని పేర్కొన్నారు. రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. కౌన్సిలర్ ధనిమిరెడ్డి మదు, మండలపార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్‌నాయకులు, చిటికెల సాంబమూర్తి, సర్పంచ్ కొల్లు సత్యనారాయణ మండల టీడీపీ పార్టీ యూత్ అధ్యక్షుడు కర్రి నాయుడు, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు ఇరిగేషన్ అధికారి సూర్య, రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కి 21.87లక్షల విరాళం

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

విజయవాడ వరద బాధితుల సహాయార్థం విశాఖపట్నంలోని వాల్తేరు క్లబ్ సభ్యులు ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని వివిధ విద్యాసంస్థలు కలిసి రూ.21,87,116 విరాళం ప్రకటించాయి. ఈమేరకు సంబందిత చెక్కులను విశాఖ ఎంపీ శ్రీభరత్, ఇతర తెదేపా నేతలు, వాల్తేరు క్లబ్ సభ్యులు జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, తన ఛాంబర్లో కలిసి అందజేశారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, తెదేపా నేతలు గండి బాబ్జీ, పట్టాభిరాం, గొంప కృష్ణ, వాల్తేరు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తమ విరాళలు అందిజేసిన వారు వాల్తేర్ క్లబ్ 10లక్షలు, శ్రీతిరుమల ఎడ్యుకేషనల్ సొసైటీ,6వేలు, మదర్‌థెరిసా ఎడ్యుకేష నల్ సొసైటీ 6వేలు, ఎం.మంగరాజు, 25వేలు, శ్రీభవానీ షాపింగ్ మాల్ 25వేలు, ఎస్‌వి డిగ్రీ అండ్ పిజి కాలేజ్ 1లక్ష, శ్రీ గౌరివిద్యానికేతన్ 5వేలు, శ్రీకృష్ణఎడ్యుకేషనల్ సొసైటీ 5వేలు, సాంతిసాహు 5వేలు, శ్రీ షిర్డిసాయిఎడ్యుకేషనల్ సొసైటీ 5వేలు, ఐబిపి సెంచరిక్లబ్ రూ.10వేల 116 డి.గంగరాజు 5వేలు, మొత్తం రూ.21,87,116 చెక్కును అందజేశారు.



## జాయింట్ కమాండర్స్ కన్ఫరెన్స్‌లో పాల్గొన్న రక్షణమంత్రి

విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నోలో జాయింట్ కమాండ్స్ కాన్ఫరెన్స్ 2వ రోజు భారత సాయుధ దళాల అత్యున్నత నాయకత్వాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ ప్రయో జనాలను పరిరక్షించడంలో ఆత్మనిర్బర్ భారత్ దృష్టిని సాకారం చేయడంలో వారి అమూల్యమైన సహకారాన్ని ఆయన తెలిపారు. రక్షణ మంత్రి ఈ గ్రంధాలయంతోపాటు ఈ మ్యూజియంతో సహ ఎనిమిది వినూత్న అప్లికేషన్‌లను ఆయన ప్రారంభించారు. ట్రై సర్వీస్‌ల మధ్య సమ్మేళనాన్ని తీసుకువచ్చింది. అతను కలోనియల్ ప్రాక్టీసెస్ అండ్ ది ఆర్మ్డ్ ఫోర్సెస్, ఎరిప్యూపై ఒక ప్రచురణను కూడా విడుదల చేశారు.



## సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

శ్రీ సంపత్ వినాయగర్ ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గత 33 రోజులకు గాను రూ.20లక్షల 46వేల 248 వచ్చాయని ఆలయ సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వహణాధికారిని కె.శిరీషా తెలిపారు. వీటితోపాటు 8.300 మిల్లీ గ్రాముల బంగారం, వెండి 177.600 మిల్లీగ్రాములు, యుఎస్‌ఏ డాలర్స్-154, ఇంగ్లాండ్ పౌండ్స్-350,సింగపూర్ డాలర్స్-14, యుఎఈ ధీరమ్-55 చెక్‌లు-111 వచ్చినట్లు ఆమె తెలిపారు. ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టీఆర్ చోళన్, శిజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యుఉ దేవా దాయ ధర్మాదాయశాఖ తనిఖీదారులుగా టి.రాజగోపాల్ రెడ్డితోపాటు సిబ్బంది డి.ఎస్ ప్రసాద్, జి.గోవిందరెడ్డి పాల్గొన్నారు.

## సంపత్ వినాయగర్ ఆలయంలో వినాయకుని మహోత్సవాలు

7వ పేజీ తరువాయి..

మహోత్సవాలలో భాగంగా ప్రతీ రోజు ఉదయం 4గంటల నుంచి 6గంటల వరకు గణపతి హెూమం, 7గంటల నుంచి 11గంటల వరక నాదస్వర కచేరి, 7నుంచి 11గంటల వరకు ఉభయదాతలచే ప్రత్యేక అభిషేకములు, 10గంటల నుంచి 12గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 5నుంచి 11గంటల వరకు సర్వదర్శనము, మధ్యాహ్నం నారాయణసేవ, సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు నాదస్వార కచేరి, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగములు, అనంతరం ప్రత్యేక అలంకారములతో స్వామి వారి సర్వదర్శనము, రాత్రికి హారతి, ప్రసాద వితరణ, భక్తులు అభిషేకం చేయించుకోదలచిన వారు ముందుగా రుసుము రూ.2,500 చెల్లించి తమ గోత్రనామములు నమోదు చేయెంచుకొని తగ రశీదు పొందగలరు అని దేవాలయం కార్యనిర్వాహణాధికారిని కె శిరీష వివరాలు తెలిపారు.




## విద్యార్థుల డబ్బులు తిరిగి ఇచ్చేస్తున్న తేగాడ మోడల్ స్కూల్

కసింకోట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

వార్త దినపత్రిక తేగాడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు ధోరణి అనే కథనం ప్రచురితం ఆయన విషయం తెలిసిందే. పాఠశాలలోని విద్యార్థుల వద్ద నుంచి కొంత సొమ్ము వసూలు చేసినట్టు ఆరోపణలో ఎదుర్కొంటున్న నేపథ్యంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గురువారం విద్యార్థులకు ఫోన్ చేసి వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చేస్తుంది. ప్రిన్సిపాల్ వ్యవహారంపై కూటమి నాయకులు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యాశాఖ అధికారులను పిలిచి ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలని ఆదేశించినట్టు తెలిసింది.



## వివేకానంద సంస్థలో వినాయక ప్రతిమల పంపిణి

జగదాంబ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాహాస్పిటల్ అధినేత డాక్టర్.పి.రమణమూర్తి సహకారంతో 500 మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేస్తున్నారు. ఈ ఏడాది కూడా మట్టిప్రతిమల పంపిణి కార్యక్రమాన్నిచేపట్టామని ముఖ్యఅతిధిగా కళా ఆసుపత్రి అధినేత రమణమూర్తి హాజరై వినాయక మట్టిప్రతిమలను అందచేశారన్నారు. డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూరంగు ప్రతిమలు వాడటం వలన రసాయనాలు నీటిలో కలిసి పర్యావరణం కలుషితమౌతుందన్నారు. అంతేకాకుండా అనేక వ్యాధులకు దారితీస్తుందన్నారు. 'మట్టి విగ్రహాలను వాడుదాం- పర్యావరణాన్ని కాపాడుదాం' అని వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో టి.కృష్ణ, సంస్థ సభ్యులు ఈశ్వరరావు, నల్లరాజు, దానయ్య సత్యనారాయణ, ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సుదర్శన్ పట్నాయక్

మధురవాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు బలచెరువు పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు జిటివి సుదర్శన్ పట్నాయక్ దక్కింది. గురువారంవెంకోజీపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి అవార్డు ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరింధ్రప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ శాసనసభ్యులు రామకృష్ణబాబు చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు.



## 8న క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సిన్ శిబిరం

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

8నతేదీ ఉదయం 11గంటలకు ఏవిఎన్ కళాశాల ఎదురుగా 37వవార్డు సచివాలయం హెచ్పీవీ వ్యాక్సిన్ బూస్టర్ శిబిరం నిర్వహిస్తున్నట్లు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డా.షిరీన్ రెహమాన్ తెలిపారు. 9నుంచి 14ఏళ్లలోపు బాలలకు హెచ్పీవీ మొదటి డోసు వేసామని, రెండో డోసు వేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ, గౌరవ అతిధిగా కెజీహెచ్ రేడియోషన్ ఆంకాలజీ విభాగాధిపతి డా.పాండురంగ కుమారి, హాజరవుతున్నట్లు తెలిపారు. ఈబూస్టర్ డోస్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాలు క్యాన్సర్ మహమ్మారి నియంత్రణ నేపథ్యంలో తాము శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. బాల్యంలో ఈ డోస్ వేయడం వల్ల వారు పెద్దయ్యాక క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశాలు పెద్దగా ఉండవని ప్రతీ తల్లితండ్రి తమ పిల్లలకు అవసరమని డా.షిరీన్‌రహమాన్ తెలిపారు.

## జీ తెలుగు వినాయక చవితి సంబరాలు

ఆరిలోవ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఫిక్షన్, నాన్-ఫిక్షన్ షోలతో తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఈ పండుగల వేళ రెట్టింపు వినోదంతో అలరించేందుకు వినాయక చవితికి మరో సరికొత్త కార్యక్రమాన్ని అందించేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. అలనాటి తారలు రాధ, రాధిక ముఖ్య అతిధులుగా సందడి చేసిన జీ తెలుగు మెగా సంబరం త్రిబుల్ ఆర్ గణేశా అని, నటీనటులు, ముఖ్య అతిధులు సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిన వినాయక చవితి వేడుక త్రిబుల్ ఆర్ గణేశా ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. జీ తెలుగు నటీనటులు అందరూ కలిసి ఈ వినాయక చవితిని ప్రత్యేకంగా జరుపుకోనున్నారని, రాధ, రాధిక గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వేడుక ఆద్యంతం మనసును హత్తుకునే ప్రదర్శనలు, కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో సరదాగా సాగిందన్నారు. ఆటపాటలతో పాటు, ఆకట్టుకునే స్కిట్‌తో డ్రామా జూనియర్స్ పిల్లల ప్రదర్శన ప్రేక్షకులను అలరిస్తుందని జీ తెలుగు పాపులర్ రియాలిటీ షో బ్రతుకు జట్కా బండిని ఈ వేదికపై మరోసారి ప్రేక్షకులకు అందించారన్నారు.

## విజయవాడ వరదబాధితులకు ఆర్థిక సహాయం

-లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఇటీవల భారీ వర్షాలకు ఏపీలోని కృష్ణ జిల్లాలకు అపార నష్టం వాటిల్లిందని ముఖ్యంగా విజయవాడ నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా సహాయక చర్యలు చేపట్టిన నేపథ్యంలో లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మానవతా సహాయంగా రూ.2లక్షల రూపాయలు విరాళం ముఖ్యమంత్రి సహాయ నిధికి విశాఖ ఎంపీ ఎం శ్రీభరత్‌కి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో లారీ ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కేపిఎన్ మూర్తి, అధ్యక్షుడు పి.లక్ష్మీనారాయణ కార్యదర్శి కె అర్జున రావు, వ్యవస్థాపక సభ్యులు ఎం బాబీరాజు పాల్గొన్నారు.

## క్రిస్టల్ 4కే డైనమిక్ టీవీని ప్రవేశపెట్టిన సాంసంగ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్ నేడు క్రిస్టల్ 4కె డైనమిక్ టీవిని ప్రారంభోత్సవంతో పరిచయం చేసింది. సిరీస్ వీక్షకుల అనుభవాన్ని అనేక పోస్టుల ద్వారా మెరుగుపరుస్తుంది ఇది గృహ వినోదం కొత్త శకాన్ని వీక్షించడానికివీలు కల్పిస్తుందని శామ్‌సంగ్ విజివల్ డిస్‌ప్లే డైరెక్టర్ విప్లేష్ డాంగ్ అన్నారు టీవీ 4కె అప్‌స్కేలింగ్ ఎయిర్‌స్రిమ్ డిజైన్ డైనమిక్ క్రిస్టల్ కలర్ మల్టీ వాయిస్ అసిస్టెంట్ క్యూ సింఫనీ క్రిస్టల్ ప్రాసెసర్ 4కే వంటి ఆధునాతన సాంకేతికతతో పాటు లైఫ్‌లైక్ విజువల్స్ అందించడం కొరకు ఇతర ఫీచర్లతో సహా వస్తుందన్నారు. దీని డైనమిక్ క్రిస్టల్ కలర్ టెక్నాలజీ రంగుల జీవితాల వైవిధ్యాల ను అందిస్తుందనీ వినియోగదారులు ప్రతి షేడ్ సూక్ష్మ వివరాలను కూడా చూడగలుగుతారని చెప్పారు.

## మళ్లీ గోదావరి ఉగ్రరూపం

చింతూరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టి కురుస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. గురువారం సాయంత్రం భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 45.50అడుగులకు చేరుకుంది. చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం 32 అడుగులు దాటింది. శబరి నదికి ఉపనదులైన సోకిలేరు, చంద్రవంక, చీకటి వాగు, కుయుగూరువాగు, అన్నవరం వాగు,రామవరం కాలువల్లోకి శబరి నీరు వెనక్కు ఎగబాగుతుంది. దాంతో వేలాది ఎకరాల్లో నాట్లువేసిన పంటభూములు నీటిమునిగిపోవటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. వేసిన నాట్లు కుళ్ళిపోతె మళ్ళి నారుతెచ్చుకోని నాట్లువేసే పరిస్దితి ఉండదు. వరదలను దృష్టిలో పెట్టుకోని ఎటు వంటి పరిస్దితి ఎదురైనా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటంతో పాటు ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు ఎటువంటి పరిస్దితి ఎదురైనా ఎదుర్కోనేందుకు అన్ని ప్రభుత్వశాఖ అధికారులు సిద్దంగా ఉండేలా చర్యలు చేపట్టారు. రహదారులు నీటమునగటంతో ప్రజలను అత్యవసర పరిస్దితిల్లో దాటవేయటానికి 15పడవలను అందుబాటులో ఉంచగా, మరో 45 బోట్లను అందుబాటులో ఉంచారు. చింతూరు ఐటిడిఎతో పాటు కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం, చింతూరు తహశీల్దార్ కార్యాలయాల్లోను కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి 24గం.లు పరిస్దితిని సమీక్షిస్తున్నారు. నీటమునిగిన ప్రాంతాలను చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్, రంపచోడవరం సబ్‌కలెక్టర్ కల్పశ్రీలు సందర్శించి తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## టికేర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అధిగమించాలనే దాని నిరంతర ప్రయత్నంలో భాగంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ కస్టమర్‌లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందిం చడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టికేర్‌ని పరిచయం చేసిందని టీకేయం ప్రతినిధిశబరి మనోహర్ తెలిపారు. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే టి కేర్ కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి దీర్ఘకాలిక సంబంధాలనుపెంపొందిచడానికి కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్ర మైన సేవలను అందిస్తుందన్నారు. టియాయిస్ విలువైన కస్టమర్‌కు బహుళ సేవా భాగాల ఎంపిక టి ఇన్స్పెక్ట్ ఉపయోగించిన కార్ల విక్రయం సమయంలో యూజ్డ్ కార్ల ఫైనాన్సింగ్ టి స్పర్శ్ ద్వారా గ్రామీణ ప్రాంతాలపై దృషి టిసెర్వ్‌తో మల్టీబ్రండ్ కార్ సర్వీస్ నెట్‌వర్క్ లాంటివి ఈకొత్త కార్యక్రమంపై టొయోటా కిర్లోస్కర్ మోటర్ చేపడుతుందని చెప్పారు.


### Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్

డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం-530001. ఫోన్ : 0891-2537792, 93245 17291. ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)**

దరఖాస్తుదారు-1 : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి.,
చిరునామా-1 : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., డి.నెం.50-121-20/1(12), ఫ్లాట్ నెం.2, 1వ అంతస్తు, టి ఎస్ నెం.9/4, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
చిరునామా-2 : లేదు, చిరునామా-3 : ఫ్యాక్టరీ చిరునామా : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., ప్లాట్ నెం.147, డి.నెం.1-88-26, సెక్టార్-4, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం-530017.
దరఖాస్తుదారు-2 : శ్రీ యార్లగడ్డ బాబు రాజేంద్ర ప్రసాద్ (మేనేజింగ్ డైరెక్టర్ మరియు మరణించిన కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని లేటు శ్రీమతి యార్లగడ్డ అరుణ కుమారి)
చిరునామా-1 : నివాసయోగ్యమైన చిరునామా : డి.నెం.50-121-20/1(12), ఫ్లాట్ నెం.2, 1వ అంతస్తు, టి ఎస్ నెం.9/4, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
చిరునామా-2 : ఆఫీస్ చిరునామా : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., డి.నెం.50-121-20/1(12), ఫ్లాట్ నెం.2, 1వ అంతస్తు, టి ఎస్ నెం.9/4, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
చిరునామా-3 : ఫ్యాక్టరీ చిరునామా : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., ప్లాట్ నెం. 147, డి.నెం.1-88-26, సెక్టార్-4, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం-530017.
దరఖాస్తుదారు-3 : శ్రీ యంపల్ల శ్రీనివాస్ రెడ్డి (కంపెనీ యొక్క డైరెక్టర్), తండ్రి. వై.ఆర్.రెడ్డి
చిరునామా-1 : నివాసయోగ్యమైన చిరునామా : ఫిల్మోర్స్, 2-3-18/17, గ్రౌండ్ ఫ్లోర్, తులసీనగర్ కాలనీ, గోల్నక, అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500013.
చిరునామా-2 : ఆఫీస్ చిరునామా : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., డి.నెం.50-121-20/1(12), ఫ్లాట్ నెం.2, 1వ అంతస్తు, టి ఎస్ నెం.9/4, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
చిరునామా-3 : ఫ్యాక్టరీ చిరునామా : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., ప్లాట్ నెం. 147, డి.నెం.1-88-26, సెక్టార్-4, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం-530017.
హామీదారు : శ్రీ యార్లగడ్డ శ్రీధర్ (హామీదారు మరియు మరణించిన కొల్లేటరల్ సెక్యూరిటీ యజమాని లేటు శ్రీమతి యార్లగడ్డ అరుణ కుమారి యొక్క చట్టరీత్యా వారసులు (కుమారుడు), తండ్రి. వై. బాబు రాజేంద్ర ప్రసాద్
చిరునామా-1 : నివాసయోగ్యమైన చిరునామా : తండ్రి. వై. బాబు రాజేంద్ర ప్రసాద్, ఫ్లాట్ నెం.ఎ, 607, 6వ అంతస్తు, అపర్ణ టవర్స్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500011.
చిరునామా-2 : ఆఫీస్ చిరునామా : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., డి.నెం.50-121-20/1(12), ఫ్లాట్ నెం.2, 1వ అంతస్తు, టి ఎస్ నెం.9/4, శేషు టవర్స్, బాలయ్య శాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
చిరునామా-3 : ఫ్యాక్టరీ చిరునామా : మెస్సర్స్ మహిత ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రై లి., ప్లాట్ నెం. 147, డి.నెం.1-88-26, సెక్టార్-4, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం-530017.

**విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీమతి లేటు యార్లగడ్డ అరుణ కుమారి గారికి చెందిన ఆస్తి విక్రయించుట**

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వాల్తేర్ బ్రాంచ్** వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం **తేది.10.11.2023** న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సర్వే నెం.ఎ నందు చెప్పబడిన స్థిరాస్తులను **తేది.13.02.2024** న స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్ చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

**షెడ్యూల్ ఆస్తుల వివరములు**

**(రిజిష్టర్డ్ అమ్మకం డీడ్ దస్తావేజు నెం.1505/2000 తేది.10.08.2000, ద్వారకానగర్ ఎస్ఆర్ఓ, ఆస్తి యజమాని : లేటు శ్రీమతి యార్లగడ్డ అరుణ కుమారి)**

విశాఖపట్నం యొక్క మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు ద్వారకానగర్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, బాలయ్య శాస్త్రి లే-అవుట్, అల్లిపురం గ్రామంలోని హద్దులు పెట్టబడిన ప్లాట్ నెం.20 మరియు వార్డు ఎం.30, పాత టి.ఎస్.నెం.18 మరియు కొత్త టి.ఎస్.నెం.9/4లోని మొత్తం విస్తీర్ణం 800 చ॥గ॥లు లేదా 668.90 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన భూమి విస్తీర్ణం 50 చ॥గ॥లు లేదా 41.80 చ॥మీ॥లులోని శేషు టవర్స్ అని పిలువబడే మొత్తం నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లోని ప్లింత్ ఏరియా 980 చ॥అ॥లుతో 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.2 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో **లేటు శ్రీమతి వై. అరుణ కుమారి గారికి** చెందినది. **స్థలం యొక్క హద్దులు : తూర్పు** : 40 అ॥ల రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.18, **పడమర** : ప్లాట్ నెం.18, **ఉత్తరం** : ప్లాట్ నెం.17. **ఫ్లాట్ యొక్క హద్దులు : తూర్పు** : మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.1, **దక్షిణం** : ఖాళీ స్థలం, **పడమర** : ఖాళీ స్థలం, **ఉత్తరం** : మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.3. **కార్ పార్కింగ్ యొక్క హద్దులు : తూర్పు** : కార్ పార్కింగ్ నెం.1, **దక్షిణం** : ఖాళీ స్థలం, **పడమర** : మెట్లు, **ఉత్తరం** : దారి

తేది : 02.09.2024 అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెస్ రికవరీ బ్రాంచ్, విశాఖపట్నం



## రావణాపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీరు

● విడుదల చేసిన కౌన్సిలర్ చింతకాయల రాజేష్



6లో

## మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకలు



6లో

## ఉపాధి హామీ పథకం ..
# వీఆర్పీలపై ఫిర్యాదుల పర్వం

● ఇది కూటమి ప్రభుత్వం ఆట.. ఫీల్డ్ అసిసెంట్లపై వేటా

● ఆందోళనలో వీఆర్పీలు, తప్పుడు ఫిర్యాదులపై ప్రభుత్వ ఆదేశాలు తగదు అంటూ ధ్వజం

అనకాపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం కె. కోటపాడు మండలంలో గ్రామాలలో ఉపాధి హామీ పథకం విఆర్‌పిలపై గుర్తు తెలియని వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కి లేఖ రాయడం జిల్లాలో కలకలం రేపింది. కె. రతన్ రాజ్, కింతాడ గ్రామం కె.కోటపాడు మండలానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు లేఖ ద్వారా విధితమవుతుంది. పలానా పేరు గల వ్యక్తి కోసం ఆరా తీయగా గ్రామంలో అటువంటి ఎవరు లేనట్లు తెలుస్తోంది. ఈ లేఖ ఆధారంగా పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా నీటి యాజమాన్యసంస్థ సంచాలకులు ఇ.సందీప్‌కి కె.కోటపాడు మండలంలో విచారణకు ఆదేశించారు. లేఖలోని అంశాలను పరిశీలిస్తే ఒక్కొక్క పంచాయతీలో 350 నుంచి 400 మంది ఉపాధి హామీ కూలీల నుంచి రోజుకు 30 రూపాయల చొప్పున సంవత్సరానికి 43,20,000 రూపాయలు దోచుకునట్లు అలా అన్ని గ్రామాలలో కలిపి రూ. 4 నుంచి 5 కోట్లు వసూలు చేసి అధికారులకు కొంత సొమ్మును ముట్టచెప్పి ఉపాధి హామీ పథకం కూలీల పొట్ట – మిగతా 6లో



9లో

● క్రమక్రమంగా పెరుగుతున్న నీటిమట్టం

● లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

● ఏ క్షణంలోనైనా డ్యాం గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం

## ప్రమాదస్థాయికి ..
# జోలాపుట్టు రిజర్వాయర్

## సంపత్ వినాయగర్ ఆలయంలో
# వినాయకుని మహోత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఆశీలుమెట్ట వద్ద వేంచేసిన శ్రీసంపత్ వినాయగర్ దేవాలయలో వినాయక నవరాత్రి మహెూత్సములు ఈనెల 7వ తారీఖు నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఈ నవరాత్రుల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించబడును అలంకరణ వివరాలు 7వ తారీఖున శ్రీసంపత్ వినాయగర్, 8న శ్రీ బాలగణపి, 9న శ్రీస్కంద గణపతి, 10న శ్రీవీరగణపతి, 11న శ్రీ అశ్వవాహన గణపతి, 12న శ్రీవిద్యాగణపతి, 13న శ్రీయోగ సాప్తగణపతి, 14న శ్రీనర్తన గణపతి, 15న శ్రీఆర్ధనారీశ్వర గణపతి, ప్రత్యేక అలంకరణలో స్వామి వారు దర్శనము ఇవ్వనున్నారు. నవరాత్రుల – మిగతా 6లో



## సిఎంఆర్ఎఫ్‌కు రూ.21.87 లక్షల విరాళం



● ఎంపి శ్రీభరత్‌తో కలిసి కలెక్టర్‌కు చెక్కును అందజేసిన వాల్తేరు క్లబ్ సభ్యులు, విద్యాసంస్థల నిర్వాహకులు

6లో





నేటి వార్త సంచికతో వినాయక వ్రతకల్ప పుస్తకాన్ని ఉచితంగా అందుకోండి


## ఉపాధ్యాయుల పాత్ర కీలకం

● మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్

● భీమిలి వైసిపి కార్యాలయంలో విశ్రాంత టీచర్లకు ఘన సన్మానం



9లో

## వైద్యులకు అంకితభావం అవసరం

● సమావేశంలో అల్లూరి కలెక్టర్ దినేష్‌కుమార్



9లో



నగరంలో మత్స్య ఎగుమతులపై జరగనున్న జాతీయ స్థాయి సదస్సుకు విచ్చేసిన కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కి , పహాయ మంత్రి జార్జ్ కురియన్‌కి స్వాగతం పలుకుతున్న ఎంపి శ్రీభరత్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## విద్యార్థుల డబ్బులు తిరిగి ఇచ్చేస్తున్న
# తేగాడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్

వార్త ప్రభావం



6లో

# మళ్లీ గోదావరి ఉగ్రరూపం

● శబరి నది ఎగపోటుతో వాగుల్లోకి బ్యాక్ వాటర్

● చింతూరు - వి.ఆర్.పురం మధ్య రాకపోకలు బంద్

● నీటమునిగిన జాతీయ రహదారి ఎన్.హెచ్ - 326



6లో

## విజయవాడ ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా..
# జివిఎంసి సహాయక చర్యలు

● పాల్గొంటున్న కమిషనర్ సంపత్‌కుమార్

● బాధితులకు ఆహార పొట్లాలు, తాగునీరు పంపిణీ



8లో

## అరకులోయలో ఘనంగా గురుపూజ దినోత్సవం



**అరకులోయ, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

అరకులోయ మండలంలో గురువారం గురుపూజ దినోత్సవం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా స్థానిక ఏ పి హెచ్ స్కూల్లో యుటిఎఫ్, ఏ పి టి ఎఫ్, డి టి ఎఫ్, గిరిజన ఉద్యోగుల సంఘం తదితర శాఖల ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి చిట్టిబాబు, ఏపీటీఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు కె షేము, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె ధనుర్జయ, గిరిజన ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు జె సింహాచలం, ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు జి ఈశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎస్ నారాయణ, ఏ పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి గోపాల రావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జి విజయ, ఏపీటీఎఫ్ అధ్యక్షులు జి కొండబాబు, జి మోహన్ కుమార్, దయానిధి, ఎల్ బి కామేశ్వరరావు తదితరులు ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవం రోజున ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో తల్లి దండ్రుల తర్వాత స్థానం గురువులదేనన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు, త్రినాధరావు, భారతి రాణి లకు పుష్పగుచ్ఛాలు అందించి, దుస్సాలువాలతో సన్మానించారు. అలాగే మండలంలో మంచి ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకుని, అందరి మన్ననలు అందుకుని, పదవి విరమణ పొందిన మండలంలోని పానిరంగిని గ్రామానికి చెందిన దుర్గో మాస్టారు ను ఎంఈఓ లు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ టి డబ్ల్యూ ఓ మల్లికార్జునరావు, అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్ బి వెంకటేశ్వరరావు, వర్తక సంఘం నాయకులు కాపుగంటి కృష్ణారావు, బేతా రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మాధవధార, సెప్టెంబర్, 05,ప్రభాతవార్త**



సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తేదీ 5-9-2024 న ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమైనదిగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐసిక్క్ కెరీర్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం డైరెక్టర్లు అయిన శ్రీ కృష్ణ మోహన్ మరియు శ్రీ. సౌమ్యదీప్ చక్రవర్తి మరియు వృత్త శాస్త్ర విభాగం ఆచార్యులు శ్రీ. భద్రయ్య గారు విచ్చేసారు. కృష్ణ మోహన్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చాలా పెద్ద కలలు కనాలి అని, వాటిని సాకారం చేసుకోడానికి నిరంతరం కృషి చెయ్యాలని అన్నారు. సౌమ్యదీప్ చక్రవర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నీ అభివృద్ధి చేసుకోవాలని బేసిక్ ఇంగ్లీషు తప్పని సరిగా నేర్చుకోవాలని తమ కెరీర్ ను ఉన్నతంగా తీర్చిదిద్దు కోవాలని, రాధా కృష్ణ గారి జీవితం ఉపాధ్యాయులకు ఆదర్శమని, ఆయన ను ఉపాధ్యాయులు స్ఫూర్తి గా తీసుకోవాలని అన్నారు. భద్రయ్య గారు మాట్లాడుతూ భారతీయ సమాజం లో ఉపాధ్యాయులకు ప్రముఖ స్థానం ఉందని, తల్లి తండ్రి తరువాత స్థానం గురువుకిచ్చారు. గురువు లేని విద్య రాణించదని వక్కాణించారు. విద్యార్థుల నిజాయితీ జాతీయత భావాన్ని సమయపాలన ను, క్రమశిక్షణను అలవరచు కొనాలని అన్నారు. కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు గారు మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించాలని, వారిని నుంచి జ్ఞానాన్ని సముపార్జించాలని, తమ యొక్క భవిష్యత్తు ను చక్కగా తీర్చి దిద్దు కొనాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ వి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించాలని ఎందుకంటే ఉపాధ్యాయుడు జ్ఞానాన్ని ప్రసాదించడం తో పాటు మీకు అన్ని విధాలుగా మార్గ నిర్దేశం చేస్తారని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ గురువులు దైవం తో సమానమని వారి వలనే జ్ఞాన సముపార్జన చేయగలుగుతున్నామని అన్నారు. తరువాత గురువులపై గీతాలను ఆలపించి వారిని సగౌరవంగా సత్కరించారు.

## తగరపువలస జడ్పీహెచ్ హైస్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం



**భీమునిపట్నం సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఈ ప్రపంచంలో తల్లిదండ్రుల తర్వాత మనిషి జీవితంలో అతి ముఖ్యమైన వ్యక్తి గురువు ఆ గురువును సత్కరించుకోవడం మనకు దక్కిన అదృష్టం అవకాశం జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ యూత్ అధ్యక్షులు గోరే సదానంద ఆధ్వర్యంలో జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ తగరపువలస జడ్పీహెచ్ బాయ్స్ హైస్కూల్ జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్ బంగ్లామెట్ట ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. గోరే సదానంద మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత మనిషి జీవితం నడవడిక ముఖ్య కారణం మనిషి జీవితంలో ఎంత ఎత్తు ఎదగాలన్న గురువు పాత్ర చాలా ముఖ్యమైనది సెప్టెంబర్ ఐదు అనేది ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ఫస్ట్ వార్డులో ఉన్న గురువులను సత్కరించడం చాలా ఆనందంగా ఉంది ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు ,విశాఖ జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ ,సీనియర్ నాయకులు గోడే చంద్రశేఖర్, నరవ రామారావు, జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ ఉపాధ్యక్షులు దొంతల పైడిరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిల సుబ్బారావు, ఎస్సీ సెల్ సెక్రెటరీ తాటిపూడి అప్పలరాజు ,యూత్ ప్రధాన కార్యదర్శి దండి వెంకటేష్, సీనియర్ నాయకులు కొప్పల కృష్ణ ,గిడుతూరి శ్రీనివాసరావు, కోసూరు రాంబాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పచ్చకామెర్లుతో యువకుడు మృతి

**కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుజాత సాల్మన్**

**అరకులోయ, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ మండలము సి కాలని లో నివాసముంటున్న పడవల నరేంద్ర ( 34 ) గురువారం కేజీహెచ్ లో మృతి చెందారు. నరేంద్ర గత కొద్ది నెలలగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుజాత సాల్మన్, నరేంద్ర కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వివరాల్లోకి వెళితే నాగోల్ల అరకులోయ లో సెల్ మెకానిక్ గా పనిచేస్తూ తన భార్య రాజేశ్వరి, కుమారుడు వృద్ధాప్యములో ఉన్న తల్లి తండ్రులను పోషించే వారు. గత కొన్ని నెలలుగా కామెర్లు తో బాధ పడుతున్న నరేంద్ర ఆరోగ్యం విషమించడంతో బుధవారం సాయంత్రం 3 గంటలకు ఏరియా ఆసుపత్రిలో చేర్పించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖ కె జి హెచ్ కి తరలించారు. చివరికి నరేంద్ర కేజీహెచ్ లో తది శ్వాస విడిచారు. ఇలా ఉండగా కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యువకుడు మరణించడం తో రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సుజాత సల్మాన్ కోరారు.

## 500 మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేసిన బిజెపి నేతలు



**రాజవొమ్మంగి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో బిజెపి మండల అధ్యక్షులు తాము సూరిబాబు ఆధ్వర్యంలో బిజెపి అరకు పార్లమెంట్ కన్వీనర్ బి.వి. భారతి చేతులు మీదుగా 500 మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ జరిగింది. వినాయక చవితికి తన సొంత ఖర్చులతో శాస్త్రీయంగా తయారు చేసిన మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను ఇవ్వడం జరిగిందని భారతి అన్నారు. రాజవొమ్మంగి, వట్టిగెడ్డ, దోనెలపాలెం, జడ్డంగి గ్రామాల్లో 300 విగ్రహాలను పంపిణీ జరిగింది. గుడుపాల అమీనాబాద, కొమరాపురం, ఏ. బి.కాలనీ, చికిలింత గ్రామాలలో 200 మట్టి విగ్రహాలను భక్తులకు అందించారు. హిందూ ధర్మపరిరక్షణకు సంస్కృతి సాంప్రదాయాలను అందరూ కలిసి కాపాడుకుందామని, భక్తులందరూ పూజలు చేసే వినాయకుని ఆశీస్సులు పొందాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడికే పూజలను చేద్దామని భారతి అన్నారు. నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి విస్తరక్ డి.వి.డి ప్రసాద్, కోసూరి పండబ్బాయి, కోసూరి వీరనాగమణి, పోసిన వెంకన్నబాబు, చిల్లా శ్రీనివాస్, చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో వాతంగిలో ఉచిత వైద్య శిబిరం


**రాజవొమ్మంగి సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



,వాతంగి గ్రామం లో జలీవల కురిసిన వర్షాలకు గ్రామంలో ప్రతి ఒక్కరూ దొంపు,దగ్గు,జ్వరం,వంటి సీజనల్ వ్యాధులతో బాధపడుతుండగా 5 గురు దాతల సహాయంతో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్యశిబిరాన్ని సర్పంచ్ సుబ్బలక్ష్మి ప్రారంభించారు. జడ్డంగి పిహెచ్ సి నాగార్జున 150 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ వైద్య శిబిరానికి యర్రంశెట్టి బ్రదర్స్,,ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్,, మాజీ ఎంపిపి రెడ్డి.రమణ,, కొండల స్వామ్యాల్ కరణబద్ధ .రాంబాబులు సంయుక్తంగా రూ 15 వేలు విలువైన మందులను అందించడంలో సర్పంచ్ సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి ,ఉపసర్పంచ్ .అర్జున్, వైస్ ఎంపీపీ జుర్రా.రాజేశ్వరి, వార్డు మెంబర్లు నాగేశ్వర రావు,,పుష్పలత, మాజీ ఎంపీపీ రెడ్డి రమణ . జడ్డంగి పిహెచ్ సి డా. నాగార్జున,ఎంపి హెచ్ ఇ ఓ కె.లక్ష్మణరావు, బి.దిన్నయమ్మ,,యం.ఎల్ .హెచ్.పి. లక్ష్మి,,పి. ఎస్. ఓ. లీలావతి, పి.వి.వి.లక్ష్మి, ఆశవర్కర్లు ,చంద్రకళ, బాలమ్మ ,, మణెక్కర్,, లోవకుమారి .విల్లేజ్ అసిస్టెంట్ నొక్కు పోతురాజు, పి. యేసుబాబు ,కె.రాజుబాబు,, భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఏ తిమోతి ,పాల్గొన్నారు.

## తుఫాన్ సహాయ చర్యల్లో హెూం మంత్రి "అనితమ్మ" బృందం..

**నక్కపల్లి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



విజయవాడ వరద బాధితుల సహాయార్థం రాష్ట్ర హెూం మంత్రి అనితమ్మ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం నుంచి 10 వేలు మంచి నీళ్ళు బాటిల్స్ 5000 బిస్కెట్ ప్యాకెట్స్ విజయవాడ వరద బాధితులకు అందజేసేందుకు పాయకరావుపేట నియోజకవర్గం నుంచి అక్కడికి తీసుకెళ్లి పంపిణీ చేశారు. టిడిపి ముఖ్య నాయకులు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, గోసల శ్రీకాంత్, అమలకంటి అబద్ధం, చెంచలపు పద్మ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో అప్రమత్తంగా ఉండండి- ఎండిఓ

**నక్కపల్లి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



తుఫాను కారణంగా గ్రామాల్లో ఎటువంటి సీజనల్ వ్యాధులు సంభవించకుండా ఉండేటట్లు ప్రజలకు ఉపయోగపడే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టాలని ఎండిఓ వి. శ్రీనివాసరావు మండల స్థాయి సిబ్బందికి ఆదేశించారు. నక్కపల్లి మండల పరిషత్ సమావేశ మందిరం నందు మండల స్థాయి సిబ్బందితో సమావేశం అయ్యారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంచి నీటి ట్యాంక్స్ క్లోరినేషన్, ట్యాంక్ లు క్లీనింగ్,పారిశుద్యం తదితరు పనులను నిర్వహించాలని సూచించారు ప్రజలు ఆరోగ్యం, గ్రామంలో ప్రజలు కు అనారోగ్యం లు జ్వరాలు వచ్చినప్పుడు మీరు, మీ మెడికల్ సిబ్బంది బాధ్యత గా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏడి ,ఈవోపీఆర్డి సత్యనారాయణ, ఏవో దెందుకూరు సీతారామరాజు, ఏపీవో భాగ్యవతి తదితరులు ఉన్నారు.

## నేడు ఐటిడిఏలో యధావిధిగా మీకోసం నిర్వహణ:

**జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో యధావిధిగా (శుక్రవారం) మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఉదయం 10.00 గంటలకు మీకోసం కార్యక్రమానికి హాజరుకావాలని ఆదేశించారు.

## కస్తూర్బా పాఠశాలలో బాలికలకు వైద్య పరీక్షలు



**మాకవరపాలెం, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

కస్తూరిబా బాలిక విద్యాలయంలో శ్రీ వ్యాధి ప్రత్యేక నిపుణులు డాక్టర్ ఝాన్సీ రాణి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ఈ మేరకు గురువారం స్థానిక కేజీబీవీ లో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో బాలికలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు కార్యక్రమానికి విచ్చేసిన వైద్యరాలు ఝాన్సీ రాణి బాలికలలో వచ్చే రుతిక్రమణం వంటి బాలికల్లో వచ్చే సాధారణ వ్యాధులను గుర్తించే క్రమంలో పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు మరి ముఖ్యంగా పరిశుభ్రత పాటించాలన్నారు ఉతికిన బట్టలను ధరిస్తూ భోజనం ముందు తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో స్థానిక వైద్యులు శ్రీవిద్య మాట్లాడుతూ బాలికల్లో ఎటువంటి అనారోగ్య పరిస్థితులు ఎదురైనా తక్షణమే ఆలస్యం చేయకుండా మా కొరపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని విద్యార్థులకు తెలిపారు అవసరమైతే నెలకొకసారి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో కస్తూర్బా పాఠశాలకు వచ్చి నేరుగా వైద్య తనిఖీలు చేయనున్నట్లు శ్రీ విద్యా తెలిపారు కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి త్రివేణి ఆరోగ్య పర్యవేక్షకులు ఫ్లోరెన్స్ ఎం ఎల్ హెచ్ పి సుధా హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ ఆరోగ్య కార్యకర్త ముత్యాలమ్మ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మార్గదర్శనీయుడు సర్వేపల్లిరాధాకృష్ణన్

**మాకవరపాలెం, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి భారతదేశ అత్యున్నత పదవిని అలంకరించి, భావి భారత పౌరులకు ఆదర్శనీయుడుగా నిలిచిన సర్వేపల్లిరాధాకృష్ణన్ మనందరికీ మార్గదర్శకుడని సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలో పలు పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ వారసులుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న గురువులను ఘనంగా సత్కరించారు. సెట్టిపాలెంలో సర్పంచ్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కలిసి ఉపాధ్యాయులను సాలువతో సత్కరించారు. అదేవిధంగా పాపయ్యపాలెం యూపీ స్కూల్లో గ్రామ పెద్దలు వబ్బల రెడ్డి వరహాల బాబు ఎర్ర తాతబాబు తదితర పెద్దల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సందర్భంగా నాయుడు మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైన వృత్తిగా అభివర్ణించారు. అత్యంత పెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ఉన్నత శిఖరాల అధిరోహించిన ప్రతి ఒక్కరూ తన గురువు యొక్క ఆశీర్వాదం బలంతోనే ఉన్నత స్థానాలు సాధించారన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇతర శాఖల విధుల నుండి సచివాలయ పశుసంవర్ధక సహాయకులకు మినహాయింపు ఇవ్వాలని వినతి



**అరకులోయ, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

ఇతర శాఖల విధుల నుండి సచివాలయ పశుసంవర్ధక సహాయకులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ గురువారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో జిల్లా పశు వైద్యాధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ గనేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ నరసింహులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేశ్వరరావు మాట్లాడుతూ సచివాలయ పశుసంవర్ధక శాఖ సహాయకులు ఇతర శాఖల విధులు నిర్వహిస్తున్నారని దీనివలన, పశుసంవర్ధక శాఖకు సంబంధించిన విధులు కుంటుపడుతున్నాయని చెప్పారు. సచివాలయ పశుసంవర్ధక సహాయకులు ప్రస్తుతం జిల్లాలో పశుసంవర్ధక శాఖ ద్వారా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూస్ సెల్ల వ్యాధి నిరోధక టీకాలు, గొర్రెలు, మేకలు, పారుడు వ్యాధి నిరోధక టీకాల తో పాటు పశు బీమా, గ్రామీణ ఉపాధి పథకం ద్వారా చేపడుతున్న పశుశాల పథకం వంటి విధులను కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే సచివాలయ పశుసంవర్ధక శాఖ సహాయకులు బ్లాక్ లెవెల్ ఆఫీసర్ విధులు , సర్వే విధులు ను కూడా నిర్వహిస్తున్నరని తెలిపారు. దీనివలన ఆశించిన ప్రగతి , మరియు సకాలంలో పశు పోషకులకు మెరుగైన సేవలు అందడం లేదని వివరించారు . ఈ మేరకు ఇతర విధుల నుండి సచివాలయ పశుసంవర్ధక శాఖ సహాయకులకు మినహాయింపు ఇవ్వాలని వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సందీప్, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానం నింపే వారే గురువులు

**మాధవధార, సెప్టెంబర్, 05,ప్రభాతవార్త**



ప్రతివ్యక్తి జీవితంలో తల్లిదండ్రుల తరువాత గురువులే ప్రధాన పాత్రను పోషిస్తారు. వారికి మంచి చెడులు చెబుతూ తీర్చిదిద్దుతారు.అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచుతారు అని మహిళా వాకర్స్ సభ్యులు అన్నారు.మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలభాను ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ ప్రతిభా పురస్కారం అందజేసి సత్కారం చేసారు.ఈ సందర్భంగా బాలభాను విద్యాలయం ప్రిన్సిపల్ ఎస్ వి ఎస్ ఎస్ శుభ శ్రీ,వైస్ ప్రిన్సిపల్ టి.మనో రమణి,ఉపాధ్యాయినిలు మేడూరి లక్ష్మీ,చింతలపాటి ప్రవీణ,వ్యాయామ ఉపాధ్యాయుడు సి హెచ్.రమణారావు లను మాధవదార మహిళా వాకర్స్ కమిటీ పుష్పగుచ్ఛాలను అందించి ఉపాధ్యాయులను సత్కారం చేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి గురువులే కీలకమని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక గురువుగా కాకుండా దేశ సేవకు అత్యున్నతమైన పదవులు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారని అందుకు ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రతి ఉపాధ్యాయులను మనం గౌరవించవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా వాకర్స్ సిహెచ్.లక్ష్మీ , లీలానయుడు,కమల,రాధ,సుగుణ,జయశ్రీ,గీతా భాను,కె.మాధవి, ఉప్పలపాటి.శుభ,కె.ద్వారకానాద్, శ్రీనివాసరాజు,వంశీ చింతలపాటి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ హెచ్.ఎం. గా ప్రభుదాస్



**కొయ్యూరు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రభుదాస్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా ఎంపికై జిల్లాకలెక్టర్ వారితో ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈయన డౌనూరు ప్రధానోపాధ్యాయులుగా నియమితులైన తరువాత పాఠశాల ఉన్నత పాఠశాలగా మార్పు చెందింది.ఆ తరువాత ఆయన కృషి వలన ప్రతి సంవత్సరం వరసగా 5 సార్లు 10 వ తరగతి ఫలితాలలో శతశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు.కొద్దికాలంలోనే పాఠశాల విద్యార్థులు ఉన్నత చదువులైన డాక్టర్,ఇంజనీరింగ్ కోర్స్ లో చేరి పాఠశాలకు మంచి స్థానం కల్పించారు.ప్రధానోపాధ్యాయులుకి అవార్డు రావడం పట్ల ఏటిడబ్ల్యూఓ క్రాంతి, ఎంఈఓ రాంబాబు,గ్రామ సర్పంచ్ పొట్టిక భవాని,ఎంపీటీసీ బిడిజన అప్పారావు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్దులు హెచ్ఎంను అభినందించారు.

## నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆనందపురం, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

ఆనందపురం 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో 11కెవి గంబీరం లైన్ మెయింటెనెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని జోన్ -3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఆ కారణంగా మండలంలోని, దుక్కవానిపాలెం,ఈగలవానిపాలెం, పాలవలస,మెట్టమీది పాలెం, తర్లువాడ, నగరంపాలెం, గుడిలోవ తదితర ప్రాంతాల గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆ నలుగురు.. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు..!

**కొయ్యూరు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



మండలానికి చెందిన నలుగురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడి గురువారం గురుభ్యోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రమైన పాడేరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, డిడి కొండలరావు, డిఈఓ బ్రహ్మాజీ రావు తదితరుల ఆధ్వర్యంలో ఉత్తమ ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వీరిలో అప్పన కన్నారావు ( జడ్పీహెచ్ఎస్ బాలారం ), వేంపాటి తలుపులు ( ఎంపీపీ ఎస్ బాలారం ), ఎస్. సుభద్రమ్మ ( ఎంపీపీ ఎస్ రెల్లల పాలెం ) వారా భాస్కరరావు( ఎంపీపీ ఎస్, ఆర్. నిమ్మలపాలెం ) ఉన్నారు. వీరిని ఎంపీపీ బడుగు రమేష్, జడ్పిటిసి వార నూకరాజు, ఎంఈఓ రాంబాబు, పలువు ఉపాధ్యాయ సంఘం నేతలు అభినందిస్తున్నారు.

## ఆస్తి పన్ను తగ్గింపు, చెత్త పై యూజర్ చార్జీల రద్దుకై మేయర్ కు వినతి పత్రం



**విశాఖపట్నం,సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ఆస్తులకు సంబంధించి ఆస్తి విలువ ఆధారిత ఆస్తిపన్ను రద్దును, చెత్త పై విధించిన యూజర్ చార్జీలు రద్దును కోరుతూ ఈ నెల10 వ తేదీన జరుగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో వాటిని అజెండా అంశాలుగా చేర్చాలని జీవీఎంసీ వైయస్ఆర్సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల సత్య సూర్య శ్రీనివాసరావు వినతిపత్రాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కు గురువారం అందించారు.ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలులో ఉన్న ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను విధింపు పై రద్దు కొరకు, చెత్త పై యూజర్ చార్జీలు రద్దు కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కొరకు పంపుటకు గాను జరుగునున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం అజెండాలో అంశాలను పొందు పరచుటకు చర్యలు చేపడతానని వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ కు మేయర్ తెలిపారు.

## మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



దేశంలో మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. తేదీ 5-9-2024న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా స్థానిక ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఘనంగా గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతి పాఠశాలలో పిల్లలు ఉపాధ్యాయులనే రోల్ మోడల్ గా చూస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు విద్యార్థులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. పిల్లలకు బోధించే విద్య అర్థమయ్యేలా మనసుకు హత్తుకునేలా నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు చెప్పిన విషయాలకంటే, ఉపాధ్యాయులు ఏమి చెబితే అది నిజమని విద్యార్థులు నమ్ముతారని, కావున విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడివుందని కలెక్టర్ తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గురుపూజోత్సవ కార్యక్రమం స్వచ్ఛమైన తెలుగు సంస్కృతంలో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, డిప్యూటీ విద్యాశాఖ అధికారి పి.అప్పారావు తదితరులు ప్రసంగించారు. చివరగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు ప్రధానోపాధ్యాయులకు, 17 మంది స్కూల్ అసిస్టెంట్లకు, 18 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు సర్టిఫికెట్లను, మెమొంటోలను బహుకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో గల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిటిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తుకు జాబ్ మేళాలు ఎంతో అవసరం



**గాజువాక, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

విద్యార్థులు భవిష్యత్తు కు జాబ్ మేళాలు ఎంతో అవసరం అని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు అన్నారు. గాజువాక లో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, నోవెల్ ఇన్ఫోటెక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కు గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో సుమారు 10 కంపెనీ లు పాల్గొన్నాయని ఐదు వందల మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొని వారు ప్రతిభను కనబరిచేలా ఎంపిక జరుగుతుందని ఎంపిక అయిన 300 మందికి నియామక పత్రాలు అందించడం చాలా సంతోషంగా వుందని అన్నారు. ఎంపిక కాలేని వారు నిరాశ పడకుండా మళ్లీ ప్రయత్నం చేయాలని అన్నారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతమని ఇక్కడ నిరుద్యోగ యువత ఎక్కువ గా ఉన్నందున ఇటువంటి జాబ్ మేళా లు నిర్వహించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అన్నారు.జాబ్ మేళా నిర్వహిస్తున్నటువంటి అవినాష్, సంతోష్, రాజు, పేర్ల అప్పారావు , రంజిత్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బాట శ్రీను, ఈగలపాటి .యువ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**గాజువాక, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మాజీ రాష్ట్రపతి, భారతరత్న, స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ ఉత్తమ, రాష్ట్ర ఉత్తమ , జిల్లా ఉత్తమ, పర్యావరణ మిత్రమా, అవార్డు గ్రహీత ఉపాధ్యాయురాలు అయిన యేటూరి ధనలక్ష్మి, ఉపాధ్యాయులు కాగితపల్లి వెంకటరమణ, అప్పలనాయుడు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాజువాక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వేపల్లి చేసిన సేవలను కొనియాడారు. దేశానికి ఎందరో మేధావులను అందిస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ శుభాకాంక్షలు తెలియజేశారు. గాజువాక తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు తమిరై శివప్రసాదరావు ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, డి వి సత్యరావు కదిరి పోలరాజు, అంగకృష్ణ, కొరికన చంద్రరావు, నాయుడు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## పశు బీమా ను సద్వినియోగం చేసుకోవాలి



**పశుసంవర్ధక శాఖ జేడి నరసింహులు**

**అరకులోయ, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు కల్పిస్తున్న భీమ సౌకర్యం ను పాడి రైతులు సద్వినియోగపరుచుకునేలా అవగాహన కల్పించాలని పశుసంవర్ధక జెడి నరసింహులు ఆ శాఖ అధికారులకు సూచించారు. గురువారం అరకులోయ పశుసంవర్ధక శాఖ ఏరియా ఆసుపత్రిలో అనంతగిరి, అరకు లోయ, డుంబ్రిగూడ మండలాల్లో పనిచేస్తున్న పశుసంవర్ధక శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఉన్న గిరిజన రైతుల పశువులు, మేకలు, గొర్రెలు కు భీమ సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ప్రమాదవతు మరణించే పశువు కు, 15 వేలు, ,గొర్రెలు, మేకలకు 6 వేల రూపాయల చొప్పున భీమ సౌకర్యం వస్తుందని ఆయన చెప్పారు. కాగా మినీ గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత శాఖపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పశువు సమర్ధక శాఖ ఏడి రాజా రవికుమార్, వైద్యులు డాక్టర్ గణేశ్వరరావు, సీనయ్య, సందీప్, రాజశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల సీఎం సహాయ నిధికి ఇరవై వేలు సహాయం..

**నక్కపల్లి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



(అగ్ని వర్ష )తుఫాను సహాయ అర్థమై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ 20000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో తాసిల్దార్ అంబేద్కర్ కు గురువారం అందజేశారు. తాసిల్దార్ అంబేద్కర్ శంకర్ ను అభినందించారు.

## వినాయక ఉత్సవాలకు అనుమతి తప్పనిసరు సీఐ" కుమారస్వామి"



**నక్కపల్లి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మంటపం ఏర్పాటు చేయు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని తప్పనిసరిగా నిబంధనలు పాటించి అనుమతులు తీసుకోవాలని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. కుమార్ స్వామి మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర ఎన్ఓసి పత్రం తీసుకోవలసి ఉండేదని. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేదని. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకొచ్చిందని దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఇందులో భాగంగా ప్రజలు 7995095800 మొబైల్ నంబర్ కు వాట్సప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే చాలు, నిరభ్యంతర పత్రం కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సప్ ద్వారా ప్రజల యొక్క మొబైల్ ఫోన్ కు వస్తుందన్నారు. నిర్వాహకులు గణేష్ ఉత్సవ్. ఏపీ పోలీస్. గవర్నమెంట్. ఇన్ అనే వెబ్సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, నక్కపల్లి స్టేషన్ పరిధి లో విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయం లో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు పంపించాలని సూచించారు. అనంతరం వచ్చే వివరాలతో పూర్తిస్థాయి వివరాలు పరిశీలించి అనుమతులు మంజూరు చేయబడతాయని దీన్ని ఉపయోగించుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సమాచారం అందజేయడం జరుగుతుందని పోలీసులకు సహకరించాలని కుమార్ స్వామి కోరారు.

## విజయవాడ ముంపు ప్రాంతాల్లో ముమ్మరంగా జీవీఎంసీ సహాయక చర్యలు

**విశాఖపట్నం,సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



మహా విశాఖ నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు ,పారిశుద్ధ్య కార్మికులు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను శరవేగంగా సాగిస్తున్నారని , జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.విజయవాడ 64వ వార్డులో వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు , మంచినీరు పంపిణీ కార్యక్రమం నిర్వహణను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డి స్వయంగా పరిశీలించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులు మేరకు విజయవాడ 64 వార్డులో గల కుందావారి కండ్రిక, ఎన్.ఎస్.సి బోస్ నగర్, బి.వి. సుబ్బారెడ్డి స్కూల్ ఏరియా, ప్రజాశక్తి నగర్, విద్యాసాగర్ ఎన్జీవోస్ కాలనీ, %వీ×+% యూ డి ఏ కాలనీ లలో పారిశుధ్య పనులను, వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార ప్యాకెట్లు, మంచినీటి బాటిల్స్ ను జీవీఎంసీ ఉద్యోగులతో పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ అధికారులు,ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు విజయవాడలో గల 20వ వార్డు నుండి 64వ వార్డు వరకు పలుచోట్ల పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ప్రజలకు అందించే సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, తనతో పాటు చైల్డ్ వెల్ఫేర్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు, మంచినీరు పంపిణీ , పారి శుధ్య నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారని కమిషనర్ తెలిపారు.

## మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర : "కొప్పిశెట్టి"



**నక్కపల్లి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**

మంచి సమాజాన్ని నిర్మించడంలో భారతదేశంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా మండల స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పలు పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. చిన్న దొడ్డుగల్లు పాఠశాలలో చందక శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని పూలమాలు వేసి ప్రారంభించారు. బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వెంకటేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతి పాఠశాలలో పిల్లలు ఉపాధ్యాయులనే రోల్ మోడల్ గా చూస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు విద్యార్థులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. పిల్లలకు బోధించే విద్య అర్థమయ్యేలా మనసుకు హత్తుకునేలా నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు చెప్పిన విషయాలకంటే, ఉపాధ్యాయులు ఏమి చెబితే అది నిజమని విద్యార్థులు నమ్ముతారని, కావున విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడివుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు పలు పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్, అడ్డూరి శ్రీను ,లోవరాజు, మేగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణ, అల్లాడ తాతారావు, కొప్పిశెట్టి వీరబాబు, సక్కురు సత్తిబాబు తోపాటు పలువురు ఉన్నారు.

## జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం,సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**





మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు దొండపర్తి సిపిఎం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల నందు గురు పోజోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. సుజాత, పాఠశాల ఇతర ఉపాధ్యాయులు జీవీఎంసీ బాల్యం సిబ్బంది కలసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ వృత్తిలో ప్రత్యేకమైన సేవలు కనబరిచిన విశిష్ట అతిథులైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, డైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గుడివాడ రవి కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేదికపై ఆసీనులైన పెద్దలు మాట్లాడుతూ అమ్మలోని ప్రేమను నాన్నలోని బాధ్యతను బడిలో రెండింటిని కలబోసి విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో పోషిస్తున్న గురువు పాత్ర వెలకట్టలేనిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ప్రత్యేక శ్రద్ధ ను కనబరిచిన జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాల నిర్వహణలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న ఆవుపాటి మోహన్ కుమార్ ను వారు అభినందించారు.

## స్పీకర్ అయ్యన్న సహకారంతో 32వ వార్డులో వరద బాధితులకు ఆహారం, నీటి బాటిళ్ల పంపిణీ.

**నర్సీపట్నం సెప్టెంబర్, 05, ప్రభాతవార్త**



రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సహకారంతో విజయవాడ 32వ వార్డులో వరద బాధితులకు ఆహారం, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు అభిమానులు హాజరై వార్డు ప్రజలకు సహాయం అందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు తక్షణ సహాయం అందించడం ద్వారా ప్రజల కష్టాలను తీర్చడానికి ఈ సహాయ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

## పరిశ్రమల సహకారంతో 30 వేల దోమతెరలు పంపిణీ

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

అనకాపల్లి, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా బీసీ/ఎస్సీ/ఎస్ టీ/ హాస్టల్స్ లో విద్యార్థులకు మరియు గిరిజన మారుమూల ప్రాంతాలలో గల ప్రజలకు ఉచితంగా 10,000 దోమతెరలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. హేటీరోల్యాబ్స్-2500, వేసువిస్-2500, డెక్కన్ ఫైన్ కెమికల్స్-2000, రిప్రా టెక్నిక్-500, ఫోరస్ ల్యాబ్స్-2000, వసంత కెమికల్స్-1000, ఈసాయి ఫార్మా కెమికల్స్-3500, అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్-2500, తనిష్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ (9)-1000, అలివిరా యానిమల్ హెల్త్ లిమిటెడ్-1000, కాన్సాయి నెరోలెక్ పెయింట్స్ లిమిటెడ్-1000, ఏషియన్ పెయింట్స్-500, టోయోట్స్ ప్రైవేట్ లిమిటెడ్-10,000 దోమతెరలను అందించడం జరిగిందన్నారు. పై కంపెనీల నుండి సుమారు. రూ. 66 లక్షల విలువ గల 30 వేల దోమ తెరలను సేకరించడం జరిగిందని, సేకరించిన దోమతెరలను పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టినట్లుగా కలెక్టర్ తెలిపారు. అందులో 20వేల దోమతెరలను అల్లూరి జిల్లాకు పంపడం జరిగిందన్నారు. పది వేల దోమ తెరలు జిల్లాలో పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.

## సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శౌర్యమన్ పటేల్ :



పాడేరు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

పాడేరు సబ్ కలెక్టర్ గా 2022 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన శౌర్యమన్ పటేల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ. ఎస్. దినేష్ కుమార్ ను, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తరువాత కాఫీ హౌస్ లో జరిగిన ఉపాధ్యాయ ఉపాధ్యాయ దినోత్సవం లో పాల్గొన్నారు.

## 19 మంది గురువులకు సన్మానం



రాజవొమ్మంగి సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, యం.ఇ. ఓ లు %ఖ%.సత్యనారాయణ, టి సూరయ్య రెడ్డి అధ్యక్షతన 19 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తూపూరి రాజ్యలక్ష్మి, కరోతి శంకర్ బాబు, బీరబోయిన సత్యనారాయణ , పోతుబంది శ్రీనివాసరావు, రాయి మంగరెడ్డి, గారా నళిని సుహాసిని, మిరియాల రమేష్ బాబు, లింగేటి సింహాద్రిరావు, పరిశిక శివసతీష్ కుమార్, అవూరి సతీష్ , కేదారి ఆశ, కుంజం వరలక్ష్మి, .రెడ్డి దుర్గ ప్రశాంత్, ఎస్ వి. కోటేశ్వరరావు , పుట్టపల్లి దేవుడు, దొండ్ల అప్పన్న, యామలపల్లి అమ్మాజీ, కాకూరి రాజబాబులను సాలువాలు ,కప్పి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందించి సత్కరించారు. గంగవరం మాజీ ఎంపీపీ టి. ప్రభ, ఉపాధ్యాయులు టి .బొజ్జయ్యలను గంగవరం మండల వాసులు రాజవొమ్మంగి మండలం పై ప్రత్యేక అభిమానంతో ఈ కార్యక్రమానికి సన్మాన గ్రహీతలకు జ్ఞాపికలు,శాలువాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, తహశీల్దారు కరక సత్యనారాయణ ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూటీఎఫ్ నాయకులు ఉదయ్, పైడిమల్లి , రమణ, వెంకటలక్ష్మి, లక్ష్మిప్రసన్న, జ్యోతి,కానెం శ్రీను, జి శ్రీను, బి శ్రీను, మురళీకృష్ణ, పి వి.సుబ్బారావు, ఎన్. రాజబాబు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో 33 కె.వి ప్రధాన విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు నరుకుతున్న కారణంగా వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలము పరిధిలోని అన్ని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని తెలిపారు. ఉ.08.00 గం. నుండి మ.1.00 గం.వరకూ జరిగే విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరంచ వలసిందిగా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం.డి. యూసఫ్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.దివాకర్ తెలియజేస్తున్నారు.

## విద్యార్థులను నేటి భవి భరత పౌరులుగా తీర్చేది గురువులే:



పాడేరు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా కేంద్రం పాడేరులో మాజీ మంత్రి టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి క్యాంపు కార్యాలయంలో ఆచార్యులు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాధకృష్ణన్ జయంతి సందర్భంగా డాక్టర్ రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రేపటి భవిభరత పౌరులుగా తీర్చేది గురువులేనని ఉపాధ్యాయ వృతికే ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు డాక్టర్ రాధాకృష్ణన్ నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థుల మధ్యలో గడిపిన మహనీయుడాని స్వశక్తితో ఉన్నత శిఖరాలు ఎదిగి పలువురికి ఆదర్శంగా, మార్గదర్శకాలుగా తన వృత్తి ధర్మాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి డాక్టర్ రాధకృష్ణన్ అని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, టీడీపీ నాయకులు కర్ణ అచ్చిబాబు, త్రినాధ్ బుక్క రాజేంద్ర, మురళి, మహేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గురుపూజోత్సవం..



గొలుగొండ సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. కృష్ణాదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏ ఎల్ పురం, చోద్యం, కొత్త మల్లంపేట గొలుగొండ గురుకుల కళాశాల, జోగుంపేట, చీడిగుమ్మల, కొత్త ఎల్లవరం పాకలపాడు హైస్కూళ్ళతోపాటు ప్రాథమిక పాఠశాలలో కూడా గురుపూజోత్సవం నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీహరి, ప్రధాన ఉపాధ్యాయులు నాగభూషణం తో పాటు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిపి జరిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమునత జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఆదర్శనీయమని,దేశానికి జ్ఞాన సంపాసులైన అంకితభావం కలిగిన యువతను అందించేందుకు పాఠశాల కళాశాల దశ నుంచే బాధనా బాధ్యతలో ఉన్నవారు తపిస్తారని చెప్పారు. రేపటి పౌరులను తీర్చిదిద్దేందుకు గురువు స్థానంలో ఉన్నవారు కంకణబద్దులు కావాలని కోరారు .ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర కీలకం

భీమునిపట్నం సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

గురుపూజోత్సవం సందర్భంగా భీమిలి వైసిపి పార్టీ కార్యాలయం విశ్రాంతి ఉపాధ్యాయ ఉద్యోగులు ను మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు దుస్సాలువాలతో సన్మానించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురు పూజోత్సవ కార్యక్రమం జరుపుకుంటారని,భావి తరాల భవిష్యత్తు సమున్నతం గా తీర్చిదిద్దడం లో గురువులు ది అత్యంత కీలక పాత్ర అని,మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే దాకా ప్రతీ అడుగులోనూ,ప్రతీ క్షణం లోనూ ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు.మనిషి నేర్చుకునే ప్రతీ అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడు.గురువును మనం ప్రత్యేక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్య అభ్యసించినపుడే కానీ ఉన్నత శిఖరాలకు చేరాక విద్యార్థులు జీవితంలో కనిపించేది గురువే అని,అలాంటి సమాజ నిర్మాణం లో కీలకపాత్ర వహించే ఉపాధ్యాయుడి పేరు మీద ఒక ప్రత్యేక రోజుని ఏర్పాటు చేసి ఆ వృత్తిని గౌరవిస్తుండడం మన సంస్కృతి లో నేడు అంతర్భాగం అయింది.తమ జీవితాలకు ఓ రూపం కల్పించి తీర్చిదిద్దే గురువులను ఈరోజు సన్మానించుకోవడం ఒక విద్యా సంస్థలు అధినేత గా విద్యా వేత్త గా నాకు చాలా సంతోషం గా ఉందని, విద్యార్థి సంఘానికి “దేహం వంటి వాడైతే ఉపాధ్యాయుడు “ఆత్మ వంటి వాడు కనుక ఉపాధ్యాయుడు ని ప్రతీ ఏటా సన్మానించుకోవడం మన బాధ్యత గా పరగణించాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మూడు మండలాలు యంపిపి లు - వైస్ యంపిపి లు - భీమిలి నియోజకవర్గం వైసిపి శ్రేణులు పాల్గొన్నారు

## దివిస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే మట్టి వినాయక ప్రతిమల తయారీ



భీమునిపట్నం సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ చిప్పాడ వారు చిప్పాడ జడ్పి హై స్కూల్లో మట్టి వినాయక ప్రతిమల తయారీ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి అన్నవరం, చిప్పాడ, పెద్ద నాగమయ్యపాలెం తూడెం, మూలకొద్దు పంచాయతీలలో ఉన్న 100 మంది స్కూల్ పిల్లలకి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం ఎస్ ఎన్ రావు మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజిద్దాం మన పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదం తో మట్టి వినాయకుని పూజించడం ద్వారా కలిగే ఉపయోగాలను వివరిస్తూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ మరియు రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించి తయారుచేసిన ప్రతిమలు ద్వారా కలిగే ప్రమాదాలను వివరించడం జరిగింది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ఉపయోగించి తయారుచేసిన ప్రతిమలు నీటిలో నిమజ్జనం చేసినప్పుడు నీటి కాలుష్యం పెరిగి నీటిలో ఆధారపడి జీవించే అన్ని ప్రాణాలకు ప్రమాదం మట్టి ప్రతిమలు పూజించడం ద్వారా నిమజ్జనం చేసిన తర్వాత వచ్చిన మట్టిని మొక్కలకు రీసైక్లింగ్ పద్ధతిలో ఉపయోగించవచ్చని , ఈ సమాచారాన్ని పిల్లల ద్వారా పంచాయతీలోని మరికొంతమందికి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు రత్నం సి ఎస్ ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్ సి ఎస్ ఆర్ ప్రతినిధులు ఏ శ్రీనివాస్, కే నరసింహ స్కూల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



ఆనందపురం, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పుడు చెప్పారు. మండలంలోని గుడిలోవ విజ్ఞాన్ విహార్ విద్యాలయంలో గురువారం జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమం లో ఆయన పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ను సన్మార్గంలో నడిపించిన నాడే దేశానికి మంచి పౌరులను అందించిన వారిమవుతామని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ లెక్చరర్ వై.శ్రీధర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్దులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్దులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వట్టిగడ్డలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని నిర్వహించారు. యం.ఎల్.హెచ్.పి.లక్ష్మణ్ 52 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో హెచ్.వి.రమాబాయి, ఏ ఎన్. యం సన్యాసమ్మ, 104 డి.ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు అమ్మిరాజు, దుర్గ, కుమారి పాల్గొని సేవలను అందించారు.

## బీట జీపీఎస్ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల నిధులు దుర్వినియోగం కాలేదు.



**ఏ టి డబ్ల్యూ ఓ కె. స్వర్ణలత విచారణలో నిర్ధారణ...**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పరిధిలో గల సుజనకోట గ్రామ పంచాయతీ బీట గ్రామం లో జిపిఎస్ టి డబ్ల్యూ బీట పాఠశాలలో గత పది సంవత్సరాల క్రితం శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చివేసిన తర్వాత నూతన భవనం నిర్మాణానికి నిధులు 22 లక్షలు మంజూరయ్యాయని 6 లక్షలు నిధులు అప్పటి ఉపాధ్యాయురాలు వనుగు లీలావతి మరియు కాంట్రాక్ట్ ఖర్చు చేసేసారని ప్రజాశక్తి,ఆంధ్రప్రభ ,ప్రజాప్రగతి పత్రికలలో ఆగస్ట్ 21న వచ్చిన కథనం పై సెప్టెంబర్ 5- 2024 గురువారం ఏ టి డబ్ల్యూ ఓ %ఖ% స్వర్ణలత జీపీఎస్ టీ డబ్ల్యూ బీట గ్రామ పాఠశాలను సందర్శించి పైన తెలిపిన వార్త కథనాలపై గత ఎస్ .ఎం.సి చైర్మన్ ప్రస్తుత ఎస్ .ఎం.సి చైర్మన్ , ఎస్.ఎం.సి, సభ్యులు, గ్రామస్థులతో మాట్లాడం జరిగిందని నిధులు స్వాహపై ఆరోపించబడుతున్న బ్యాంక్ ఖాతా పుస్తకాలను పరిశీలించి 22లక్షలు నిధులు మంజూరు అవ్వలేదని 6లక్షలు డబ్బులు తీసి ఎవరు ఖర్చుచేయలేదని నిర్ధారించడము జరిగిందని. ఆగస్ట్20వ తేదీన బైక్ మీద గుర్తుతెలియని వ్యక్తి గ్రామానికి వచ్చి నేను ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అని చెప్పి మీ గ్రామానికి పాఠశాల నిధులు 22లక్షలు మంజూరయ్యాయని చెప్పటం తో గ్రామస్థులు అపోహపడ్డారని. ఈ నివేధిక పైఅధికారులకు నివేధించడం జరుగుతుందని ఏ టి డబ్ల్యూ ఓ %ఖ% స్వర్ణలత విలేకరులకు తెలిపారు. ఈ విచారణ లో సి.అర్ .పీ లు ఎం.అనిల్ కుమార్,సూర్యనారాయణ,గౌరి శంకర్,హరి కాంప్లెక్స్ సెక్రెటరీ సూర్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సి.ఎం.సి కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పి.ఆర్.ఎస్.ఐ మట్టి గణపతి బొమ్మలు పంపిణీ.



విశాఖపట్నం,సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

విశాఖ నగరంలో ప్రజలందరూ పర్యావరణహితంగా మట్టి గణపతి ప్రతిమలతో వినాయక చవితి పర్వదినాన్ని ఆనందంగా కుటుంబంతో జరుపుకోవాలని పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ మరియు హెచ్పిసిఎల్ పిఆర్వో ఎం. కాళీ వరాహ లక్ష్మీనరసింహం పేర్కొన్నారు. గురువారం ఆయన పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు రోటరీ విశాఖ పోర్ట్ సిటీ ఆధ్వర్యంలో గణపతి మట్టి బొమ్మలను ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో ప్రజలకు 1200 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ఐ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ కాళీ మాట్లాడుతూ ప్రతి ఏడాది పిఆర్ఎస్ఐ ,రోటరీ పోర్ట్ సిటీ తరపున ఉచితంగా వినాయక మట్టి బొమ్మల ప్రతిమలను పర్యావరణహితంగా ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకునేందుకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ ఏడాది కూడా 1200 మట్టి బొమ్మలను పర్యావరణహితంగా ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని అలాగే ప్లాస్టిక్ ను విడనాడి వస్త్ర,నార సంచులను వినియోగించేలా అవగాహనకై మట్టి వినాయక ప్రతిమలతో పాటు హెచ్పిసెల్ సామాజిక సహకారంతో వస్త్ర సంచులను కూడా ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ విశాఖపట్నం చాప్టర్ సెక్రెటరీ గోవిందరావు, ప్రతినిధులు ఎన్.నాగేశ్వరరావు, నరసింహం, దివాకర్ ఎన్.సాంబశివరావు, రాజశేఖర్, కే రఘు. రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ ప్రెసిడెంట్ కె వెంకటరమణ, రోటరీ ప్రతినిధులు ఎన్ఎస్ఎన్ రాజు పాల్గొన్నారు .

## బంగారం షాపు క్యాషియర్ చెరువులో పడి అనుమానాస్పద మృతి



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

బంగారం షాపు క్యాషియర్ చెరువులో పడి అనుమానాస్పద మృతి చెందిన సంఘటన గురువారం అడివరంలో కలకలం సృష్టిస్తుంది. సింహాచలం, ప్రియగార్డెన్స్ ప్రాంతానికి చెందిన మంగవిల్లి వెంకట కోటేశ్వరరావు (30) గోపాలపట్నంలోని వైశ్యరాజు జ్యుయలరీ షాప్ లో క్యాషియర్ గా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా కోటేశ్వరరావు బుధవారం ఉదయం 11గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్ళి, తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో అతని కోసం గురువారం ఉదయం కుటుంబ సభ్యులు వెతుకుతూ ఉండగా, అడివివరంలోని శివారు రామన్న చెరువులో కోటేశ్వరరావు అనుమానాస్పదంగా మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. చెరువులో కోటేశ్వరరావు విగతజీవిగా పడి ఉండడాన్ని చూసిన తండ్రి అప్పలరాజు, తల్లి అరుణ, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని చెరువులో నుండి పోలీసులు బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. తండ్రి అప్పలరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. గోపాలపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు.



కసింకోట సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

మండలంలోని అన్ని పాఠశాలలో గురువారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జీవి రమణ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయ బృందంతో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో పలు ఆటపాటలో ఆడించారు. ఉపాధ్యాయులను అనుకరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఆర్టియు జిల్లా నాయకులు డి గోపీనాథ్, పాఠశాల చైర్మన్ ఆరిపాక వీరబ్రహ్మం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి న జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా గోపినాదును, పాఠశాల చైర్మన్ ఆరిపాక వీర బ్రహ్మం దంపతులను ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## కరకా వెంకటరమణ ఆధ్వర్యంలో టీచర్స్ డే వేడుకం-



**డొంకరాయి లో52 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

చింతూరు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా వై.రామవరం లో గల మంగంపాడు స్కూల్స్ కాంప్లెక్స్ పరిధిలో వున్నా డొంకరాయి జిల్లా పరిషత్ హై స్కూల్ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాల మంగంపాడు గిరిజన ఆశ్రమ బాలురు పాఠశాల డి.ఏ.వి పబ్లిక్ స్కూల్ లలో మొత్తం 52 మంది ఉపాధ్యాయులు విద్యాభోదనలు అందిస్తున్నారు. ఎంపీటీసీ కరకా వెంకటరమణ వారి శ్రీమతి జయకుమారి కుమారుడు ప్రేమ్ కిరణ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భాన్ని పురష్కరించుకుని డొంకరాయి కమ్యూనిటి హాల్ లో గురువారం సాయంత్రం ఘనంగా ఉపాధ్యాయులు అందరిని గౌరంగా సత్కరించారు 15 ఏళ్ల నుండి ప్రతి ఏడాది టీచర్స్ డే ని చాలా ఘనంగా నిర్వహించడం గ్రామం లో ఆనవాయితీ గా కరకా వెంకటరమణ కుటుంబం నిర్వహించటం హర్షించదగిన విషయం అని గ్రామస్తులు ఉపాధ్యాయులు వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము ఇదివరకు వివిద గ్రామం లో స్కూల్స్ లొ వృత్తిని కొనసాగించిన ఉపాధ్యాయులను ఈ విధంగా గౌరవించటం మాకు సంతోషంగా ఉందని వారు వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో డొంకరాయి ఎసై శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అలాగే ఎంపీపీ స్కూళ్ల పేరెంట్స్ కమిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గ్రామం లో సందడి వాతావరణం నెలకొంది.

## డాటా ఎంట్రీ ఆపరేటర్స్ ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం

**ఆరుగురు నిందితుల అరెస్టు - వివరాలు వెల్లడించిన సిపి శంఖబ్రత బాగ్చి**



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

డాటా ఎంట్రీ ఆపరేటర్స్ ఉద్యోగాల పేరుతో ఘరానా మోసానికి పాల్పడి, నిరుద్యోగుల నుండి నగదు కాజేసిన ఆరుగురిని నగర పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వివరాలు వెల్లడించారు. నగరంలోని పెదగంట్యాడ, బీసీ రోడ్లోని వాంబే కాలనీలో నివాసం ఉంటున్న పి నాగమణి, ఆన్లైన్ లోని డాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలు కోసం బాలాజీ నగర్ లోని ఐ ఆసుపత్రి సమీపంలో గల ఏఎస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీలో ఇంటర్వ్యూలు జరుగుతున్నాయని తెలిసి సంప్రదించింది. ఇంటి దగ్గర నుండే ఉద్యోగం చేసుకోవచ్చని నెలకు రూ. 15 వేల నుండి 35 వేల వరకు సంపాదించవచ్చని ఏఎస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ నిర్వాహకులు చెప్పారు. ఇందుకుగాను రూ. 3,500 నుండి 4500 వరకు సెక్యూరిటీ డిపాజిట్ కింద చెల్లించాలని నిర్వాహకులు చెప్పడంతో నాగమణి కొంత నగదు వారికి చెల్లించింది. ఈ విధంగా సుమారు 60 మంది నిరుద్యోగ నుండి నిర్వాహకులు వసూలు చేశారు. అయితే నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో బాధితులు తాము సెక్యూరిటీ డిపాజిట్ కింద కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని కోరారు. ఈ తరుణంలో బానోజీ నగర్ లోని ఏఎస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ కార్యాలయము మూసివేయడంతో మోసపోయినట్టు నాగమణి గుర్తించి సిపి వాట్సప్ నెంబర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో మూడో పట్టణ పోలీసులు రంగంలోకి దిగి టాటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలు అని చెప్పి మోసానికి పాల్పడిన ఏఎస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ కంపెనీ సిబ్బంది భావన సైని, డి రేషమ్ సింగ్, బి సావిత్రి, సోనియా, చెన్నకేశవరెడ్డి లను అరెస్టు చేశారు. ఇంకా ఈ కేసులో ఢిల్లీకి చెందిన అమిత్ కుమార్ శర్మ, సంజనా శర్మ, దివ్యవాణి, నవ్య, పంజాబ్ రాష్ట్రానికి చెందిన విక్రంత్ సింగ్ పరారీలో ఉన్నారు.

ఏపీఐఐసీ భూసేకరణ రైతుల సమస్యలను పరిష్కరించండి “కొప్పిశెట్టి” (నక్కపల్లి: ప్రభాతవార్త) పరిశ్రమల కోసం ఏపీఐసీ రైతుల నుంచి సహకరించిన భూములకు సంబంధించిన కొంతమందికి చేరనే పరిహార విషయమై ఏపీఐఐసీ అధికారుల దృష్టికి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కుప్పిశెట్టి వెంకటేష్ గురువారం తీసుకువెళ్లారు కొప్పిశెట్టి వెంకటేష్ ఎస్ టి సి రామమణి ని కలసి పలు సమస్యలను తెలియజేశారు. బుచ్చి రాజు పేట గ్రామం లో సర్వే నెంబర్ 224/2లో యలమంచిలి సత్తిబాబు తండ్రి పేరు మీద 4 ఎకరాలు డి ఫారం పట్టా 40 సంవత్సరాల క్రితం ఇచ్చి ఉన్నారు. వీరికి ఏపీఐఐసీ పరిధిలో ఉన్నపటికీ డబ్బులు రాలేదని. చందనాడ గ్రామం లో రెండు గదుల స్లాబ్ ఇల్లు కి డబ్బులు వేయలేదు. అదే గ్రామం లో రోకళ్ల గోవింద్. కుటుంబ సభ్యులు కి జీరాయితీ భూమి కి కూడా డబ్బులు పడలేదని. అలాగే అనేక సమస్య లు పై ఎస్ బి సి ని కలసి వివరించారు. ఆయనతోపాటు జిల్లా బిసి సెల్ అధ్యక్షులు గింజలా లక్ష్మణరావు, బుచ్చి రాజు పేట సర్పంచ్ కాళ్ళ శ్రీనివాసరావు, అమలాపురం సర్పంచ్ శంకరావు, రొకళ్ల గోవింద్, పుణ్యమంతులు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు:



విశాఖపట్నం,సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

పెందుర్తి శ్రీ చైతన్య పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.తారకేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 27 సంవత్సరాల వయసులోనే ప్రొఫెసర్ గా ఎదిగిన గొప్ప వ్యక్తి అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదిన సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటామని తెలిపారు. మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్యదేవోభవ, అన్నట్లు పసితనంలో మానసిక పరిపక్వత చెందిన తర్వాత విద్యాబుద్ధులు నేర్పి శిశువు జీవితం సఫలీకృతం అయ్యే విధంగా తీర్చిదిద్దే గురువు మూడో దైవం అని తెలిపారు. గురుబ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర అని గురువులను పూజించుట భారతీయ సాంప్రదాయమని అందులో భాగంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులకు పాదపూజ జరిపి వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పాఠశాలలో ఏ జీ ఎం ఎంవి సురేష్, రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఎస్. వి గోవిందరావు సి బ్యాచ్ ఇంచార్జ్ ఎమ్ ఆర్ వి శేషగిరి, అసిస్టెంట్ డీన్ హఫసా, ప్రైమరీ ఇంచార్జ్ వి ధనలక్ష్మి ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ టి. శోభ, మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది పాల్గొన్నారు. రీప్లే ఇంచార్జ్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదస్థాయికి జోలాపుట్టు రిజర్వాయర్

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జోలాపుట్టు జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి భారీగా వరద నీరు రిజర్వాయర్ కు వచ్చి చేరుతుండడంతో జలాశయం నిండుకుండను తలపించడమే కాకుండా ప్రమాద స్థాయికి నీటిమట్టం చేరుకుంది. ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నిరందించే జోలపుట్టు జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. సరిహద్దుల్లో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయంలో నీటి నిల్వలు క్రమేపి పెరుగుతూ రిజర్వాయర్ నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. జోలాపుట్టు జలాశయం నీటి సామర్థ్యం 2750 అడుగులు కాగా గురువారం నాటికి నీటి సామర్థ్యం 2757.35 అడుగులకు నీరు వచ్చి చేరింది. జోలపుట్టు జలాశయం స్పిల్ వేలో 8 గేట్లో ఉండగా గేట్ల పైనుండి వరద నీరు బయటకు ప్రవహిస్తోంది. దీంతో అప్రమత్తమైన జలాశయ సిబ్బంది ప్రాజెక్టు అధికారుల ఆదేశాలు వచ్చిన వెంటనే గేట్లను ఎత్తి డుడుమ జలాశయానికి నీటిని విడుదల చేయనున్నట్లు జలాశయ సిబ్బంది తెలిపారు. జోలపుట్టు దిగువన ఉన్న డుడుమ జలాశయంలో సైతం ఇప్పటికే భారీగా వరద నీరు వచ్చి చేరింది.డుడుమ జలాశయం నీటి సామర్థ్యం 2590 అడుగులు కాగా గురువారం నాటికి 2584.40 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. సరిహద్దుల్లో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో డుడుమ జోలాపుట్టు జలాశయాల నీటి నిలబలపై ఎప్పటికప్పుడు జలాశయ సిబ్బంది అంచనా వేస్తూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో ప్రస్తుతం 4 జనరేటర్ల సహాయంతో 80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

**జలాశయం దిగువన ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు......**

జోలపుట్టు, డుడుమ జలాశయాల నీటి మట్టాలు ప్రమాద స్థాయికి చేరుకోవడంతో ప్రాజెక్ట్ అధికారులు జోలాపుట్టు , డుడుమ జలాశయాల దిగువన ఉన్న రంగబయలు, వనుగుమ్మ, మాకవరం, దోడిపుట్టు, బుంగాపుట్టు, జోలపుట్టు పంచాయితీల్లో గల గిరిజన గ్రామాల తోపాటు ఒడిశా ప్రాంతాలకు ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నీటిమట్టల స్థాయిని బట్టి జలాశయాల గేట్లను ఎత్తి ఏ క్షణంలోనైనా నీటిని విడుదల చేసే సూచనలు ఉన్నాయని , నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గిరిజనులు ఎవరు నాటు పడవలపై చేపల వేటకు గాని మరే ఇతర ప్రయాణాలు చేయవద్దని వెళ్ళవద్దని అదేవిధంగా ఏ కారణం చేతనైనా నదీ పరివాహక ప్రాంతానికి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శి చేత గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జలాశయం గేట్లు ఎత్తితే వరద ప్రవాహం పెరిగి ప్రమాదాలు జరుగుతాయని ఉద్దేశంతో ముందస్తుగా మత్స్యగడ్డ పరివాహక ప్రాంతాల్లో గల గిరిజన గ్రామాలను అప్రమత్తం చేయడం జరుగుతుందని జోలపుట్టు, డుడుమ జలాశయాల అధికారులు తెలిపారు.

## వైద్యులకు అంకిత భావం అవసరం

పాడేరు, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సమావేశమందిరంలో మెడికల్ కాలేజీలోని వివిధ విభాగాల భోదన, భోధనేతర సిబ్బంది, హాస్పిటల్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మెడికల్ కళాశాల, ఆసుపత్రిలో ఖాళీల వివరాలపై ఆరా తీసారు. వైద్య పరిక్షలకు సంబంధించిన యంత్ర పరికరాలు, వాటి పని తిరు, ఇంకా అవసరమైన వైద్య పరిక్షలకు అవసరమైన పరికరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. కొంతమంది డాక్టర్లు, సిబ్బంది జీతాలు ఇతర అలవేన్సులు, పోస్టుల ఖాళీలు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ ద్రుష్టి కి తీసుకురాగా కలెక్టర్ స్పందిస్తూ సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరం లేకుండా అనవసరంగా సెలవలు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి వారం జాయింట్ కలెక్టర్ జిల్లా హాస్పిటల్ ని సందర్శించి పర్యవేక్షించాలని ఆదేశించారు. సాకులు చెప్పకుండా అంకిత భావం తో పనిచేసి గిరిజనలకు మెరుగైన వైద్య సేవలు అందించలిని ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యంగా వ్యహరించిన, రోగుల పట్ల అలసత్వం ప్రదర్శించిన కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి లో ఖైనీ, గుట్కా వినియోగంపై స్పందించిన కలెక్టర్ ఆహార భద్రత, రెవెన్యు, పోలీసు శాఖలతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

**మెడికల్ కళాశాల ప్రారంభానికి చర్యలు:**

పాడేరు మేడికల్ కళాశాల పనులు వేగవంతం చేయాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్మాణాల పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. అయితే సిమెంట్, ఇసుక కొరతను దృష్టిలో పెట్టుకుని వాటిని వెంటనే సరఫరా చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశించారు. మెడికల్ కళాశాల భవనంలో పూర్తి కానున్న తరగతి గదులు, అనాటమీ, బయో కెమిస్ట్రీ, హిస్టాలజి ల్యాబ్స్, ఆఫీస్ గదులు, మ్యూజియం, డైనింగ్, వసతి గృహాలు తదితర నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ ఈ నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి చేసి అక్టోబర్ ఒకటిన ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎపిఎస్ఎంఐడిసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఈ ఏడాది నుండే ఎంబిబిఎస్ తరగతులకు అనుమతించిన నేపధ్యంలో కలెక్టర్ మెడికల్ కళాశాల నిర్మాణాలను పరిశీలించి వేగావంతానికి ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్, కళాశాల ప్రిన్సిపాల్ డా. హేమలత, ఆసుపత్రి మెడికల్ పర్యవేక్షకులు డా. విశ్వ మిత్ర, ఎపిఎస్ఎంఐడిసి కార్యనిర్వాహక ఇంజనీర్ అచ్చెం నాయుడు, డిఇఇ వర్మ, ఎఇఇ సురేష్, డిజిఎం మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ కు విఎమ్మార్డీయే ఉద్యోగుల విరాళం

**- మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ చేతుల మీదుగా అందజేత**



విశాఖపట్నం,సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

ఆకస్మిక వరదల కారణంగా ఇబ్బందులు పడుతున్న విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఒక రోజు బేసిక్ పే రూ. 6.76 లక్షలను సీఎం రిలీఫ్ ఫండ్ కు విఎమ్మార్డీయే ఉద్యోగులు విరాళంగా అందజేశారు. గురువారం విఎమ్మార్డీయే ఆవిర్భావ దినోత్సవం రోజు కావడంతో ఆ మొత్తాన్ని మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ చేతుల మీదుగా పంపించారు. అనంతరం మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ వినాయకచవితి సందర్భంగా ఉద్యోగులకు పర్యావరణహిత మట్టి వినాయకులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కీర్తి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, డీఎఫ్ఓ శాంతి స్వరూప్ విశ్రాంత ఉద్యోగులు మన్మధరావు, సీఎల్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు మొక్కలు నాటండి - వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోండి



అరకులోయ, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాలకు చెందిన బోటని విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల ఆవరణలో 150 మొక్కలు నాటి విద్యార్థులకు దత్తత ఇచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు నిరంతరం మొక్కలు నాటుతూ వాటిని రక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో బోటని అధ్యాపకులు బి లచ్చన్న, ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, ఐ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పుష్పరాజు, అధ్యాపకులు ఎల్ ఎం ఎస్ గణేష్, ఎస్ రాజు, ఎస్ అప్పారావు, వి కామేశ్వరరావు, ఎస్ సోంబాబు, కే సునీల్, కే అంబికా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మనీ లాండరింగ్ కాల్ ఫ్రాడ్ కేసులో నేరస్తుడు అరెస్ట్



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

మనీ లాండరింగ్ కాల్ ఫ్రాడ్ కేసులో పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత ఆదేశాల మేరకు జాయింట్ సీపీ డా.కే .ఫక్కీరప్ప ఆధ్వర్యంలో విశాఖ నగర పోలీసులు చాకచక్యంగా నేరస్తుడిని అరెస్ట్ చేశారు. ముందుగా బాధితుల వివరాలను తెలుసుకొని క్రైమ్ బ్రాంచ్ పోలీసుల పేరిట మాట్లాడుతున్నట్టు నమ్మించి మనీ లాండరింగ్ కేసులో అరెస్ట్ చేయాలంటూ బెదిరించి అధిక మొత్తంలో డబ్బులు కాజేసే మోసగాళ్లకు మ్యూల్ ఖాతాలు సప్లై చేస్తున్న ముద్దాయి రాహుల్ గిరి గోస్వామి( 35 ) హైదరాబాద్ అదుపులోకి తీసుకలోని నగరానికి తీసుకొచ్చి రిమాండ్ కి తరకించారు.

**కేసు వివరాలు ఇలా ఉన్నాయి**

నగరానికి చెందిన ఒక మహిళకి ఒక గుర్తు తెలియ నెంబర్ నుంచి ఫోన్ వచ్చింది మీరు సంజయ్ సింగ్ మనీ లాండరింగ్ కేసులో ఉన్నారని మీ మీద రిపోర్ట్ జనరేట్ అయిందని మీరు న్యూఢిల్లీ పోలీస్ స్టేషన్కు వచ్చి సహకరించాలని చెప్పేసి మీ బ్యాంకు స్టేట్మెంట్లను తేవాలని చెప్పి ఉన్నారు నాకు ఎవరు తెలియదు అన్నా సరే వాడు రిపీటెడ్ గా లేదు మీరే చేసిన ఉన్నారు మీరు అర్జెంటుగా రూ. 37 లక్షల ట్రాన్స్ఫర్ చేయకపోతే మిమ్మల్ని ఇప్పుడు వచ్చి అరెస్ట్ చేస్తాము ఇంట్లో వాళ్ళని కూడా అరెస్ట్ చేస్తాము అని చెప్పడం తో సదరు మహిళ భయానికి గురై వెంటనే వాడు ఇచ్చిన అకౌంట్ నెంబర్ కి 37 లక్షలు పంపించడం జరిగింది. వెంటనే ఆ మోసగాడు ఫోన్ కట్ చేసాడు తరువాత మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్, సాంకేతిక సహాయం తో సదరు కేసులో దర్యాప్తు లో బాగంగా హైదరబాద్ కి చెందిన ఎకౌంటు సప్లయర్ అయిన రాహుల్ గిరి గోస్వామి %ూ/శీ% రాజేంద్ర గిరి గోస్వామి, వయస్సు 35 సం ను హైదరాబాద్ కి వెళ్ళిన టీం సభ్యులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగినది. విచారణలో భాగంగా ముద్దాయి యొక్క బ్యాంకు ఎకౌంట్లోని 1930/%చీజ=ా% లో వెరిఫై చేయగా వాటి మీద వివిధ రాష్ట్రాలు అయిన ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, రాజస్తాన్, తెలంగాణా, మహారాష్ట, నాగపూర్ ముంబై, ఉత్తర ప్రదేశ్ లలో 31 కేసులు నమోదై సుమారు 6 కోట్లు ట్రాన్సక్షన్ ఉన్నట్టు గుర్తించడం జరిగింది.

**సైబర్ క్రైమ్ పోలీసుల హెచ్చరిక:**

ఎవరైనా వ్యక్తులు తమ బ్యాంకు అకౌంట్ లేదా వివరాలను తెలిసి గానీ, తెలియక గానీ వేరే వ్యక్తులకు ఇచ్చి , సైబర్ క్రైమ్ నకు లేదా మ్యూల్ అకౌంట్స్ క్రింద అవి వినియోగించడం జరిగితే, బ్యాంకు అకౌంట్ లేదా వివరాలు గల వ్యక్తులపై చట్ట ప్రకారం తగు కేసులు నమోదు చేసి, అరెస్టు చేయడం జరుగుతుందని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. . కావునా తెలియని వ్యక్తులకు గానీ తెలిసిన వారికి గానీ తమ బ్యాంకు అకౌంట్ల వివరాలు ఇచ్చి అసాంఘిక కార్యకలాపాలకు వినియోగించుటకు కారణము కారాదని నగర పోలీసులు హెచ్చరిం

## మహిళ అదృశ్యం



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

ఇంటి నుండి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైనట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. గురువారం పోలీసులు అందించిన సమాచారం మేరకు, కంచరపాలెం ఇందిరానగర్ -4లో మోటూరి నికిత (22) తల్లిదండ్రుల వద్ద నివాసం ఉంటుంది. రెండు ఏళ్ల క్రితం వివాహం జరగగా, భర్త నుండి విడాకులు తీసుకుని ప్రస్తుతం ఓ షాపింగ్ మాల్ లో పనిచేస్తుంది. ఇదిలా ఉండగా ఈ నెల మూడో తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యం అయింది. రాత్రి అయిన ఆమె ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువులు ఇళ్ళ వద్ద వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో తండ్రి లక్ష్మీనారాయణ స్థానిక పోలీసులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిఐ ఎస్ భాస్కరరావు ఆధ్వర్యంలో హెచ్సి వివి రమణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాలలో పనిచేస్తున్న ఆయాల ఆకలి కేకలు.



కసింకోట సెప్టెంబర్, 05, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న గత ఆరు నెలల నుండి తమ జీతాలు ప్రభుత్వం ఇవ్వలేదని దీని ఫలితంగా తినడానికి కూడా తినలేక నాన్న ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బత్తిన సింహాచలంప్రభాతవార్త విలేకరితో చెప్పుకొని వాపోయారు. పాఠశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు పని తప్పడం లేదని,కానీ ప్రభుత్వం ఆరు నెలలుగా ఎలా బ్రతకాలి అని పాఠశాల ను వదలలేక, వేరే కూలి పనికి వెళ్లలేక పాఠశాలలో పనిచేస్తున్నామని సింహాచలం ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం స్పందించి మాకు జీతాలు తక్షణమే వేయాలని వేడుకుంటుంది.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై గట్టి నిఘా : ఎస్పీ



రామభద్రపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : జిల్లాలో తాను ఎస్పీగా బాద్యతలు చేపట్టిన తరువాత గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు గట్టి చర్యలు తీకుంటున్నామని విజయనగరం ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గురువారం ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిశీలనకు వచ్చిన ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గంజాయి అక్రమ రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, జిల్లా పరిదిలో ఐదు తనిఖీ చెక్ పోస్టులతో పాటు మరో 15 ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిఘా బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణపై 27 కేసులు నమోదు చేసి సుమారు ఆరు వందల కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. స్థానిక స్టేషన్ సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్ పక్కనే క్వార్టర్స్ నిర్మించడానికి 4.50 ఎకరాల స్థలం కేటాయించి శంకుస్థాపన కూడా చేశారని, ముప్పైఏళ్ళ గడచినా అతీగతీ లేదని ఆయన దృష్టికి తేగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో ఉంటుందని, బడ్జెట్ నిధులు నిర్మాణం అంతా వారి పరిధిలో ఉంటుందని, తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఉననతాఇకారులను నివేదిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, బొబ్బిలి రూరల్ సిఐ నారాయణరావు, ఎస్ఐ వై.ప్రసాద్, ఎఎస్ఐ ఆర్.అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



శృంగవరపుకోట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలంలోని భవానీ నగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో గురువారం స్కూల్ కరస్పాండెంట్ కొలపర్తి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ ఉన్నతికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. అలాగే విద్యార్థులు వివిధ రకాల అట పాటలతో ఉపాధ్యాయులను అలరించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ వై.జానకీదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మారుతునన విద్యావిధానినికి అనుగుణంగా బోధన పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల నుంచి భవిష్యత్‌కు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 2023-24 విద్యా సంవత్సరంలో సబిఎస్ఈ బోర్డు నిర్వహించిన పదోతరగతిలో అత్యధజక మార్కులు సాధించడానికి కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయులని కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి : రూరల్ సిఐ



సాలూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచన మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రిషివర్ధన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం పట్టన బైపాస్ రహదారి పక్కన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించగా రూరల్ సిఐ రామకృష్ణ చేతుల మీదుగా మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొల్యూషన్‌తో పర్యావరణ కలుషితం అవుతుందని అందువల్ల మొక్కలు నాటే బాధ్యత అందరూ తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రేపటి తరలా భవిష్యత్‌కు మొక్కలు నాటితే రక్షణగా ఉంటుందన్నారు. రూరల్ సిఐ నరసింహమూర్తి, జనసైనికులు శివకృష్ణ, మీసాల నవీన్, రవి, హేమంత్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి దేవుడు ఇచ్చిన వరం



చీపురుపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : అసియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జి.వి.ఆర్ క్రీడా మైదానంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, రన్ మిషన్ కోచ్ బి.నవీన్ యువత, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఆయనకు చిత్రపటానికి నివాళులు అరించారు. ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ యువత నిరంతరం సాధన చేయాలని ఎప్పుడూ కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. అనంతరం రన్ మిషన్ కోడ్ బి.నవీన్ ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ యువత సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రమణ, శంకరరావు, యువత పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



నెల్లిమర్ల,సెప్టెంబరు 5 ప్రభాతవార్త : ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నెల్లిమర్లలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపం ఆవరణలో ఉన్న ఎపిటిఎఫ్ నేత స్వర్గీయ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.స్వర్గీయ అల్లూరి సీతారామరాజు, మరో నాయకుడు స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందంలు ఇటు ఉపాధ్యాయులకు, అటు ఎపిటిఎఫ్‌కు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవల దృష్ట్యా ఎంపిక చేసిన ఉపాధ్యాయులు వై.సుజాత (జరజాపుపేట), సిహెచ్.ఎర్రినాయుడు (గరికిపేట)లను ఎపిటిఎఫ్ తరపున ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావులతో పాటు ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజంలో ఎప్పుడూ గౌరవ ప్రదమైన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివరావు, ఈశ్వరరావులతో పాటు ఎపిటిఎఫ్ నాయకులు అల్లూరి విశ్వనాథరాజు,నల్లా సోమరాజు, ఎపిటిఎఫ్ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు యు.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎన్‌వి పైడిరాజు.పిఆర్‌టియు నాయకుడు మద్దిల సన్యాసిరావు, ఎన్.బాబ్జీ, కె.ప్రకాశరావు,బాష తదితరులు పాల్గొన్నారు.

# అవంతీస్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



గరివిడి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : స్థానిక అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ తరగతి గదిలో దేశ భవిష్యత్ ఉంటుందని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రాధాకృష్ణన్ అని అన్నారు. రాదాకృష్ణన్ విద్యావ్యస్థకు మూల పురుషులమని, స్ఫూర్తి దాయకులన్నారు. విలువలతో కూడిన విద్య నేటి తరానికి అందివ్వాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు మద్య నిర్వహించిన వకృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు బహూకరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కంపెనీ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం



దత్తిరాజేరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని అచ్యుతాపురం సిజోజెసైన్సియా ఫార్మా కంపెనీ ప్రమాదంలో గాయపడిన వి.కృష్ణాపురం గ్రామానికి చెందిన జి.వి.విఎల్ చైతన్యకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో గజపతినగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య చేతుల మీదుగా లక్ష రూపాయలు చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన పోరాడి ప్రజలకు ఏ కష్టం వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటారన్నారు. గాయాలు నుంచి మీరు త్వరగా కోలుకోవాని చైతన్యకు తెలిపారు. ఆయన వెంట ఎంపిపి సింహద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రాజేశ్వరి, ఎంపిటిసి మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ రంభ చంద్రశేకర్, ఉప సర్పంచ్ తిరుపతి పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



మెరకముడిదాం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖాధికారులు ఎం.చంద్రశేఖర్, టి.ధర్మశ్రీ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని మండల వనరుల కేంద్రం ఆయన ఎంఆర్‌సిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఏడుగురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎ.ఎస్.ఆర్.కె.సూర్యప్రభ, పి.అప్పారావు, సి.హెచ్ సూర్యకుమారి, పి.శ్రీనివాసరావు, వి.చంద్రశేఖర్‌బాబు, పి.సునీత, బి.రామచంద్రుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ యూనియన్ నాయకులు ఆల్తి రాంబాబు, టి.వి.వి.ఎల్.నరసింహం, మండల రమేష్, ఆల్తి చంద్రశేఖర్, మహేష్ ఉన్నారు.

# పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ



కురుపాం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : పౌష్టికాహారం తీసుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కురుపాం తహశీల్దార్ రవణమ్మ, ఎంపిడిఒ అప్పారావు అన్నారు. గురువారం కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆవరణలో సిడిపిఒ ఇన్‌చార్జి వి.వి.రమణమ్మ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఎం.రమణమ్మ అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులు, కౌమార బాలికల, రక్తహీనతకు గురి కాకుండా ముందుగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమాలను మండలంలో ఉన్న అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామన్నారు. ఐసిడిస్ కార్యాలయం నుంచి హుకుంపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# నేత్ర దానంపై ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు



పార్వతీపురం, సెప్టెంబర 5 ప్రభాతవార్త : శరీరంలో ఏ అవానికి బాధ కలిగిన ఆ బాధను కన్నే వ్యక్త పరుస్తూ ఉంటుంది సర్వేంద్రీనాం నయనం ప్రదానం అనే సూక్తి అందరికీ తెలిసిందేనని నేత్రదానం చేయండి చూపు లేని వారికి వెలుగు నివ్వండి అంటూ జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర సుకుమార్ బాబు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా నేత్ర వైద్య విభాగంలో అందత్వ నివారణ అవగాహన సదస్సును జిలా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతి అందాలను ప్రతీ ఒక్కరూ చూసి ఆరాదించి మదురానుభూతి పొందుతుంటారు. ఆ కల్లే కనిపించకపోతే జీవితం అంధకారమవుతుందన్నారు. ఈ నెల 8వ తేదీన నేత్ర దాన పక్షోత్సవాలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నేత్రాలను సేకరించుటకు అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి ప్రజలలో చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు యువత దరఖాస్తు చేసుకోవాలి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : అమజాన్ కంపెనీ (స్కిల్ డెవలప్‌మెంటు యాజ మానం వారి ఆధ్వర్యంలో) ఈ నెల 9వ తేదీన పార్వతీపురం ఐటిడిఎలో జాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు ఎంపిడిఒ జి.పైడితల్లి, తహశీ ల్దార్ సత్యలక్ష్మి కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అసక్తిగల అభ్యర్థులందరూ జాబ్‌మేళ పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.

# ఆండ్ర మేళాకు యువత దరఖాస్తు చేసుకోవాలి

మెంటాడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని ఆండ్ర రిజర్వాయర్‌లో మృతదేహం కలకలం రేపింది. ఆంరద ఎస్.ఐ బి.దేవి అందించిన వివరాలు మేరకు గమేల బీమరాజు (22)గా అనంతగిరి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లాగా గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఘనంగా మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



మెరకముడిదాం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని సోమలింగాపురం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ పుణ్యక్షేత్రాలకు వెళ్లడంతో ఈ పుట్టిన రోజు వేడుకలను స్థానికంగా జరుపుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు కోట్ల విశేశ్వరావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శిరివూరి రమణరాజు, మండల సీనియర్ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, మండల వైస్ ఎంపిపి తలచుట్ల హరిబాబు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

పాచిపెంట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : పార్వతీపురం ఐటిడిఎ కార్యాలయంలో ఈ నెల 9న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమాన్ని మండలంలో గల నిరుద్యోగ యువత సద్వినియోగపరుచుకోవాలని మండల తహశీల్దార్ డి.రవి తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 18 సంవత్సరాలు వయస్సు నుంచి 30 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు నేరుగా జాబ్‌మేళాకు హాజరైన తమ ఒరిజనల్ నకళ్లతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పదో తరగతి పాసై, ఇంటర్, డిగ్రీ, డిప్లమో కలిగిన ప్రతి ఒక్కరూ ఈ జాబ్‌మేళాకు హాజరు కావచ్చని తెలిపారు.

# ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలకు తరలిరండి



నెల్లిమర్ల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త : విజయనగరంలో అక్టోబరులో మూడురోజుల పాటు జరుగునున్న ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివరావు కోరారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను గురువారం ఆయన నెల్లిమర్ల, జరజాపుపేట ప్రాంతాల్లో ఉపాధ్యాయులకు, వారి కుటుంబీకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమ కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎపిటిఎఫ్ 8 దశాబ్దాలుగా కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో క్లిష్టతరమైన ఉద్యమాలుచేపట్టిన చరిత్ర తమ సంఘానికి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావు, మండల నాయకులు యు.శ్రీనివాసరావు,ఎన్‌వి పైడిరాజు, విజయ్ కుమార్, భాషా తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై ప్రత్యేక నిఘా : ఎస్పీ వకుల్ జిందల్



బొబ్బిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : గంజాయిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. గురువారం బొబ్బిలి పోలీస్ స్టేన్ విజిట్ చేయడానికి విచ్చేసిన సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరగడానికి బ్లాక్ స్పాట్స్‌లను గుర్తించాలని దానిని గుర్తించి బద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. విజబుల్ పోలీసింగ్ విధిగా నిర్వహించి ప్రజల రక్షణచట్టాలపై, రహదారి బద్రతపై సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని అదేశించారు. గంజాయి నియత్రణకోసం కొట్టక్కివద్ద, పాతబొబ్బిలివద్ద చెక్‌పోష్టులు ఏర్పాటు చేసామన్నారు. పోలీస్ స్టేన్‌కు వచ్చేవారితో మర్యాదగా నడుచుకొవాలన్నారు. బొబ్బిలి, రామబంద్రపురం పోలీస్ స్టేన్లును ప్రోపర్టీగదులు, సీజ్ చేసిన మెటారు వాహనాలను పరిశీలించారు. పోలీస్ స్టేన్ సిడి ఫైల్‌తనిఖీచేసారు. క్రియం చార్టు పరిశీలించారు. రామబంద్రపురం చిన్నమ్మ తల్లిగుడి వద్ద, ఆశోక్‌ఆసుపత్రి వద్ద బ్లాక్ స్పాట్లు పరిశీలన చేసారు. అనంతరం పోలీసులకు విధివిదానాలు తెలియజేసారు. బొబ్బిలి ట్రేఫిక్ సమస్య, ఇతర సమస్య ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసు కొన్నారు. సిబ్బంది కొరత లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ, శ్రీనివాసరావు, సిఐ సతీస్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

# బాడంగిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



బాడంగి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : బాడంగి జడ్పీ పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ముందుగా సర్వేపల్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం సర్వేపల్లి చేసిన సేవలను ప్రసంగాల ద్వారా గుర్తు చేసుకున్నారు. అనంతరం హెచ్.ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాఠశాలలో దివ్యాంగులకు అనాధ విద్యార్థులకు విద్య, సామాజిక సేవ చేయటం పాఠశాల అభివృద్ధికి పాటుపడటంలో ముఖ్య భూమిక వహిస్తున్న, గత నెలలో 28 మంది అనాధ విద్యార్థులకు సైకిల్స్, మరో 15 మంది విద్యార్థులకు వి.కె పౌండేషన్ అమెరికా వారి స్కాలర్‌షిప్ రావటంతో తోడ్పడిన ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావుని ఘనంగా సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిన్నాంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు



గజపతినగరం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త : మండలంలోని జిన్నాం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ నాగమణి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు గురించి వివరించారు. చిరుధాన్యాలులో ఐరన్, కాల్షియం లభిస్తాయని అన్నారు ఎస్ లింగాలవలస సెక్టార్ పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతల, సర్పంచ్ జి.కళావతి, ఎఎన్ఎంలు, తల్లులు, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ బోధకులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు : కలెక్టర్



విజయనగరం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తా యని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఆర్డీవోలు, తహశీల్దార్, ఇతర అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర బి.ఆర్.అంబేడ్కర్ గురువారం ఆదేశించారుఎ. అన్ని మండల కేంద్రాలలో, ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు 24/7 పని చేయాలని సూచించారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది నిత్యం పర్యటిస్తూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వర ముంచెత్తకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల నోడల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఏదైనా సంఘటన జరగితే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు.

# ఘనంగా జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



గుర్ల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : జిల్లా వెస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం స్థానిక మండల నేతలు కార్యాకర్తలు అభిమానులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కటింగ్ చేసి ఒకరినొకరు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.వి.సూర్యనారాయరాజు, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నేతలు జమ్ము సోమునాయుడు, తోట తిరుపతిరావు, ఎ.రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా కలెక్టర్



బలిజిపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలం నుంచి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మలు గురువారం గురుపూజోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. అలాగే కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు మండల విద్యాశాఖ తరపున అభినందనలు తెలియజేస్లున్నట్లు సామల సింహచలం తెలిపారు.

### లెన్‌సిఎస్ ఫ్లవర్‌ప్లాంట్‌లో

# రూ. 2 కోట్ల కాఫర్, ఇందనం మాయం..!

## ఎన్‌సిఎస్ యాజమాన్య ప్రతినిధి కోర్టు అనుమతితో ఫిర్యాదు

## ఇంటింటిదొంగల ప్రమేయమే అన్న పోలీసులు అనుమానం



బొబ్బిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా లచ్చయ్య పేట ఎన్‌సిఎస్ సుగర్‌ప్యాక్టరీ అనుబంద సంస్థఅయన ఫవర్ ప్లాంట్‌లో సుమారు 2 కోట్ల రూపాయలు కాఫర్, ఇందనం దొంగిలింత జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనితో పార్వతీపురం సిఐ ఆధ్వర్యంలో ఫోరెన్‌సిక్‌టీమ్ గురువారం ప్యాక్టరీకి వెళ్ళి క్లూస్ సేకరించారు. ఇక్కడ జరిగిన విషయం ఏమిటి అంటే 15 మండలాలకు చెందిన చెరుకు రైతులు గత 15సంవత్సరాలు నుంచి నరక యాతన పడుచున్నారు. ప్యాక్టరీ యాజమాన్యం నిర్వహణ సమర్థవంతంగా లేకపోవడంతో చెరుకు పంట ఆధారంగా చేసుకొన్న రైతులు పూర్తిగా అప్పులు పాలై అపంట వేయాలంటే బెంబేలెత్తున్నారు.ఇది ఇలాఉండగా ప్యాక్టరీ యాజమాన్యం రైతులు సొమ్ము చెల్లించలేక ప్యాక్టరీభూములను ప్రభుత్వం అనుమతితో వేలం వేసి ప్యాక్టరీ మూసి వేసారు. దీనితో రైతులు చేసేదిలేక ఇతర జిల్లాలో ఉన్న సంంలి ప్యాక్టరీకు చెరుకు పంట తరలిస్తున్నారు.ఇటీవల తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు కోరికమేరకు కోర్టు అనుమతి పొందారు. మళ్ళీ ఈప్యాక్టరీ తెరుచుటకు బిడ్లు కూడా వేసారు. ఈనెల 14న బిడ్లు తెరుచుటకు ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో ఇలాంటి సంఘటణ చోటు చేసుకొవడం పాతమేనేజ్‌మెంటు పనా లేక అగంతకులు పనేనా అన్న సందేహాలుతోపాటు ఈశక్తులు ప్యాక్టరీ తెరుటకు అడ్డుపడుచున్నారన్నది తేల్చాలని రైతులు నెలకొన్న సందేహం తేల్చవలసిఉంది . పోలీసులను అడిగితే ఆది ఇంటి దొంగల పనేఅన్న సందేహం వ్యక్తంచేస్తూన్నారు. అయన పోలీసులు ఈవిషంపై పూర్తిస్థాయి ధర్యాప్తు జరిపి ఈప్రాంత చెరుకు రైతులకు న్యాయం జరిగేవిధంగా చర్యలుతీసుకొవాలని పలువురు కోరు చున్నారు. ప్యాక్టరీ ప్రతినిధి సూర్యనారాయణ వివరణకోరంగా ప్యాక్టరీ కోర్టు పరిధిలో ఉన్నందున దొంగతనం జరిగినందని కోర్టుఅనుమతీసుకొని గురువారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసామని అన్నారు. ఎంత విలువ కల ఇందనం పొయిందని తెలియాలంటే నిష్టాతులు రావాలని అన్నారు. సుమారు 2 కోట్ల ఉండవచ్చు అన్నారు.

# హోలీ క్రాస్ వద్ద కొత్త విద్యుత్ స్తంభం



మక్కువ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని డబ్బురువలస సమీపంలో హోలీక్రాస్ సంస్థ ప్రదాన ద్వారం వద్ద విద్యుత్ స్తంభం పడిపోవడానికి సిద్దంగా ఉండేది, వార్త పత్రికలో ఈ నెల 1వ తేదీ నేల కరగడానికి సిద్దంగా ఉన్న విద్యుత్ స్తంభం శీర్షకను స్పందించి విద్యుత్ సిబ్బంది పడిపోవడానికి సిద్దంగా ఉన్న విద్యుత్ స్తంభం స్థానంలో నూతన విద్యుత్ స్తంభాన్ని గురువారం అమర్చారు. నూతనంగా విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడంతో హోలీ క్రాస్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

# గొల్జాం గ్రామంలో గ్రామ సందర్శన



లక్కవరపుకోట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలంలోని గొల్జాం గ్రామంలో శుక్రవారం సర్పంచ్ తూర్పాటి సంతోషమ్మ అధ్యక్షతన గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రూపేష్, ఇఓపిఆర్‌డి జ్ఞానేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొని గ్రామంలోని వీధులలో తిరిగి పారిశుధ్యం ఇతర సమస్యలపై పరిశీలించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లను పరిశీలించారు. అలాగే గ్రామంలోకి వచ్చే ఆర.అండ్.బి రోడ్డు పాడై పోవడంపై వచ్చిన ఫిర్యాదులపై రోడ్డును పరిశీలించి ఆర్‌అండ్‌బి జెఈతో మాట్లాడారు. రోడ్డు పనికి సంబందించి టెండర్ పూర్తి అయ్యిందని త్వరలో పనులు మొదలవుతాయని జెఈ తెలిపినట్లు ఎంపిడిఒ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కరిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

# ఘనంగా జడ్పీ చైర్మన్ జన్మదిన వేడుకలు



విజయనగరం, సెప్టెంబర్ 5, ప్రభాత వార్త : విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్, ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజనల్ కో- ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినం సందర్భంగా చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేశారు. ముందుగా ఉదయం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించి చిన్న శ్రీను పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగు రక్తదాన శిబిరంలో చిన్న శ్రీను సోల్జర్ సభ్యులు పాల్గొని రక్తదానం చేశారు. 11 గంటలకు మహారాజ హాస్పిటల్‌లో వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. 12:30 గంటలకు ఏటీకే అనాధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. అనంతరం సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్‌లో 1.30 గంటలకు జరుగు కేకు కటింగ్‌నకు సిరి సహస్ర రైజింగ్ ప్యాలెస్ సభ్యులు, జిల్లా పరిషత్ సిబ్బంది, చిన్న శ్రీనుసోల్జర్స్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సమాజంలో ఉత్తమ స్థానం గురువులదే



వీరఘట్టం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : సమాజంలో ఉత్తమ స్థానం గురువులదేనని ప్రిన్సిపాల్ డి.త్రినాధరావు అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ వృత్తినే పవిత్రంగా భావించి విద్యార్థు లను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజ సేవకులుగా, నవభారత ప్రగతిశీల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానరూప శిల్పులుగా సమాజంలో ఉపాధ్యాయులదే ఉత్తమ స్థానమని అన్నారు. భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనన్నారు. ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ రంగానికే కాకుండా యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాచర్ల కుమారస్వామి, ఎం.కమలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎందరికో ఆదర్శనీయులు



### - ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆముదాలవలస, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎందరికో ఆదర్శనీయుడని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి జరుపుకోవడం ద్వారా ఆయన ఆలోచనలు, ఆశయాలు కొనసాగింపునకు నేటి తరం యువత ప్రయాణించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు, ఉత్తమ సామాజికవేత్తలు ఉపాధ్యాయులని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతిగా ఎదిగిన సర్వేపల్లి జీవితం ఒక ఉపాధ్యాయ రంగానికే కాదు యావత్ భారతజాతికి ఆదర్శమని అన్నారు. నేటితరం యువత ఆయన యొక్క ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం సరుబుజ్జిలి మండలంలో పలు గ్రామాల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మెట్టక్కివలసలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, కూన భరత్, విజయ్, కూన ఆంజనేయులు, కూన అప్పలనాయుడు, నాగళ్ల మురళి, కిల్లి మార్కండేశ్వరరావు, పాతిన రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సమాజానికి దిక్సూచి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : ఉపాధ్యాయుడు సమాజానికి దిక్సూచి అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. స్థానిక ఆర్‌జె కళ్యాణ మండపంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, ఎంపీడీఓ ఈశ్వరరావు పాల్గొన్నారు. ధర్మపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద హెచ్‌ఎం విశ్వనాథం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిజనల్ మేనేజర్ మనోజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి, కేసీపూరి, రేవతి, పద్మజ, శ్రీధర్, శంకర్, తనూజ, తేజస్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ఎల్.చిరంజీవిరావు, సయ్యద సల్తానా, కైలాస్‌పండా, రాము, తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి ఆధ్వర్యంలో సర్వేపల్లి విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సీతమ్మ, శివకుమార్, సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, తిరుపతి, రాధ, లోకేష్, బృందావనం, ఈశ్వరరావు, వరప్రసాద్, నిత్యానందపట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐ చిన్నంనాయుడు రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## తలతంపర గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం



సంతకవిటి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలం తలతంపర గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవికుమార్‌ను గ్రామంలో ఉన్న సమస్యల గురించి ధరఖాస్తులు తీసుకోవడం జరిగింది. సమస్యను పరిష్కరించబడతాయని చెప్పడం జరిగింది. వర్షాలు పడుతున్న కారణంగా సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించడం జరిగింది. అలాగే పాఠశాలను సందర్శించడం జరిగింది. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం సందర్శించడం జరిగింది. పిల్లలతో ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవికుమార్, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆశ్నా తుఫాన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రేగిడి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : ఆశ్నా తుపాన్‌కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి ఆముదాలవలస మండల తహశీల్దార్ డి.ఎల్లారావు సూచించారు. ఖండ్యాం, కొమెర, వెంకటాపురం గ్రామ నాగావళి నదీ తీర ప్రాంతాలను పరిశీలించారు. మరికొన్ని గంటల్లో ఆశ్నా తుపాను రానున్న సందర్భంగా నది తీర ప్రాంతాల గ్రామాలను సందర్శించి ప్రజలకు పలు సూచనలు అందించారు. వరదలు వస్తే కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. ఇప్పటికే విఆర్వోలను, వీఆర్‌ఏలను ఆయా గ్రామ సచివాలయ పరిధిలో షిఫ్ట్ వారీగా డ్యూటీలు వేసామన్నారు. ఏదైనా సమస్య ఉంటే తక్షణమే తమ కార్యాలయానికి సమాచారం అందించాలని ఎటువంటి భయభ్రాంతులకు గురి కావద్దని తాము తమ సిబ్బంది అందుబాటులో ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. తహశీల్దార్ ఎల్లయ్యతో పాటు వీఆర్వో పట్టాభి, వీఆర్‌ఏ రాజు, గోవింద్ తదితరులు ఉన్నారు.

## జీ తెలుగు వినాయక చవితి సంబరాలు

(అరసవిల్లి , సెప్టెంబర్ 5, ప్రభాత వార్త)

ఫిక్షన్, నాన్-ఫిక్షన్ షోలతో తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఈ పండుగల వేళ రెట్టింపు వినోదంతో అలరించేందుకు వినాయక చవితికి మరో సరికొత్త కార్యక్రమాన్ని అందించేందుకు సిద్ధమైం దని మీడియా ప్రతినిధి తెలిపారు. అలనాటి తారలు రాధ, రాధిక ముఖ్య అతిథులుగా సందడి చేసిన జీ తెలుగు మెగా సంబరం ట్రిబుల్ ఆర్ గణేశా అని, నటీ నటులు, ముఖ్య అతిథుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగిన వినాయక చవితి వేడుక ట్రిబుల్ ఆర్ గణేశా ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. జీ తెలుగు నటీనటులు అందరూ కలిసి ఈ వినాయక చవితిని ప్రత్యేకంగా జరుపుకోనున్నారని. రాధ, రాధిక గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వేడుక ఆద్యంతం మనసును హత్తుకునే ప్రదర్శనలు, కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో సరదాగా సాగిందని . డైలాగ్ వార్తో మొదలైన రాధ, రాధికల జట్ల మధ్య పోటీ అంత్యాక్షరీతో మరింత సబంరంగా కొనసాగిందని . ఆటపాటలతో పాటు, ఆకట్టుకునే స్కిట్‌తో డ్రామా జూనియర్స్ పిల్లల ప్రదర్శన ప్రేక్షకులను అలరిస్తుందని అంతేకాదు, జీ తెలుగు పాపులర్ రియాలిటీ షో 'బ్రతుకు జట్కా బండి'ని ఈ వేదికపై మరోసారి ప్రేక్షకులకు అందించారన్నారు . ఈ కార్యక్రమంలో రాధ, రాధిక ఒక జంట మధ్య సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తారని ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అంశాలను ప్రతిబింబిస్తూ, జీ తెలుగు నారి శక్తిగా దీప్తి మన్నె మహిళలకు ఆత్మరక్షణ పాఠాలు నేర్పిస్తుందన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



(శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త) పౌష్టికాహార మాసోత్సవాలలో సెప్టెంబర్ 1 నుండి 30 సెప్టెంబర్ వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా 4వ శ్రీకాకుళం అర్బన్ ప్రోజెక్టు, గూనపాలెం సెక్టారు, దమ్మలవీధి, 29వ వార్డు, మెర్జింగ్ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఆ సెక్టార్ సూపర్‌వైజర్ బి.యోగీశ్వరమ్మ ఆ ఏరియాలో లబ్ధిదారులందరికి పౌష్టికాహారం అనేది ఖరీదైన ఆహారం కాదు. అతి తక్కువ ధరలకు మనకు లభించును చిరుధాన్యాలు కొర్రలు, రాగులు, సజ్జలు మొదలైనటువంటివి మరియు ఆకుకూరలు, జామకాయ, ఉసిరికాయ మొదలగునవి, మాంసాహారం ఇలాంటి ఆహార పదార్థాలలో మనకు కాల్షియం, ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ మణికంఠ, ప్రవీణ్, మూర్తి, నితీష్ అలాగే సచివాలయం ఎమ్.ఎస్.కె. పద్మజ, అంగన్వాడీ టీచర్స్ కె. పార్వతి, ఎల్.జ్యోతి, హెల్పర్స్, శశికళ, శారద పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా వెంకట రమణమూర్తి



రణస్థలం, సెప్టెంబరు 5ప్రభాతవార్త : రణస్థలం మండల కేంద్రం జెఆర్‌పురం గ్రామానికి చెందిన రేగులవలస వెంకట రమణ మూర్తి సరుబుజ్జిలి మండలంలోని రొట్టవలస జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాలలో పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఈయనకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు దక్కింది. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు చేతులమీదగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును వెంకట రమణమూర్తి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు నడుకుదిటి ఈశ్వరరావు, గొండు శంకర్, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న వెంకట రమణమూర్తికి ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



సంతకవిటి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మండలంలో చుట్టుప్రక్కల గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్వేపల్లి రాధా కృష్ణన్ మన దేశానికి చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ, గురువుల్లో ఉత్తముడుగా ఆయనను స్మరించుకుంటారు. శ్రీహరి నాయుడుపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి దీపారాధన చేయడం జరిగింది. సహోపాధ్యాయులు పుష్పాలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు చిన్న చిరుకానుకలను అందజేయడం జరిగింది. మధ్యాహ్నం 3 గంటలకు మండలంలో ఉన్న ఉపాధ్యాయులందరూ ఎంఈఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకుని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తింపు చేయడం జరిగింది. వారికి చిన్న బహుమతులు ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులందరూ ఎంఈఓలను సత్కరించారు.

## రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు : ప్రత్యేకాధికారి



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : గ్రామాల్లో రోడ్లపై ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటానని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని బోరుభద్రలో వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చాలా గ్రామాల్లో ఇష్టానుసారంగా రోడ్లపై చెత్త, చెదారం వేయడం వల్ల పారిశుధ్యం లోపించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రేమలీల, ఈఓపీఆర్‌డి గోపాలరావు, సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

## గురుపూజోత్సవంలో విశ్రాంత గురువులకు సన్మానం



కొత్తూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : కొత్తూరు మండ పరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవం సందర్భంగా గురువారం విశ్రాంత గురువులకు మండల విద్యాశాఖ తరపున ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మండల విశ్రాంత ఉపాధ్యాయులు ఈశ్వరరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పి.రమేష్‌బాబు, సింహాచలం, లోకొండ లక్ష్మణరావు, శెట్టి భానోజీరావులకు మండల విద్యాశాఖ తరపున ఘన సన్మానం జరిగింది. వీరితో పాటు మండల విద్యాశాఖాధికారులు సిహెచ్.గోవింద, ఎన్.శ్రీనివాసరావులకు మండల యూనియన్స్ తరపున ఘన సన్మానం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.పావని, మండల ఉపాధ్యాయులు, యూనియన్ సంఘాలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ఆముదాలవలస, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మట్టి విగ్రహాలను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాంలో భాగంగా శ్రీకాకుళం జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆముదాలవలస బ్రిడ్జి ఆవరనలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు సైనిక్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు కోరుకొండ మల్లేశ్వరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు వచ్చి మట్టి విగ్రహాలను ఉచితంగా తీసుకుని వెళ్లాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మెళియాపుట్టి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : పాతపట్నం నుంచి మెళియాపుట్టి 33 కెవి లైన్ మరియు 33/11 కెవి సబ్‌స్టేషన్ మెంటినెన్స్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. అలాగే మెళియాపుట్టి 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో గల మెళియాపుట్టి, చాపర, జగన్నాధపురం, వసుంధర తదితర అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఈఈ జి.శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : బొడ్డబడ, పాయితారి గ్రామాల్లో మృతుల కుటుంబాలకు కూటమి నాయకులు పరామర్శించారు. మాజీ సర్పంచ్ చైతన్య బెహరా కోడలు తారా బెహరా మృతి చెందింది. పాయితారిలో పల్లీ బెహరా మృతి చెందారు. ఈ కుటుంబాలను మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, మేరుగు సూర్యనారాయణరెడ్డి, దక్కత కామేశ్వరరావు, తాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, లోహిదాసు, రామారావు, ప్రకాష్, గిన్ని బాలరాజు, పింటు మండలో, తుంభనాధం, జగన్నాధ్, బారిక బెహరా, జిగిన బెహరా తదితరులు పరామర్శించారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దండుగోపాలపురం, బోరుభద్ర, నౌపడ ఉన్నత పాఠశాలలో, సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా విభూదికుమార్ స్వామి, యర్నాగుల సింహాచలం, పిల్లల ఫల్గుణరావు, చింతాడ శోభారాణి, పొట్నూరు సోమేశ్వరరావులను ఘనంగా సన్మానించారు.

## ఈనెల 9న పార్వతీపురంలో జాబ్ మేళా

వీరఘట్టం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : ఈ నెల 5వ తేదీ ఉదయం 10 గంటలకు పార్వతీపురంలోని ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో జాబ్‌మేళాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీఓ వై.వెంకటరమణ గురువారం విలేకర్లకు తెలిపారు. ఇందులో 200 ఉద్యోగుల నియామకాలు చేపడతారని చెబుతూ 10వ తరగతి ఉత్తీర్ణులై 30 సంవత్సరాల్లోపు వారు హాజరు కావాలని కోరారు. ఎంపికైన వారికి చెన్నై కేంద్రంలో పని చేయాల్సి ఉంటుందని వీరికి 16వేల నుంచి 18వేల రూపాయల వరకు వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు రాము 898878557, అశోక్ 9494777553 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని ఆయన కోరారు. ఈ జాబ్ మేళాను పూర్తిగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి



### - డాక్టర్ సూర శ్రీనివాసరావు

(శ్రీకాకుళం రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాత వార్త) ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన పెద్దపాడు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల అభివృద్ధికి మౌళిక వసతుల కల్పనకు తనవంతు బాధ్యతగా కృషిచేస్తానని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు స్పష్టం చేసారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మార్పు జ్యోతి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ సూర శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ జ్యోతి వివరించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున గురుకుల పాఠశాలను సందర్శించడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నానన్నారు. పాఠశాలకు వేదిస్తున్న డ్రైనేజీ సమస్యతోపాటు బాత్‌రూమ్‌ల సమస్య పరిష్కారానికి తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని స్పష్టం చేసారు. ముందుగా గురుపూజోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యస్ .రంగమణి, పిడి ఎస్. పుష్పవేణి,అధ్యాపకులు వై. ప్రభావతి, లావణ్య, విజయశ్రీ,మౌళీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



### పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : మొదటి గురువు తల్లి, భావితరాలకు భగవంతునికి కన్నా ఉత్తమ స్థానం గురువుదే. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం 2024 కార్యక్రమానికి పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయనగరం జిల్లా పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు దాసునాయుడు, అరవల రవితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం 2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మట్టిని మలిచి ఒక విగ్రహం చేసినట్లు పిల్లలకు ఉత్తమ విద్యను అందించి వారు ఉన్నత స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, సమగ్ర శిక్ష ఎపిసి డా.ఆర్.జయప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమ శిక్షణ లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎమ్మెల్యే కూన రవికుమార్ హెచ్చరిక - వార్డు సచివాలయం ఆకస్మిక తనిఖీ



ఆముదాలవలస, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త ప్రభుత్వ ఉద్యోగులు పూర్తి జవాబు దారీ తనంతో ఉండాల్సిన అసవరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని మోనింగి వారివీధి 1 మరియు 2వ వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఉద్యోగుల గైర్హాజరు, రికార్డుల నిర్వహణ లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే తగిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పనివేళలు, సేవల వివరాలు ప్రజలకు తెలిసేలా బహిరంగంగా ప్రదర్శించాలన్నారు. భోజన విరామ సమయంలో కూడా కార్యాలయంలోనే అందు బాటులో ఉండాలని చెప్పారు. విధులకు హాజరైన తర్వాత విధి నిర్వహణలో బయటకు వెళ్లి వచ్చినప్పుడు వివరాలను విధిగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. హాజరు రికార్డులో ఒకరికి బదులు ఇంకొకరు సంతకాలు చేసినట్లు రుజువైతే విధుల నుంచి తొలగింపునకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. క్రమశిక్షణ, అంకిత భావంతో ప్రజలతో గౌరవంగా మెలగాలని చెప్పారు. ఇకపై నియోజకవర్గంలో ఏ పర్యటన, పరిశీలనకు వచ్చినా సచివాలయాలు తనిఖీ చేస్తానని ఇకనైనా నిర్లక్ష్యం వీడాలని సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. మొత్తం మీద రెండు సచివాలయాలకు ఆరుగురు హాజరై మిగతా సిబ్బంది డుమ్మా కొట్టారని ఎమ్మెల్యే పరిశీలనలో వెల్లడైంది. విధులకు గైర్హాజరైన సచివాలయ సిబ్బందిపై చర్యలు చేపట్టాలని శ్రీకాకుళం డిఆర్‌ఓకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కమిషనర్ బొడ్డేపల్లి సృజన, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు : ఎమ్మెల్యే



జలుమూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులని వారి శాస్త్రీయ సేవ దృక్పదం తత్వ చింతన దేశానికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. జలుమూరు ఏవీకే కళ్యాణమండపంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన ఎమ్మెల్యే రమణమూర్తి చేశారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సర్వేపల్లి భారతదేశంలో జన్మించడం గర్వకారణమని అన్నారు. ఎంపీపీ వాన గోపి, జెడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు మాట్లాడుతూ దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు, ఉత్తమ సామాజికవేత్తలు ఉపాధ్యాయులని కొనియాడారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రణస్థలం, సెప్టెంబరు 5ప్రభాతవార్త : మండలంలోని యర్రవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిదిలో గల వియన్‌పురం, రెడ్డిపేట, మిందిపేట, నీలంపే గ్రామాలకు శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బయ్యాన్నాయుడు తెలిపారు. విద్యుత్ లైన్లకు ఇబ్బందిగా ఉన్న చెట్లును తొలగించడంతో పాటు ఇతర మరమ్మత్తులను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఎంఇఓలకు సన్మానం



కంచిలి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : కంచిలి మండలం విద్యావనరుల కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కంచిలి మండల ఎంఈఓ1 ఎస్.శివరాంప్రసాద్, ఎంఈఓ2 చిట్టిబాబులను మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు.

### సంత పాట టీజర్ విడుదల..

## కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించండి

### - బార్ అసోసియేషన్ పూర్వాధ్యక్షుడు ఫల్గుణరావు



శ్రీకాకుళం, సెప్టెంబర్ 5, ప్రభాత వార్త : శ్రీకాకుళం భాష అమ్మయితే, యాస మా తోబుట్టువని బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షుడు బెజ్జిపురపు ఫల్గుణ రావు అన్నారు. శ్రీకాకుళం నిధి స్టూడియో ఫిల్మ్ క్లబ్ లో గురువారం సాయంత్రం శ్రీకాకుళం సంతపాట టీజర్‌ను ముఖ్యఅతిథిగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకే చెందిన ఔత్సాహిక యువకులంతా కలిసి జిల్లాలోని కొన్ని ప్రాంతాలను వాటి గొప్పతనాన్ని తెలియజేస్తూ ఒక జానపద పాటను అద్భుతంగా రచించి దానికి నృత్యం చేసి ఎంతో అందంగా, అద్భుతమైన లొకేషన్ లలో తెరకెక్కించారని చెప్పారు. ఈ యువకులందరికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పాటకు నిర్మాతగా వ్యవహరించిన ఇప్పిలి రామ్మోహనావును ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో కొత్త టాలెంట్ ను ప్రోత్సహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంత పాట ను రచించడంతో పాటు, స్వర కల్పన చేసి దర్శకత్వం కూడా వహించిన శంకర్ లోకొండ మన జిల్లా వాసియే కావడం ఎంతో అదృష్టమన్నారు. కార్యక్రమంలో డాన్స్ కొరియోగ్రఫర్ జోష్ శివ మాస్టర్, సంగీత దర్శకుడు సతీష్.ఎ, కెమెరామేన్, ఎడిటర్ నిధి బంటుపల్లి, ప్రిన్స్ నొకియా (నూకయ్య), డింపుల్ అమ్ము, ఎస్ హర్షవర్ధన్, ఎం దీపక్, ఎం తరుణ్, టీ చైతన్య, ఏ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టికేర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

టెక్కలి, సెప్టెంబర్ 5, ప్రభాత వార్త : అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అధిగమించాలనే దాని నిరంతర ప్రయత్నంలో భాగంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) కస్టమర్‌లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టికేర్‌ని పరిచయం చేసిందని టికేయం ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే, 'టి కేర్', కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి మరియు దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుందన్నారు. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్‌సేల్స్ వరకు ప్రతిదానిని కవర్ చేస్తూ, టికేర్ ఈ ఆఫర్‌లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుందన్నారు.

6-9pg10.qxd:6-9pg10.qxd 1/1/02 6:13 AM Page 1



## ఆసియా టేబుల్ టెన్నిస్‌కు భారత్ రెడీ



### కెప్టెన్లుగా మనిక బత్రా, శరత్ కమల్

**ఢిల్లీ:** ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత్ జట్లు ఖరారయ్యాయి. మహిళల జట్టుకు సీనియర్ మనిక బత్రా, పురుషుల జట్టుకు వెటరన్ స్టార్ ఆచంట శరత్ కమల్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. ఈ టోర్నీ కజకిస్తాన్ రాజధాని అస్తానాలో వచ్చే నెల 7 నుండి 13 వరకూ జరుగుతుంది. ఇది ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌కు క్వాలిఫయింగ్ టోర్నీ కావడంతో ఐదు సార్లు ఒలింపిక్స్ క్రీడల్లో పోటీపడ్డ 42 ఏళ్ల శరత్ సహా అనుభవజ్ఞులైన హర్మీత్ దేశాయ్, సత్యన్ తదితరులతో భారత్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగనుంది. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నాక విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ స్టార్, భారత్ నంబర్ వన్ ఆకుల శ్రీజ ఈ టోర్నీత మళ్లీ బరిలోకి దిగనుంది. ప్రస్తుతం జరుగుతున్న అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్‌లో శ్రీజ పాల్గొనడం లేదు. ఇక మహిళల జట్టులో మనిక బత్రా (కెప్టెన్), ఆకుల శ్రీజ, ఐహిక ముఖర్జీ, దియా చిటాలే, సుతీర్థ ముఖర్జీ ఉండగా, రిజర్వ్ ప్లేయర్లుగా యశస్విని, పాయ్‌మంటీ బైస్యలు ఉన్నారు. పురుషుల జట్టులో శరత్ కమల్ (కెప్టెన్), మానవ్ ఠక్కర్, హర్మీత్ దేశాయ్, సత్యన్, మనుశ్ షా ఉండగా, రిజర్వ్ ప్లేయర్లుగా స్నేహిత్, జిత్‌చంద్ర వ్యవహరిచనున్నారు.

## ఆస్ట్రేలియా రికార్డు బ్రేక్

### బద్దలైన దక్షిణాఫ్రికా వరల్డ్ రికార్డు

**ఢిల్లీ:** టీ20లో ఆస్ట్రేలియా సంచలనాల రికార్డు సృష్టించింది. ఎడిన్‌బర్గ్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన తొలి టీ20లో ఆస్ట్రేలియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. స్కాట్లాండ్ నిర్దేశించిన 155 పరుగుల లక్ష్యాన్ని కంగారులు ఊదిపడేశారు. కేవలం 9.4 ఓవర్లల్లో మూడు వికెట్లు మాత్రమే కోల్పయి లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఛేధించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో ఓపెనర్ ట్రావిస్ హెడ్ విధ్వంసం సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 25 బంతులు మాత్రమే ఎదుర్కొనన హెడ్ 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 80 పరుగులు చేశాడు. అతడితో పాటు, కెప్టెన్ మిచెల్ మార్ష్ 12 బంతుల్లో 39 పరుగుల చేసి. 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో రెచ్చిపోయాడు. ఇక ఈ మ్యాచ్‌లో పవర్ ప్లేలో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా ఆస్ట్రేలియా రికార్డుల కెక్కింది. ఇందుకు ముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది. గత ఏడాది వెస్టిండీస్‌తో జరిగిన ఓ టీ20 మ్యాచ్‌లో సఫారీలు పవర్ ప్లేలో వికెట్ నష్టపోకుండా 102 పరుగులు చేశారు. ఇప్పటి వరకూ ఇదే అత్యధికం కాగా, తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌తో ప్రోటీస్ ఆల్ టైమ్ రికార్డును ఆసిస్ బ్రేక్ చేసింది.



## భారత్‌కు చేరిన న్యూజిలాండ్ జట్టు

**ఢిల్లీ:** న్యూజిలాండ్-ఆఫ్గనిస్తాన్ మధ్య చారిత్రత్మక టెస్టు మ్యాచ్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ టెస్టు మ్యాచ్‌కు గ్రేటర్ నోయిడాలో జరగనుంది. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జరగనున్న ఈ మ్యాచ్ ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ ఏకైక టెస్టు మ్యాచ్ కోసం ఆఫ్ఘానిస్తాన్ జట్టు ఇప్పటికే నోయిడాకు చేరుకోగా, తాజాగా న్యూజిలాండ్ జట్టు సైతం భారత్ గడ్డపై అడుగు పెట్టింది. కెప్టెన్ టీమ్ సౌధీ నేతృత్వంలోని న్యూజిలాండ్ జట్టు గురువారం తెల్లవారు జామున ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యారు. అక్కడ నుండి గ్రేటర్ నోయిడాకు బస్సులో చేరుకున్నారు. ఇక శుక్రవారం నుండి బ్లాక్ క్లాప్స్ తమ ప్రాక్టీస్‌ను మొదలు పెట్టనుంది. కాగా ఈ మ్యాచ్ భారత్‌తో టెస్టు సిరీస్‌కు ముందు జరగనుండడంతో న్యూజిలాండ్‌కు ప్రాక్టీస్‌గా ఉపయోగపడనుంది.



# భారత్‌కు పతకాల జోరు

## ఆర్చరీలో తొలిసారి స్వర్ణం

### పురుషుల క్లబ్ త్రోలో మరో స్వర్ణం

### 24కు పెరిగిన ఇండియా పతకాలు




**ఢిల్లీ:** పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అంచనాలకు మించిపోయారు. వివిధ విభాగాల్లో సత్తా చాటి పతకాల పంట పండిస్తున్నారు. పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్‌కు 24 పతకాలు దక్కాయి. వీటిలో 5 స్వర్ణం, 9 రజతం, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. దీంతో అత్యధిక పతకాలు సాధించిన దేశాల్లో భారత్ 13వ స్థానంలోకి చేరింది. పారాలింపిక్స్‌లో జరిగిన పురుషుల క్లబ్ త్రో ఎఫ్ 51 ఈవెంట్‌లో ధరంబీర్, అర్చరీలో హర్విందర్ సింగ్ స్వర్ణ పతకాలను సాధించగా, ప్రణవ్ సూర్మ రజతాన్ని సంపాదించడంతో అంతర్జాతీయ మల్టీస్పోర్ట్ ఈవెంట్‌లలో పాల్గొనే దేశాలలో భారత్ ఇప్పుడు 13వ స్థానంలో ఉంది. ధరంబీర్ విజయం భారత్‌కు చారిత్రాత్మకమైంది. పారాలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. పురుషుల క్లబ్ రతో ఎఫ్ 51 ఈవెంట్‌లో భారతదేశానికి మొట్టమొదటి బంగారు పతకాన్ని అందించాడు. సోనిపట్‌కు చెందిన 35 ఏళ్ల ఈ అథ్లెట్ తన ఐదో ప్రయత్నంలో 34.92 మీటర్లు విసిరి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ధరంబీర్ గతంలో 2022 ఆసియా పారా గేమ్స్‌లో రజత పతకాన్ని సాధించాడు. ఇక పారా అర్చర్ హర్విందర్ సింగ్ అదరగొట్టాడు. టోక్యో పారాలింపిక్స్‌లో కాంస్యానికి పరిమితమైన అతను ఈ సారి పారిస్‌లో అద్భుత ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. ఆద్యాంతం నిలకడగా రాణించిన అతను పురుషుల రికర్వ్ ఓపెన్ విభాగంలో విజేతగా నిలిచాడు. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో హర్విందర్ 6-0తో పోలెండ్ ప్లేయర్ సిస్జెక్ లూకాజ్‌పై ఘన విజయం సాధించాడు. అంతకు ముందుకు హర్విందర్ సెమీస్‌లో 7-3తో ఇరాన్‌కు చెందిన అరబ్ అమేరి మహ్మద్ రెజాను ఓడించాడు. ఇక షాట్‌పుటర్ ప్లేయర్ సచిన్ ఖిలారి షాట్‌పుట్ ఎఫ్ 46 విభాగంలో ఆడిన ఈ ప్రపంచ ఛాంపియన్, గుండును 16.32 మీటర్ల దూరానికి విసిరి రజత పతకాన్ని ముద్దాడాడు. అయితే షూటింగ్ 50 మీటర్ల పిస్టల్ విభాగంలో పతకాలు సాధిస్తారని భారీ అంచనాలు పెట్టుకున్న నిహాల్ సింగ్, రుద్రాంశ్‌లకు నిరాశ తప్పలేదు. వీళ్లిద్దరూ అర్హత రౌండ్లలో విఫలమయ్యారు. 522 స్కోరుతో నిహాల్ 19వ స్థానంలో పరిమితమవ్వగా, 517 స్కోరుతో రుద్రాంశ్ 22వ స్థానంలో నిలిచాడు.

ఇక సైక్లింగ్‌లో అర్షద్ షేక్ 11వ, జ్యోతి గదారియా 16వ స్థానానికి పరిమితమయ్యారు. ఇది ఇలా ఉండగా, 2020 పారాలింపిక్స్‌లో సిల్వర్‌మెడల్ సాధించిన టేబుల్‌టెన్నిస్ ప్లేయర్ భవీనా బెన్ పటేల్ ఈ సారి నిరాశపరిచింది. మహిళల క్లాస్-4 క్వార్టర్ ఫైనల్‌లో 1-3తో చైనాకు చెందిన యింగ్ జౌ చేతిలో పరాజయం పాలైంది.

## కావ్యమారన్ వర్సెస్ నీతాఅంబానీ

### టీ20 లీగ్ తొలి మ్యాచ్‌కు సై

**ఢిల్లీ:** కావ్య మారన్ వర్సెస్ నీతా అంబానీ తొలి మ్యాచ్‌లో పోటీ పడేందుకు సై అంటున్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న టీ20 లీగ్ ఎస్ఎ20 షెడ్యూ ఖరారు కావడంతో ఫ్రాంచైజీలు వాటి ఏర్పాట్లలో తలమునకలై ఉన్నాయి. ఈ సీజనులో ఇక్కడ జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కావ్య మారన్ జట్టు సన్ రైజర్స్‌కు, ఈస్టర్న్ కేప్ నీతా అంబానీకి చెందిన ముంబై ఇండియన్స్ కేప్ టౌన్‌కు మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ 2025 జనవరి 9వ తేదీన జరగనుంది. అప్పుడు ప్రాంరభంకానున్న ఈ టోర్నీ ఫ్రిబవరి 8తో ముగుస్తుంది. ఇప్పటి వరకూ ఈ లీగ్ రెండు సీజన్లు జరిగాయి. తాజాగా హైదరాబాద్, ముంబై టీమ్‌ల మధ్య జరిగే మ్యాచ్‌తో లీగ్ కొత్త సీజన్ కూడా ప్రారంభమవుతుంది. ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమానులు ఈ లీగ్‌లో కూడా తమ ఉనికిని విస్తరించారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎస్ఎ20 జట్ల పేర్లు ఐపిఎల్ జట్లను పోలి ఉంటున్నాయి. ఇదే సమయంలో దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌కు కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఐపీఎల్ తర్వాత ఈ లీగ్ చూసేందుకు అభిమానులు ప్రాధాన్యతనిస్తున్నారు. దీనికి తోడు అంతర్జాతీయ స్టార్ క్రికెటర్లు ఈ లీగ్ ఆడేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. న్యూజిలాండ్ మాజీ ప్లేయర్ కేన్ విలియంసన్, ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ బెన్ స్టోక్స్, రూట్ తదితరులు ఈ లీగ్‌లో పాల్గొంటుండంతో టోర్నీకి కళ రానుంది. ఇప్పటి వరకూ రెండు సార్లు జరిగిన ఈ టోర్నీని సన్ రైజర్స్ ఈస్టర్న్న క్యాపిటల్స్ టైటిల్ విజేతగా నిలిచింది.




## మలేసియా 10 పరుగులకే ఆలౌట్



### టాప్ స్కోర్ 2 రన్స్‌తో పెను సంచలనం

**ఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్ ఆసియా క్వాలిఫయర్-ఎలో క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. ఈ టోర్నీలో భాగంగా మలేషియా వేదికగా, సింగపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో మంగోలియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో మంగోలియా 10 ఓవర్లు ఆడి కేవలం 10 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టు బ్యాటర్లలో 5 డకౌట్లు కాగా, 4గురు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. మంగోలియా ఇన్నింగ్స్‌లో 2 పరుగులే టాప్ స్కోర్ కావడం గమనార్హం. ఇక సింగపూర్ బౌలర్లలో హర్ష భరద్వాజ్ 6 వికెట్లు పడగొట్టగా, అక్షయ్ పూరీ 2 వికెట్లు, రాహుల్, రమేశ్ తలా ఒక వికెట్ సాధించారు. 10 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సింగపూర్ 0.5 ఓవర్లలో వికెట్ కోల్పోయి ఛేదించింది. ఇక ఈ మ్యాచ్‌లో 10 పరుగులకే ఆలౌట్ అయినమంగోలియా ఓచెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. టీ20ల్లో అత్యల్ప స్కోరు నమోదు చేసిన ఐస్లీ ఆఫ్ మ్యాన్‌రికార్డును మంగోలియా సమం చేసింది. గత ఏడాది స్పెయిన్‌పై ఐస్లీ ఆఫ్ మ్యాన్ జట్టు కూడా 10 పరుగులకే చాప చుట్టేసింది.

## బోనస్ షేర్లు ప్రకటించిన రిలయన్స్ బోర్డు

**ముంబై, సెప్టెంబరు 5:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వాటాదారులకు ప్రతి షేరుకూ మరో షేరు ఉచితంగా లభించనుంది. ఈ మేరకు బోనస్ షేర్ల జారీకి కంపెనీ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. వాటాదారులకు 1:1నిష్పత్తిలో షేర్లు కేటాయించనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బోనస్ షేర్ల జారీకి సంబంధించి ఇటీవల వార్షిక సాధారణ సమావేశంలోనే ముఖేష్ అంబానీ ప్రకటన చేసిన విషయం విదితమే. రిలయన్స్ వృద్ధిలో కీలక పాత్ర పోషించిన వాటాదార్లకు తదను గుణంగా ఫలాలను పంచుతామని తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే బోనస్ షేర్ల జారీకి సంబంధించిన రికార్డు తేదీని మాత్రం త్వరలో ప్రకటించనున్నారు. దీంతో పాటు అధీకృత మూలధనాన్ని రూ.15వేల కోట్ల నుంచి రూ.50వేల కోట్లకు పెంచుకునేందుకూ బోర్డు ఆమోదం తెలిపింది. బోనస్ షేర్లు జారీ అంటే వాటాదారుల వద్ద ప్రస్తుతం ఎన్ని షేర్లు ఉంటే అన్ని షేర్లు కేటాయిస్తారు. కంపెనీ షేరు విలువ గణనీయంగా పెరిగినప్పుడు కంపెనీఉ బోనస్ షేర్లను జారీ చేస్తుంటాయి. దీనివల్ల రిటైల్ ఇన్వెస్టర్ల బేస్‌ను పెంచుకునేందుకు వీలు కలుగుతుంది. ప్రస్తుతం రిలయన్స్‌కు 35 లక్షల మంది వాటాదారులు ఉన్నాయి. వీరిలో రికార్డు తేదీ ఎంతమందికి ఎన్ని షేర్లు ఉంటే అన్ని షేర్లు ఉచితంగా లభిస్తాయి. ఉదాహరణకు వెయ్యి రిలయన్స్ షేర్లు ఉంటే, అవి 2వేలు అవుతాయన్న మాట. అంతమాత్రాన వారి పెట్టుబడి విలువ మారదు. దానికి తగ్గట్టు షేరు విలువ సర్దుబాటు అవుతుంది. దీని వల్ల ఇన్వెస్టర్లకు తక్షణ ప్రయోజనం ఉండనప్పటికీ, డివిడెండ్ చెల్లింపుల సమయంలో అదనపు ప్రయోజనం పొందొచ్చు.




## సెబి చీఫ్ చుట్టూ బిగుసుకున్న వివాదం..

**ముంబై, ఆగస్టు 5:** సెబి చీఫ్ మాధవి పురీ బుచ్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. మొన్నటికి మొన్న అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో పెట్టుబడుల ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె, తాజాగా ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకుంటున్నారంటూ కాంగ్రెస్ నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వివాదం సమసిపోకముందే సెబీలో పనితీరుపై అక్కడి ఉద్యోగులు రాసిన లేఖ ఒకటి వెలుగులోకి రావడం, అది బయటి వ్యక్తుల పనేనంటూ సెబి వివరణ ఇవ్వడంతో ఈ వివాదం మరింత రాజుకుంది. దీంతో సెబి ప్రధాన కార్యాయం వద్ద సంస్థ ఉద్యోగులు కాసేపు నిరసన చేపట్టారు. మాధవి పురీ బచ్ సెబి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంస్థ పని విధానం పూర్తిగా మారిపోయిందని ఆరోపిస్తూ గత నెల ఆర్థిక మంత్రికి కొందరు ఉద్యోగులు లేఖ రాశారు. భారీ లక్ష్యాలు నిర్దేశించడం, వాటిని అందుకోలేకపోతే నలుగురి ముందూ దూషించడం వంటివి షరా మామూలైపోయాయని పలువురు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ తరమా పని విధానం ఇంతకుముందెన్నడూ చూడలేదని తెలిపారు. ఉద్యోగుల లేఖ అంశం మీడియాలో రావడంతో సెబి ఆ వార్తలను తోసిపుచ్చింది. బయటి వ్యక్తుల ప్రోద్బలంతో కొందరు ఉద్యోగులు సెబి పనితీరుపై ఆరోపణలు చేస్తూ లేఖ రాశారని పేర్కొంది. సెబి వివరణపై ఉద్యోగులు భగ్గుమన్నారు. సంస్థ వైఖరిని నిరసిస్తూ ఉద్యోగులు ప్రధాన కార్యాలయం వద్ద గురువారం ఉదయం శాంతియుత నిరసనకు దిగారు. తమ ఆందోళనపై బయటి వ్యక్తుల ప్రోద్బలం ముద్ర వేయడాన్ని తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాధవి పురీ బుచ్ రాజీనామాకు డిమాండ్ చేసినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి.



## ట్రావెల్స్ అండ్ రెంటల్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, సెప్టెంబర్ 5:** ట్రావెల్స్ అండ్ రెంటల్స్ కంపెనీ ఐపిఒ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఐపిఒ గురువారం మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు 37.5శాతం ప్రీమియంధరతో ఒక్కోటి రూ.55వద్ద జాబితాఅయ్యాయి. అయితే దీని తర్వాత పెట్టుబడిదారుల నుంచి కొనసాగిన కొనుగోళ్ల కోలాహలంతో స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ చేరి రూ.57.75 వద్ద గరిష్టాన్ని ఇంట్రాడేలో చేరింది. దీంతో తొలిరోజే పెట్టుబడి దారులు దాదాపు 45శాతం రాబడిని అందుకున్నారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మొత్తంగా రూ.12.24 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి ఐపిఒ రిటైల్ పెట్టుబడిదారుల కోసం అక్టోబర్ 29న ప్రారంభించబడి సెప్టెంబర్ 2న ముగిసింది. ఈ క్రమంలో కంపెనీ దరఖాస్తుదారులకు ఒక్కో షేరుకు రూ.40రేటు వద్ద ఇష్యూ చేసింది. మూడు రోజులు కొనసాగిన ఐపిఒలో మొత్తం 608.46 సార్లు భారీ సభ్యత్వాన్ని ఐపిఒ పొందింది. ఇష్యూ ఆఫర్‌లో 29.07 లక్షల షేర్లను కంపెనీ విక్రయానికి ఐపిఒలో ఉంచగా, పెట్టుబడిదారుల నుంచి భారీ స్పందన రావడంతో 176.87కోట్ల ఈక్విటీషేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. ఈక్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 429.90 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సమీకరించిన నిధులు వర్కింగ్ కేపిటల్ అవసరాలు, సాధారణ కార్పొరేట్ ఖర్చుల కోసం ఉపయోగించాలని నిర్ణయించింది. ఈక్రమంలో లాట్‌పరిమాణాన్ని 3వేలషేర్లుగా కంపెనీ ప్రకటించింది.

## 27వేల మందిని తొలగించిన టెక్ కంపెనీలు

**ముంబై, సెప్టెంబరు 5:** టెక్ కంపెనీలు తమ ఖర్చు తగ్గింపులు చేసుకోవడానికి భారీగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం, ఆగస్టు నెలలో కంపెనీలు దాదాపు 27వేల మందికిపైగా ఉద్యోగులను ఇంటికి సాగనంపాయి. ముఖ్యంగా ఇంటెల్, ఐబిఎం, సిస్కో వంటి పెద్ద కంపెనీలతో పాటు అనేక చిన్న స్టార్టప్‌లు ఈ జాబితాలో ఉన్నాయి. మొత్తం 40 కంపెనీలు ఒక్క నెలలోనే ఇన్ని లేఆఫ్‌లు చేపట్టడం విశేషం. అదే ఈ యేడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దాదాపు 422 కంపెనీలు 1,36,000 కంటే ఎక్కువ మంది టెక్ ఉద్యోగులను తొలగించాయి. ఇది రంగంలో గణనీయమైన ఒత్తిడిని సూచిస్తుంది. కంప్యూటర్ చిప్‌లు తయారుచేసే ఇంటెల్ సంస్థ 15వేల ఉద్యోగాలను తొలగించింది. ఇది దాని శ్రామిక శక్తిలో 15శాతానికిపైగా సమానం. ఈ తొలగింపులు 2025 నాటికి 10 బిలియన్ల ఖర్చు తగ్గింపు ప్రణాళికలో భాగం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి అభివృద్ధి రంగాలపై దృష్టిసారించిన సిస్కో సిస్టమ్స్ దాదాపు 6వేల మంది ఉద్యోగులను లేదా దాని గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 7శాతం మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఐబిఎం చైనాలో తన పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీంతో వెయ్యి మందికిపైగా తొలగింపులు చేసింది. జర్మన్ చిప్‌మేకర్ అయిన ఇన్ఫినియన్ 1,400ఉద్యోగాలను, యాక్షన్ కెమెరాతయారీదారు గోప్రో, దాని సిబ్బందిలో 15శాతం మందిని మొత్తం 140 మంది ఉద్యోగులను తగ్గించుకుంటుంది. ఈ తొలగింపులతో 2024 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన ఖర్చుల నుంచి నిర్వహన ఖర్చులను 50 మిలియన్లకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




## నష్టాల్లోనే స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో మన మార్కెట్లూ నష్టాలు మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో నిఫ్టీ 25,150 పాయింట్లు దిగువన ముగిసింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఆగస్టు నెల జాబ్ డేటా త్వరలో వెలువడనుంది. దీనిపై ఇన్వెస్టర్లు దృష్టిసారించే అవకాశంఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తదనుగుణంగా వడ్డీరేట్లలో ఎంత శాతం కోత విధించాలనే దానిపై ఫెడ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. సెన్సెక్స్ ఉదయం 82,469.79పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 82,130.44 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 151.48పాయింట్ల నష్టంతో 82,201.16పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ 53.60 పాయింట్లు నష్టపోయి 25,145.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.98గా ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటామోటార్స్, నెస్లేఇండియా, భారతీఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఐటిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.32 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2544 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## వాణిజ్యం

### భారత్‌కు 10-20 చిప్ ప్లాంట్లు అవసరం: సెమీకాన్ సిఇఒ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** రాబోయే పదేళ్ల కాలంలో భారత్‌కు 10-20 చిప్‌ల తయారీ ప్లాంట్లు అవసరమని సెమికాన్ ఇండియా ఆర్గనైజర్ సెమీ ప్రెసిడెంట్, సిఇఒ అజిత్ మనోచా అన్నారు. ముఖ్యంగా భారత్‌లో ఫాక్స్‌కాన్, విస్ట్రాన్ సంస్థలు తయారీకి సిద్ధమవడంతో తైవాన్‌లో కూడా సెమి కండక్టర్ విభాగంలో పెట్టుబడులకు భారీగా ఆసక్తి పెరిగిందని మనోచా చెప్పారు. ఈ విభాగంలో పెరుగుతున్న వృద్ధిని గమనిఇస్తే మరో దశాబ్దంలో దేశీయంగా కనీసం 10-20 ఫ్యాబ్‌లు అవసరం అవ్వొచ్చని అంచనా కడుతున్నట్లు తెలిపారు. భారత్‌లో సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌కు మద్దతి చ్చేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా అనేక కీలక కంపెనీలు భారత్‌కు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వ విధానాలు, భౌగోళిక రాజకీయ అంశాలు, పెట్టుబడి సామర్థ్యాలు భారత్‌కు అనుకూలంగా ఉన్న పరిస్థితిని చూస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు భారత్‌కు వచ్చేందుకు వేఫర్ ఫాబ్రికేషన్ ప్లాంట్లు, చిప్ ప్యాకేజింగ్ ప్లాంట్ ఏర్పాటు వంటివి భారత్‌లో ప్రస్తుతం పెట్టుబడికి అనుకూలంగా ఉన్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్, మైక్రాన్, సిజి పవర్, సుచి సెమికాన్, కేన్స్ టెక్నాలజీస్ వంటివి దేశంలో సెమికండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలోనే మొట్టమొదటి పెద్ద వేఫర్ దేశంలో సెమీకండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయి. టాటా ఎలక్ట్రానిక్స్ దేశంలోనే మొట్టమొదటి పెద్ద వేఫర్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్‌తో సహా రెండు యూనిట్లను ఏర్పాటు చేస్తున్న ఏకైక సంస్థ అని మనోచా వెల్లడించారు. కాగా సెమీ ఈ నెల 11-13 తేదీల్లో మొదటి ప్రపంచ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ సెమికాన్ ఇండియా 2024 సదస్సును నిర్వహించనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.